**ఆదివారం అనుబంధం** — గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ  fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 159 పేజీలు: 10+4 వెల: 6.50

భారీ వర్షాలతో చార్‌ధామ్ యాత్ర నిలిపివేత 5లో

నేడు అసెంబ్లీలో హేమంత్ సోరెన్ బలపరీక్ష

# నేటినుంచే మళ్లీ 'ఉచిత ఇసుక'



## రాష్ట్రంలో 43 లక్షల టన్నుల ఇసుక నిల్వలు

### గత ప్రభుత్వం నిర్ణయించిన ధరలు రద్దు

### భవన నిర్మాణదారుల ఆందోళన నేపథ్యంలో కొత్త విధానం అమలు

### ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఎన్డీయే

**విజయవాడ, జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ ఉచిత ఇసుక విధానం అమలులోకి వస్తోంది. నేటినుండి ఈ విధానాన్ని పలు మార్గదర్శకాలతో అమలు చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వ హయంలో ఈ విధానం అమలులో ఉండేది. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఇసుక పాలసీతో ఇసుక ధర చెల్లించాల్సి వచ్చేది. ఇది ఇబ్బందికరంగా ఉందని భవన నిర్మాణదారులు ఆందోళన చేసిన నేపథ్యంలో తాము అధికారంలోకి వసే తిరిగి ఇసుక ఉచిత విధానం అమలులోకి తీసుకుని వస్తామని ఎన్డీఏ వాగ్దానం చేసింది. అన్నట్లుగానే సిఎం చంద్రబాబు ప్రభుత్వ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి రానుంది. దీనిపై సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కార్యాచరణను సిద్ధం చేసింది.

తొలుత అన్ని జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఉన్న ఇసుక దంప్‌ల నుంచి ఇసుకను అందజేస్తుంది. ప్రభుత్వం ఎటువంటి రాబడి తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలుచేసి ప్రజలకు అందజేయనుంది. ఈ మేరకు ఉచిత ఇసుక విధానం ఎలా అమలుచేయాలో పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గుత్తేదారులు జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా వైదొలగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇసుకనిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకో >>2



ఆదివారం పూరిలో వైభవోపేతంగా సాగిన జగన్నాథ రథయాత్ర దృశ్యం

# జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

## ఒకరు మృతి.. 400 మందికి పైగా గాయాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించి రథం లాగిన రాష్ట్రపతి ముర్ము

**పూరి,జులై 7:** ఒడిశాలో అంగరంగ వైభవంగా జరిగిన పూరిగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. జగన్నాథుడిని దర్శించుకుని రథయాత్రలో పాల్గొనేందుకు దేశ విదేశాలనుంచికూడా భక్తులు పర్యాటకులు విరివిగా వచ్చారు. ఆదివారం ప్రారంభించిన ఈ యాత్ర సూర్యాస్తమయం కావడంతో విరమించారు. సోమవారం రెండోరోజు యాత్రను కొనసాగిస్తారు. ఇదిలా ఉంటే తొలిరోజు యాత్రలో తొక్కిసలాట భారీ ఎత్తున జరగడంతో ఒక భక్తుడు మృతిచెందాడు. మరో 400 మందివరకూ గాయపడినట్లు తేలింది. వీరందరినీ ఆసుపత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. రెండోరోజు యాత్రలో ఆటంకాలు ఎదురయితే మంగళవారం కూడా యాత్ర కొనసాగిస్తారు. జగన్నాథుడి నందిఘోష్ రథం, బలభద్రుని తాళధ్వజ రథం, సుభద్రాదేవి దర్పదళన్‌రథాలు గుండిచా ఆలయానికి బయలుదేరాయి. తొలిరోజు ఆగిన రథయాత్ర సోమవారంఉదయం తొమ్మిది గంటలకు మళ్లీ >>2

## ఎటిఎం నుండి రూ. 25 లక్షలు దోపిడి

### గ్యాస్ కట్టర్లతో ఎటిఎం మిషన్ డోర్లు కట్‌చేసిన దుండగులు 3లో



## నేడు విజయవాడకు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**విజయవాడ, జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి నేడు విజయవాడ రానున్నారని ఎపిపిసిసి వర్గాలు వెల్లడించాయి. విజయవాడలోని సికె కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి ఉత్సవానికి రేవంత్‌రెడ్డి.,ఆయనతో పాటు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కుడా పాల్గొంటారని తెలిపారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆమె స్వయంగా రేవంత్ రెడ్డిని, భట్టి విక్రమార్కలను ఇతర టీజీ ప్రభుత్వం మంత్రులను ఆహ్వానించారని పిసిసి తెలిపింది.అంతేకాకుండా >>2

# దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్‌కు దారి



### వాట్సప్ సమాచారంతో స్పందించిన మంత్రి లోకేష్

### ప్రత్యేక జిఒ విడుదల

**అమరావతి, జులై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎ చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దివ్యాంగ విద్యార్థులు తమ దృష్టికి తెచ్చిన ఓ సమస్యపై మెరుపువేగంతో స్పందించి 25 మంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను కాపాడారు. మంత్రి చూపిన చొరవ ఆ విద్యార్థులు దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న ఐఐటి, ఎన్ఐటి వంటి విద్యా సంస్థల్లో ప్రవేశం పొందగలిగారు. విజయవాడకు చెందిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృథ్వీ సత్యదేవ్ ఈ ఏడాది నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్ పరీక్షలో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు సాధించాడు. ఈ ర్యాంకు ప్రకారం సత్యదేవ్‌కు చెన్నై ఐఐటిలో సీటు రావాల్సి ఉంది. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే మార్కుల మెమో విషయంలో రాష్ట్ర ఇంటర్మీడియెట్ అధికారులు ఎప్పటి నుంచో చేస్తున్న ఓ పొరపాటు దివ్యాంగ విద్యార్థులను ఇబ్బందుల్లో పెట్టింది. జెఇఇ అడ్వాన్స్ పరీక్షలో ర్యాంకు సాధించిన దివ్యాంగుడైన ఓ అభ్యర్థి తనకు ఇంటర్ బోర్డు సర్టిఫికెట్ అప్‌లోడ్ విషయంలో ఎదురైన సమస్యను వాట్సాప్ ద్వారా మంత్రి లోకేష్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన లోకేష్ సంబంధిత విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ఆదేశించి సమస్యను పరిష్కరించారు.

మినహాయిపుం పొందిన సెకండ్ లాంగ్వేజ్‌లో ఇ కి బదులుగా మార్కులతో ఇంటర్ సర్టిఫికెట్ ఇవ్వాలని బోర్డు అధికారులను ఆదేశించారు. వెనువెంటనే ఇంటర్ బోర్డు అధికారులు స్పందించి ఇని కనిష్టంగతా 35 మార్కులుగా పేర్కొంటూ తదనుగుణంగా మార్కులతో కూడిన మెమోను జారీ చేశారు. తీరా మార్కులతో సర్టిఫికెట్ తీసుకెళ్లిన విద్యార్థికి తాము దీన్ని అంగీక >>2


# ఎపి,తెలంగాణ నాకు రెండు కళ్లు

## ఎపిలో విజయానికి తెలంగాణ శ్రేణులు కృషి చేశాయి

### అన్నదమ్ములు విడిపోతే చిన్న చిన్న సమస్యలు వస్తాయ్

### ఆ సమస్యలు శాశ్వతంగా ఉండవు, కష్టపడితే సంపాదన పెరుగుతోంది

### ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన చంద్రబాబు, ఘనంగా కార్యకర్తల స్వాగతం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులె 7:** ఎపిలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలంగాణ గడ్డపై టిడిపికి పునర్‌వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపి, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. అంతకు ముందు రాష్ట్ర విభజన సమయంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం శనివారం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయ్యారు. అందుకోసం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చిన చంద్రబాబునాయుడు శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర విభజన సమస్యలపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఎపి సిఎం చంద్రబాబునాయుడు ఆదివారం ఉదయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన సందర్భంగా కార్యకర్తలు,నేతలు ఆయనకు స్వాఘతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఎపిలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు, ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుక్చారని, సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన అని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదని, పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదన్నారు.

తెలంగాణలో టిడిపి అధికారానికి దూరమై 20 ఏళ్లు గడిచినా పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతోందని చెప్పారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టిడిపి జెండా రెపరెపలాడుతుందని, సంక్షోభాన్ని అవకాశంగా మలచుకని మళ్లీ అధికారంలోకి వచ్చామన్నారు. నన్ను జైల్లో పెట్టినపుపడు టిడిపి శ్రేణులు చూపించిన చొరవ మరువలేదని, ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారన్నారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేదన్నారు. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డానన్నారు. నాలెడ్జీ ఎకానమీకి టిడిపి హయాంలో నాందిపలికామని, తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ అభివృద్ధిని కొనసాగించాయన్నారు. కలిసిమెలిసి ఉండాలనే నా చివరి రక్తపు బొట్టు వరకు ఆలోచిస్తానని చంద్రబాబు >>2

## గుంతకల్లు రైల్వే లంచం ఉదంతం 2లో

### 13 మందిపై కేసులు నమోదు : సిబిఐ



బాయిలర్‌లో ఎగిసి పడుతున్న తీవ్ర ఉష్ణంగల సిమెంట్ ధూళి

# బాయిలర్ పేలుడులో ఇద్దరు మృతి

### బూదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఘటన

### విషమ స్థితిలో నలుగురు

**జగ్గయ్యపేట, జులై 7, ప్రభాతవార్త :** యూనిట్‌లో లోపాలున్నాయని కార్మికులు హెచ్చరిస్తున్నా నిర్లక్ష్యం చేసిన ఒక సిమెంట్ ప్యాక్టరీ నిర్వాకంతో ఆదివారం కిలెన్ వద్ద అత్యంత ఉష్ణంతో కూడిన బాయిలర్ ప్రేలిపోయింది. దీంతో మొత్తం 16 మంది కార్మికులు తీవ్ర గాయాలతో తల్లడిల్లిపోయారు. సాయంత్రానికే ఇరువురు చికిత్స పొందతూ మృతి చెందారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోగల ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం ఈప్రమాదం జరిగింది. సెలవు రోజు కావటం వలన తక్కువ మంది కార్మికులు ఈయూనిట్‌లో పనిచేస్తున్నారు. రెగ్యులర్ రోజుల్లో అయితే ఇంతకు మూడింతల మంది కార్మికులు ప్రమాదం బారిన పడే వారని గ్రామస్తులు చెపుతున్నారు. సిమెంట్ ఫ్యాక్టరీలో గాయపడిన కార్మికులను వెంటనే విజయవాడ మణిపాల్, >>2

## కప్పట్రాళ్ల కేసు

# జీవిత ఖైదుపడిన వారికి నిర్దోషులుగా హైకోర్టు తీర్పు

### నిందితులకు ఆదోని కోర్టు విధించిన కారాగార శిక్ష రద్దు

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంసృష్టించిన కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల గ్రామ ఫ్యాక్షన్ గొడవల్లో 11 మంది హత్యకు కారణమై జీవితఖైదు పడిన దోషులను నిర్దోషులుగా ప్రకటిస్తూ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. నిందితులకు ఆదోని కోర్టు విధించిన జీవిత కారాగార శిక్షను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తితో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చినట్లు హైకోర్టు న్యాయవాదుల సమాచార లేఖలో వెల్లడించారు. నేర నిరూపణకు పోలీసులు కోర్టు ముందుంచిన సాక్ష్యాధారాలు నమ్మశక్యంగా లేవని ఈ కేసులో ఈ కేసులో నిందితులు తరపు న్యాయవాదులు వాదించారు. నిందితుల తరపున సీనియర్ న్యాయవాదులు ప్రద్యేమ్న కుమార్‌రెడ్డి, పి.వీరారెడ్డి, న్యాయవాదులు కైలాసనాథరెడ్డి, డి.కోదండరామిరెడ్డి, చల్లా అజయ్‌కుమార్ తదితరులు వాదనలు వినిపించారు. నేర నిరూపణకు పోలీసులు కోర్టు ముందుంచిన సాక్ష్యాధారాలు నమ్మశక్యంగా లేవని వివరించారు. కర్నూలుజిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన పాలెగారి వెంకటప్ప నాయుడు, మాదాపురం మద్దిలేటినాయుడి కుటుంబాల మధ్య ఫ్యాక్షన్ గొడవలున్నాయి. 2008 మే 17న వెంకటప్పనాయుడితో పాటు మరో 10 మందిని వాహనాలతో ఢీకొట్టి, బాంబులువిసిరి వేటకొడవళ్లతో అత్యంత దారు ణంగా హత్య చేశారనే ఆరోపణలతో మద్దిలేటి నాయుడు సహా మరికొందరిపై అప్పట్లో దేవన కొండ పోలీసులు కేసు నమోదుచేశారు. హత్యా నేరం నిరూపణ కావడంతో కర్నూలు జిల్లా ఆదోని రెండో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు 17 మందికి జీవితకాలం కఠిన కారాగార శిక్ష విధిస్తూ 2014 డిసెంబరు 10నతీర్పుఇచ్చింది. ఆదోని కోర్టు ఇచ్చిన తీర్పును సవాలుచేస్తూ దోషులు అప్పట్లో హై కోర్టులో అప్పీళ్లు దాఖలుచేశారు. వీటిపై విచారణ జరిపిన ధార్మసనం తీర్పును వాయిదావేసింది. అప్పీలు దారులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది.



# టిటిడిలో అక్రమాల ప్రకంపనలు

### విచ్చలవిడి అనుమతులపై వేటు పడేదెవరికో!?

### లోతుగా దర్యాప్తుచేపట్టిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిదేవస్థానంలో గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై రాష్ట్రప్రభుత్వం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించడం, రెండు దఫాలుగా టిటిడిలో పలు విభాగాలపై సోదాలు చేసిన అధికారులకు కీలక అంశాలు వెలుగుచూడటంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భక్తులు తమ మొక్కుబడుల రూపంలో దేవుని హుండీకి సమర్పించుకుంటున్న నగలు,నగదు కానుకలతో భక్తుల సంక్షేమానికి, సౌకర్యాలకు వెచ్చించాల్సిన నిధులను పక్కదారి పట్టించి భారీగా ముడుపులు దండుకున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టింది. ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్ విరాళాలు, బ్రేక్ దర్శనాలు, పలు రకాల ఇంజనీరింగ్ పనులు, కీలక టెండర్లు, ప్రముఖుల సిఫార్సు లేఖలపై తిరుమలేశుని విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవలకేటాయింపు వంటి అంశాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వ విజిలెన్స్ అధికారులకు శనివారం కొన్ని కీలక రికార్డులు, ఆధారాలు సేకరించారు.

ఆదివారం తిరుపతికి చెందిన బిజెపి నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీనియర్ ఎస్పీ కరీముల్లాషరీఫ్‌ను కలసి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఈ అంశం మరింత సంచలనంగా మారింది. కొంతవరకు టిటిడిలో ఇంజనీరింగ్ పనులకు టెండర్ల ఆమోదం, నిధులు విడుదల, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించిన అక్రమాలపై ఆధారాలతో నివేదిక సమర్పించడం విజిలెన్స్‌కు మరింత మార్గం సుగమమైందని చెబుతున్నారు. ఇదే సమయంలో తిరుమలలోని జెఇఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కీలక అధికారులను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించి ఆధారాలు సేకరించారు. ఈ ఆధారాలతో దర్శనాల అక్రమాలపై కీలక అధికారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. 14 అంశాలకు సంబంధించి టిటిడిలో జరిగిన అవినీతి అక్రమాల ఆరోపణలపై కూపీ లాగి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం (నేడు) మరోదఫా విజిలెన్స్ అధికారులు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో అన్నప్రసాదం, ఇంజనీరింగ్ విభాగం, సేవాటిక్కెట్ల అక్రమాలు, నిధులు ప్రైవేటుబ్యాంకులకు మళ్లింపు, లడ్డూ తయారీకి వినియోగించే ముడిసరుకుల కొనుగోళ్లలో అక్రమాలు, నాణ్యతా ప్రమాణాలు వంటివాటికి సంబంధించి సేకరించిన ఆధారాలతో సాక్ష్యాలను తీసుకోనున్నారు. ఐటి విభాగంలో కీలక రికార్డులు తారుమారు గాకుండా, మాయం చేయకుండా కూడా విజిలెన్స్ నిఘాఉంచింది. వీటి ఆధారంగా గత పాలకమండలి ఛైర్మన్లు, పూర్వపు టిటిడి ఇఒపై చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉందనేది టిటిడి వర్గాల్లో పెద్ద దుమారం >>2



ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన రథయాత్రలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# నాకు రెండు కళ్లు

>> పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ అన్నదమ్ముల్లాగా విడిపోయారని ఎపి సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ముల్లాగా ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్నదమ్ములు విడిపోయినప్పుడు చిన్నచిన్న సమస్యలు వస్తాయని, అయితే ఈ సమస్యలు శాశ్వతంగా ఉండొద్దని, వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని చెప్పారు. అన్నదమ్ములుగా విడిపోయినా కూడా బయటివాడు మన మీదికి వస్తే మనిద్దరం ఒక్కటేనని నిరూపిస్తాం, అవునా కాదా అంటూ అక్కడున్న జనాలను ప్రశ్నించారు. అదే విధంగా విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, కష్టపడితే బాగా సంపాదించుకుని సుఖపడతారని చంద్రబాబు చెప్పారు.

ఎవరి సంపాదన వారికేనని,ఐకమత్యంగా ఉంటగే ఇద్దరికీ బలమని, తెలుగు జాతి ఒక్కటే,మనం మాట్లాడే భాష ఒక్కటేనని గుర్తు చేశారు. తెలుగుజాతిని పరిరక్షించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభలో 42 మంది ఎంపీలు ఉండేవారని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయాక ఈ సంఖ్య తగ్గిందని చెప్పారు. ఆంధ్రా,తెలంగాణ అని కాకుండా తెలుగు జాతి ప్రయోజనాలు కాపాడే విషయంలో తాను ముందుంటానని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకనే విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నానని, దాన్ని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారని, ఆయనకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుభాష,జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఎపి,తెలంగాణ అభివృద్ధే టిడిపి ధ్యేయమన్నారు.

ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ అని, ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, ఎపిలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయని, సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగు జాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామన్నారు. 2019 తర్వాత ఎపిలో విధ్వంస ప్రభుత్వం వచ్చిందన్నారు. విభజన కంటే వైఎస్సార్ కాంగ్రెస్ పాలనతోనే జరిగిన నష్టం ఎక్కువ అని వివరించారు. యువగళం,నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలి వచ్చారని, రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఐఆర్‌లు వచ్చారన్నారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చిందని, ఎన్డీయే కూటమి భారీ మెజారిటీతో గెలిచిందన్నారు. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదని, ఇప్పుడు ఎపి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తానన్నారు.

# మళ్లీ 'ఉచిత ఇసుక'

>>వాలని పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రమంతా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనులశాఖ అధికారులు లెక్కతేల్చారు. ఇదంతా సోమవారం నుంచి అందజేయనున్నారు. సెప్టెంబరు వరకు మూడు నెలలకు 88 లక్షల టన్నులు అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు. ఇసుక ఈ విధంగా అందజేస్తారు. సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందుబాటులో ఉందో కలెక్టర్లు ప్రకటించనున్నారు. వాటిని ఎవరి పర్యవేక్షణలో అందుజేయాలో ఆయా జిల్లాల్లో కలెక్టర్లు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. నదుల్లో ఇసుక అక్రమతవ్వకాలు చేయకుండా, నిల్వ కేంద్రాల నుంచి తీసుకున్నది అక్రమంగా విక్రయాలు జరపకుండా ప్రత్యేక కార్యదళం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా నిఘా ఉంచనున్నారు. నిల్వ కేంద్రం నుంచి తరలించే ఇసుకకు వేబిల్లులు జారీచేస్తారు. సెక్యూరిటీ స్టేషనరీ పత్రాలతో కూడిన వేబిల్లులను గనులశాఖ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాలకు పంపిస్తున్నారు. ఈ సొమ్ము మాత్రమే చెల్లించాలి.

సీనరేజ్ కింద టన్నుకు రూ.88 తీసుకుంటారు. ఇప్పటివరకు గుత్తేదారులుగా ఉన్న జీసీకేసీ ప్రతిమ సంస్థలు ఇసుక తవ్వినందుకు అయిన ఖర్చు కింద టన్నుకు రూ.20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18% జీఎస్టీ వేస్తారు. ఇలా అన్నీ కలిపి.. ఆయా స్టాక్ పాయింట్లలో టన్ను ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ధారణ చేస్తారు. ఇందులో ప్రభుత్వం రూపాయి కూడా తీసుకోదు. గతంలో ప్రభుత్వం ప్రతి టన్నుకు రూ.375 చొప్పున గుత్తేదారు నుంచి వసూలుచేసేది. సీనరేజ్ కింద వసూలు చేసే రూ.88 జిల్లా మండల పరిషత్‌లు, గ్రామ పంచాయతీల ఖాతాలకు ప్రతినెలా జమచేయనున్నారు. నిర్వహణ ఖర్చు కింద టన్నుకు రూ.20 చొప్పున తీసుకునే సొమ్మును వేబిల్లుల కొనుగోలు, సెక్యూరిటీ ఇబ్బంది ఏర్పాటు, ముమ్మందు రీచ్‌లకు పర్యావరణ అనుమతుల కోసం ఫీజులు చెల్లించేందుకు వినియోగిస్తారు.

నిల్వ కేంద్రాల్లో ఇసుక ధర తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేస్తారు. కలెక్టర్, జిల్లా గనులశాఖ అధికారి పేరిట సంయుక్తంగా బ్యాంక్ ఖాతా తెరవనున్నారు. ఇసుకకు ప్రజలు చెల్లించిన సొమ్మును ఆ ఖాతాలో జమచేస్తారు.

ఇందులో జేసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రాలు ఇసుక తవ్వితీసిన ఖర్చు, నిల్వ కేంద్రానికి రవాణాచేసిన ఖర్చుని ప్రభుత్వం వద్ద ఉంచనున్నారు. త్వరలో ఆ రెండు సంస్థలకు తొలగింపు నోటీసులు ఇచ్చాక, వాళ్ల ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బకాయిల లెక్కలు తేల్చాక ఈ సొమ్మును బాకీ కింద జమచేసుకోనున్నారు. తొలుత వారం, పది రోజులు చేతిరాతతో వేబిల్లులు ఇవ్వనున్నారు. ఆ తర్వాత ఆన్‌లైన్ వేబిల్లులు జారీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎడ్ల బండ్లలో నేరుగా తెచ్చుకునేలా ఏర్పాట్లు చేసారు. వాగులు, వంకలు చిన్న నదుల్లో ఎడ్ల బండ్ల ద్వారా నేరుగా ఇసుక తవ్వి తీసుకెళ్లేలా వీలు కల్పించారు. సమీప గ్రామాల ప్రజలు తమ నిర్మాణ అవసరాలు, అక్కడి ప్రభుత్వ నిర్మాణాలకు ఎడ్ల బండ్ల ద్వారా మాన్యువల్‌గా తవ్వి ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్లుకొన్ని జిల్లాల్లో చిన్న నదుల్లో సైతం ఇసుక తవ్వి విక్రయించారు. ఇకపై ఇదంతా ఉచితంగానే తవ్వి తీసుకెళ్లవచ్చని గనులశాఖ అధికారులు తెలిపారు.

బ్యారేజీలు, జలాశయాల పరిధిలో పూడిక రూపంలోఉన్న ఇసుకను తవ్వితీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటికి పర్యావరణ అనుమతులు అవసరం లేకపోయినా, కాలుష్య నియంత్రణ మండలి నుంచి కన్సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్ (సీఎఫ్ఈ), కన్సెంట్ ఫర్ ఆపరేషన్ (సీఎఫ్ఓ) కి ఫీజులు చెల్లించి అనుమతి తీసుకుంటారు. ఇప్పటికే జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రాలకు రాష్ట్రంలో పలు రీచ్‌ల్లో మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలకు పర్యావరణ సంస్థ అనుమతిచ్చింది. వీటిని రద్దు చేయించి, గనులశాఖ తరపున అనుమతులు తీసుకోనున్నారు. జిల్లాల వారీగా ఏయే రీచ్‌ల్లో ఎంత మేరకు ఇసుక నిల్వలు ఉంటాయనేది అంచనాలు రూపొందిస్తున్నారు. సెప్టెంబరు చివరి నాటికి వీటికి అనుమతులు తీసుకుంటారు.

## ఇద్దరు మృతి

>> ఆంధ్రా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్సపొందుతూ బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్, అర్జున్ మృతి చెందారు. ఇంకా నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విజయవాడ మణిపాల్, ఆంధ్రా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ సృజన పరామర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ సృజన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకు న్నామన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు జారీచేసినట్లు కలెక్టర్ సృజన తెలిపారు. నివేదిక వచ్చిన అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవటం జరుగుతుం దన్నారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

సిమెంట్ ఫ్యాక్టరీలో సంభవించిన ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాలను ఆదుకుంటామని, ప్రమాదంపై సమ గ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



ఆదివారం జగన్నాథ రథయాత్రలో రథాన్ని లాగుతున్న రాష్ట్రపతి ముర్ము

## తొక్కిసలాట

>> ప్రారంభిస్తారు. జగన్నాధుడు, బలరాముడు, సుభద్రలరథాలు గుండిచాఆలయంలోనే ఉంటాయి. అక్కడే అనేకరకాల వంటకాలు తయారుచేసి నివేదిస్తారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈసాంప్రదాయం నేటికి యధాతథంగా అమలవుతోంది.

**అంగరంగవైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర**

అత్యంతప్రతిష్టాత్మకంగా రెండురోజులుపాటు జరిగే జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభం అయింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్రలో పాల్గొనేందుకు ఒడిశాకు వచ్చారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝిలు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదికపైనుంచి రథయాత్రను తిలకించారు. ఇకజగన్నాథ రథయాత్రకు దేశవ్యాప్తంగా లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. జగన్నాథుడినిదర్శించుకుని రథయాత్రలో పాల్గొన్నారు. ఏటా ప్రపంచంలోనే అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహించే పూరి జగన్నాథ రథయాత్ర ఆదివారం ప్రారంభించారు. 1971నుంచి జరుగుతున్న ఈ రథయాత్రను ఈసారి మరింత వైభవంగా రెండురోజుల పాటు నిర్వహిస్తున్నారు. మోహన్‌చరణ్ మాఝి నేతృత్వంలోని ఒడిశాప్రభుత్వం జగన్నాథ రథయాత్రకు విస్తృత ఏర్పాట్లుచేసింది. పూరీ ఆలయ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లోకెల్లా ప్రత్యేకమైనది ఈ జగన్నాథరథయాత్ర. పూరీ జగన్నాథ రథయాత్ర అత్యంతప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఉత్సవం ప్రతి ఏటా జూన్ లేదా జులై నెలల్లో నిర్వహిస్తారు. ఈ రథయాత్రలో శ్రీకృష్ణుడు, బలరాముడు,సుభద్ర విగ్రహాలను పూరీ నగర వీధుల్లో ఊరేగిస్తారు. ఈ రథం దాదాపు 45 అడుగుల ఎత్తు, 35 చదరపు అడుగుల వైశాల్యంతో ఉంటుంది. దీనికి ఏడు అడుగుల వ్యాసం కలిగిన 16 చక్రాలు ఉంటాయి. దాదాపు నాలుగువేలమంది భక్తులు కలిసి ఈరథాన్ని లాగుతారు.

## భవిష్యత్‌కు దారి

>> రించబోమని, ఎపి ప్రభుత్వం నుంచి జిఓ కావాలని మెలికపెట్టారు. ఇదే విషయాన్ని పృధ్వీ సత్యదేవ్ మళ్లీ మంత్రి లోకేష్‌కు పేషీకి ఫోన్‌ద్వారా తెలియజేశారు. సిబ్బంది ద్వారా జిఓ విడుదల చేయాల్సిందిగా ఆదేశించారు. అవసరమైతే చెన్నై ఐఐటి అధికారులతో మాట్లాడాలని సూచించారు. వెంటనే ఆగమేఘాలపై జిఓ విడుదల చేశారు. దీంతో పృధ్వీ సత్యదేవ్‌కు ఐఐటి మద్రాసులో సీటు లభించింది. ఈ జీఓ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 25 మంది దివ్యాంగ విద్యార్థులకు జాతీయస్థాయిలో పేరొందిన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో సీట్లు లభించాయి. తన భవిష్యత్‌ను కాపాడిన మంత్రి లోకేష్‌కు పృధ్వీ సత్యదేవ్‌తోపాటు దివ్యాంగ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, సోమవారం ఉండవల్లిలోని నివాసంలో ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన దివ్యాంగ విద్యార్థులను కలిసి మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేయనున్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి

>> షర్మిల ఎపిసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని, పిసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌ను ఆహ్వానించారని వారు తెలిపారు. అయితే టిజి సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారిక షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:07/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NA 796659
2nd Prize Rs.1000000/- 997193
3rd Prize Rs.7000/- 17634
4th Prize Rs.3500/-
05178 08779 29181 38863 53448
53519 62890 80386 83799 85523
5th Prize Rs.200/-
2048 2707 4061 4517 5370
6960 7073 7309 7932 9674
6th Prize Rs.100/-
1124 1310 2135 2360 3747
5742 6157 6378 9423 9928
7th Prize Rs.50/-
070 182 272 366 459
526 650 759 803 912
8st Prize Rs.100000/- 796659
9st Prize Rs. 50000/- 96659
10st Prize Rs. 30000/- 6659
11st Prize Rs. 1000/- 659
12st Prize Rs. 100/- 59
13st Prize Rs. 10/- 9

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SG 430923
2nd Prize Rs.1000000/- 599456
3rd Prize Rs.7000/- 40281
4th Prize Rs.3500/-
07595 28067 31908 39446 46385
52777 78191 81324 94383 97186
5th Prize Rs.200/-
1094 4007 4360 6030 6477
7078 7486 7593 9123 9346
6th Prize Rs.100/-
0723 1822 2045 2150 4489
5364 5455 5514 5590 7467
7th Prize Rs.50/-
075 107 299 341 460
518 631 716 830 975
8st Prize Rs.100000/- 430923
9st Prize Rs. 50000/- 30923
10st Prize Rs. 30000/- 0923
11st Prize Rs. 1000/- 923
12st Prize Rs. 100/- 23
13st Prize Rs. 10/- 3

DrawDate on:07/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KE 827349
2nd Prize Rs.1000000/- 814349
3rd Prize Rs.7000/- 50875
4th Prize Rs.3500/-
02895 24729 42104 45310 59350
66047 66858 66890 84754 99643
5th Prize Rs.200/-
1926 2387 2402 2773 3497
5137 6771 7343 9340 9728
6th Prize Rs.100/-
0822 1725 2109 2135 2755
7178 8556 9232 9586 9753
7th Prize Rs.50/-
019 117 274 342 466
583 604 783 857 930
8st Prize Rs.100000/- 827349
9st Prize Rs. 50000/- 27349
10st Prize Rs. 30000/- 7349
11st Prize Rs. 1000/- 349
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TB 380646
2nd Prize Rs.1000000/- 771340
3rd Prize Rs.7000/- 43497
4th Prize Rs.3500/-
12703 13020 39374 43437 64003
83213 85018 87470 92095 99699
5th Prize Rs.200/-
0962 1873 4036 5015 5101
5274 6326 6747 9578 9974
6th Prize Rs.100/-
0745 2931 3728 3805 4577
7314 7729 8485 9207 9466
7th Prize Rs.50/-
089 182 287 351 401
524 655 738 892 924
8st Prize Rs.100000/- 380646
9st Prize Rs. 50000/- 80646
10st Prize Rs. 30000/- 0646
11st Prize Rs. 1000/- 646
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

DrawDate on:07/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CL 282234
2nd Prize Rs.1000000/- 136725
3rd Prize Rs.7000/- 97368
4th Prize Rs.3500/-
06182 37974 47041 53290 60018
75074 76174 82913 93609 98936
5th Prize Rs.200/-
2527 2876 3017 3190 3542
5573 5710 9359 9401 9593
6th Prize Rs.100/-
1802 2768 3687 5065 5496
5658 7672 7701 8347 8800
7th Prize Rs.50/-
043 198 287 305 461
562 607 722 808 902
8st Prize Rs.100000/- 282234
9st Prize Rs. 50000/- 82234
10st Prize Rs. 30000/- 2234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- EK 208442
2nd Prize Rs.1000000/- 627929
3rd Prize Rs.7000/- 09778
4th Prize Rs.3500/-
06135 12371 32252 37639 44223
77748 82718 87032 93788 99212
5th Prize Rs.200/-
0728 1637 2183 2318 3980
4898 6021 6095 7779 9263
6th Prize Rs.100/-
1308 1441 1616 1934 5345
5958 6473 7463 8433 8606
7th Prize Rs.50/-
014 103 244 355 413
585 649 798 873 918
8st Prize Rs.100000/- 208442
9st Prize Rs. 50000/- 08442
10st Prize Rs. 30000/- 8442
11st Prize Rs. 1000/- 442
12st Prize Rs. 100/- 42
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:07/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 383933
2nd Prize Rs.7000/- 68700
3rd Prize Rs.3500/-
16489 16776 29893 37089 51458
52136 57836 57842 67854 89669
4th Prize Rs.200/-
0688 3887 5193 5485 7323
7589 7800 7864 9619 9877
5th Prize Rs.100/-
0775 1406 1515 3562 3815
5615 6572 8283 8354 8496
6th Prize Rs.50/-
006 195 259 340 449
541 695 761 813 949

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 592659
2nd Prize Rs.7000/- 29210
3rd Prize Rs.3500/-
03283 25604 32531 38811 40131
64705 69622 77268 81209 91899
4th Prize Rs.200/-
0872 1664 2122 2417 3575
5401 5412 7702 8292 8861
5th Prize Rs.100/-
1922 3541 5020 5296 5517
6065 9495 9567 9580 9655
6th Prize Rs.50/-
066 130 233 390 428
515 693 726 821 979

DrawDate on:07/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 845408
2nd Prize Rs.7000/- 27121
3rd Prize Rs.3500/-
03877 05967 11694 17174 24520
66354 66845 74083 80000 99039
4th Prize Rs.200/-
0923 1322 3749 4738 4884
5045 5599 7311 8030 9637
5th Prize Rs.100/-
0825 1092 2013 2530 3978
4509 5282 7571 8975 9264
6th Prize Rs.50/-
084 110 210 307 411
575 666 775 835 912

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 647101
2nd Prize Rs.7000/- 37359
3rd Prize Rs.3500/-
05635 07941 17828 32479 35744
41167 53604 72409 85613 90507
4th Prize Rs.200/-
0260 1455 1744 1995 2501
3370 4856 6330 7705 8719
5th Prize Rs.100/-
1764 2057 2980 3382 6700
7362 7701 7758 9286 9478
6th Prize Rs.50/-
075 156 292 340 447
581 600 799 874 949

DrawDate on:07/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 863794
2nd Prize Rs.7000/- 96690
3rd Prize Rs.3500/-
17189 28297 39577 41322 52131
52646 63163 74259 85694 96368
4th Prize Rs.200/-
0044 0307 2222 3073 4182
4508 4797 5049 7558 7880
5th Prize Rs.100/-
0535 0714 2970 3025 3228
4581 5223 5917 8353 8365
6th Prize Rs.50/-
095 172 277 364 412
564 674 788 812 939

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 351323
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
16728 27412 38513 49389 51507
62731 73740 84392 84733 95561
4th Prize Rs.200/-
0480 0602 2706 4310 4354
4617 5839 6151 6536 7201
5th Prize Rs.100/-
0751 0970 1474 2049 4118
4645 4732 5168 9940 9994
6th Prize Rs.50/-
065 149 221 374 414
555 636 753 899 986

# గుంతకల్లు రైల్వే లంచం ఉదంతం

## 13 మందిపై కేసులు నమోదు : సిబిఐ

**గుంతకల్లు రైల్వే, జులై 7 ప్రభాతవార్త:** కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ఒకసంస్థ డైరెక్టర్ (ప్రైవేట్ వ్యక్తి)నుంచి రూ.11 లక్షలు రూపాయలు నగదు, నగలు లంచం తీసుకుంటున్న కేసుకు సంబంధించి, రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న డిఆర్ఎం, సీనియర్ డిఎఫ్ఎం, పూర్వపు సీనియర్ డిఇఎన్ కోఆర్డినేషన్‌లతో సహా ఐదుగురు పబ్లిక్ సర్వెంట్స్‌తోపాటు మరో ఇద్దరుప్రైవేటు వ్యక్తులను కలిపి మొత్తం ఏడుగురు నింధితులను అరెస్టు చేసినట్లు సిబిఐ వెల్లడించింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకై టెండర్లు నిర్వహించారని ఆయా టెండర్లను త్వరితగతిన ప్రాసెస్ చేయడంతోపాటు, వాటిని మంజూరు చేసేందుకు, బిల్లులను క్లియర్ చేసేందుకు లంచాలు తీసుకుంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై డిఆర్ఎం సహా ఇద్దరు రైల్వే అధికారులు, మరో ఇద్దరు రైల్వే ఉద్యోగులు, బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్; ఆధారిత సంస్థ గుంతకల్లు ప్రతినిధి, బెంగుళూరుకు చెందిన మరో రెండు సంస్థల ప్రతినిధులు, హైదరాబాద్‌కు చెందిన ఒక సంస్థ ప్రతినిధి, మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు, గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారని వెరసి ఈ కేసులో మొత్తం 13 మంది నింధితులపై కేసు నమోదు చేసినట్లు సిబిఐ అధికారికంగా వెల్లడించింది. ఈ కేసులో డిఆర్ఎం టెండర్ మొత్తం 0.5 శాతం చొప్పున బంగారు ఆభరణాల రూపంలో అక్రమ తృప్తిని కోరినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటు డిఆర్ఎం నివాసంలో జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు లంచం మొత్తం, నగదు పంపిణీ చేసిన వ్యక్తులపై ఆరోపణలు చేశారని సిబిఐ తెలిపింది. అలాగే అప్పటి సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్ ఇరవై లక్షల రూపాయలు సార్వత్రిక ఎన్నికల అనంతరం నిందితుడైన ప్రైవేట్ వ్యక్తి సీనియర్ డిఎఫ్ఎం, ఏడిఆర్ఎంలకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల చొప్పున చెల్లించేందుకు నిర్ణయించారని, అంతేకాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న బెంగుళూరుకు చెందిన కంపెనీకి చెందిన నింధితుడైన ప్రతినిధికి పది లక్షల రూపాయలు చెల్లిస్తే సరి లేని పక్షంలో తమ పనిలో ఆటంకాలు సృష్టిస్తామని అప్పటి సీనియర్ డిఇఎన్ బెదిరించారని సిబిఐ వర్గాలు తెలిపాయి. ఎల్‌సి నెంబర్ 125కి సంబంధజంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ డిఎఫ్ఎంకు 10 లక్షల రూపాయలు, ఆఫీస్ సూపరింటెండెంట్‌కు లక్ష రూపాయలు, కార్యాలయానికి యాభై వేల రూపాయలు చొప్పున బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్ బట్వాడాచేశారని,అతనితోపాటు హైదరాబాద్‌కు చెందిన నింధితుడైన ప్రైవేట్ వ్యక్తి పట్టుపడ్డారని, గుంతకల్లు, అనంతపురం నెల్లూరు, తిరుపతి, హైదరాబాద్, సికింద్రాబాద్, బెంగుళూరులలో నిర్వహించిన సోదాలలో నేర ఆరోపణలకు సంబంధించిన పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, విచారణ కొనసాగుతుందని సిబిఐ తన ప్రకటనలో వివరించింది.

# టిటిడిలో అక్రమాల ప్రకంపనలు

>> రేపుతోంది. ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులు పేరుతో నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలపై ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇప్పుడు మరింత లోతుగా విచారణ సాగిస్తున్నారు. ఇప్పటికే ఈ ట్రస్ట్ ద్వారా నిర్మించిన ఆలయాల్లో ఓ సేవాసంస్థ భాగస్వామ్యంపై కూడా విచారణ సాగనుందని తెలుస్తోంది. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా గత ఐదేళ్లలో టిటిడికి అందిన ప్రతిపాదనలు, వాటిలో ఎన్ని ఆమోదించారు, ఎక్కెడెక్కడ ఆలయాలు నిర్మించారు, ఏఏ ఆలయాలకు ధూపదీపనైవేద్యాలకు నెలకు 5వేల రూపాయలు చెల్లిస్తున్నారు అనే ఆధారాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. టిటిడిలో ఉన్న విజిలెన్స్ సెక్యూరిటీ సివిఎస్ఓ, అదనపు సివిఎస్ఓ, విఎస్ఓల పర్యవేక్షణ ఉందా?దీనిపై అజమాయిషీ ఎందుకు చేయలేదనేది ప్రభుత్వ విజిలెన్స్ విచారణకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇదివరకు టిటిడి చరిత్రలో జరగని విధంగా అనేక అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు నిధులు విచ్చలవిడిగా పలు అభివృద్ధి పనుల పేరుతో మంజూరుచేసి, ఇంకా పనులు మొదలుపెట్టని వాటి విషయంలో నిధులు స్వాహా చేశారా?అనే అంశాలుకూడా చర్చనీయాంశంగా మారాయి.

## వారం - వర్జ్యం

తేది : 08-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి
పుష్యమి ఉ.6.02
వర్జ్యం రా.7.48-9.32
దు.మ.12.47-1.39, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.9.40-10.30,
సా.5.00-5.45
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** రుణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివా దాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. ఇంటాబయటా చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందుతుంది. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## భారీ వర్షాలతో మునిగిన ఆకుమడులు


### ఆరంభంలోనే సార్వాకు ముంపు గండం

### కారెలతో నీరు తోడుతున్న రైతులు

**ప్రభాతవార్త: నరసాపురం:** గత వారం రోజులుగా గోదావరి పరివాహక ప్రాంతంలో వర్షాల జోరు పెరిగింది దీంతో ఈ వారంలో వేసిన ఆకు మడులకు వానగండం మొదలైంది. కుక్కునూరు, పోలవరం, జీలుగుమిల్లి, వేలేరుపాడు ప్రాంతాల లోను నరసాపురం, మొగల్తూరు, భీమవరం, ఉండి ప్రాంతాలలోను రోజు రాత్రివేళ వర్షం 6 నుంచి 10 సెంటిమీటర్ల నమోదవుతుంది. ఏలూరు జిల్లాలో ఆదివారం ఉదయం భీమ డోలు మండలంలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది భీమడోలులో 78.2 మిమి, కొయ్యల గూడెంలో 66.4మిమి పెదవేగిలో 64.4మిమి, దెందులూరులో 46.2మిమి వర్షపాతం నమోదయ్యింది. పశ్చిమ జిల్లాలో నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, గణపవరంతో పాటు తాడేపల్లిగూడెంలో 78.8మిమి, పెంటపాడులో 57.2మిమి వర్షపాతం నమోదయ్యింది. ఆదివారం తణుకు, నల్లజర్ల బేసిన్‌లో అత్యధిక వర్షం కురిసింది. గతం వారంరోజుల్లో తీరప్రాంతంలో దాదాపు 40నుండి 50 సెంమీ వర్షపాతం నమోదయ్యింది అధిక వర్షాలతో లేటుగా వేసిన ఆకుమడులు పనికిరాకుండా పోయాయి. ఆరంభంలోనే ఆకుమడి ఖర్చు దాదాపు 4వేల రూపాయలు ఎకరం పంటకు సరిపడే ఆకుమడి పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. జూన్ మొదటి వారంలో ఆకుమడులు వేద్దాం అనుకుంటే కాలువలు వదల్లేదు. వడగాల్పులు కూడా భీకరంగా వీచాయి దీంతో ఆకుమడులకు రైతులు ఉపక్రమించలేకపోయారు పైగా మే రెండవ పక్షం నుండి తోలిన ధాన్యానికి ప్రభుత్వం నుంచి రైతు ఖాతాల్లోకి నగదు జమ కాలేదు. దాల్వా ఖర్చులతో అప్పులు పాలైన రైతులకు సార్వాకు పెట్టుబడిలేక విలవిల్లాడారు దీంతో సార్వా ఆకుమడులు పశ్చిమ డెల్టా కాలువ శివారు ప్రాంతాలలో ఆలస్యమైపోయాయి. ఇప్పుడు పంట కాలువలు, మురుగు కాలువలు ఎదురుపొడవడంతో చేలల్లో నీరు డ్రైయిన్ కావడంలేదు ఈ ఫలితంగా ఆకుమడులు ముంపుబారిన పడ్డాయి వర్షాలు వెలిసాక మెరక ప్రాంతాల్లోని ఆకు తెచ్చుకుని ఊడ్చుకోవాలి వేరే దారిలేదని రైతులు వాపోతున్నారు. పగలు కష్టపడి కారెంతో నీరు తోడిన తిరిగి రాత్రి పడుతున్న వర్షంతో నష్టం మొదటికొస్తుందని ఆవేదన చెందుతున్నారు.

# బాయిలర్ పేలిన ఘటనపై సిఎం చంద్రబాబు ఆరా

**విజయవాడ, జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగా రంలో బాయిలర్ పేలిన ఘటనపై సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఆరా తీసారు. ప్రమా దంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యంపై సీఎంవో అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఘటనకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు కంపెనీ నుండి పరిహారం అందేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుండి కుడా సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు



నాయుడు అన్నారు, ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలడంతో దాదాపు 15 మంది కార్మికులకు తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వారిని బిహార్, ఉత్తంప్రదేశ్, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. క్షత గాత్రులను జగ్గయ్యపేట, విజయవాడ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాయిలర్ పేలిన ఘటనలో క్షతగాత్రులను అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహంతో కంపెనీ కార్యాలయంపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేసారు. ఘటనా స్థలంలో విచారణ చేపట్టిన పోలీసుల వివరాలు నమోదు చేసారు. ఘటనలో బాధితులను, వారి కుటుంబాలను శాసనసభ్యుడు శ్రీరాం తాతయ్య, మాజీ ఎంఎల్‌ఏ సామినేని ఉదయ భాను పరామర్శించారు.

# ఉచిత ఇసుక పారదర్శకంగా ఉండాలి



ఇసుక స్టాక్‌పాయింట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కె.వెట్రిసెల్వి

### స్టాక్ పాయింట్లను పరిశీలించిన కలెక్టర్ మరియు జెసి

### ఒకరికి 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఉచిత ఇసుక సోమవారం నుంచి అమలుకానుంది ఇందుకు సంబంధించి ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు సంయుక్తంగా ఉచిత ఇసుక సరఫరాపై మార్గదర్శకాలను సూచించారు ఏలూరు జిల్లాలో ఉంగుటూరు మండలం చేబ్రోలులో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సిబ్బందితో కలిసి పరిశీలించారు. గనుల శాఖాధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. నిడదవోలు, కుక్కునూరు స్టాక్ పాయింట్ల నుండి ఇసుకను చేబ్రోలు పాయింట్‌లకు తెచ్చికోవాలన్నారు ఒక వ్యక్తికి ఆధార్ కార్డు ప్రామాణికంగా 20 టన్నుల ఇసుక మాత్రమే అందజేయాలన్నారు. నిల్వ చేసిన ఇసుకలో ఉన్న లోపాలను గుర్తించి గనుల శాఖ సర్వేయర్‌కు షోకాజ్ నోటీస్‌లు జారీచేయమని అధికారులను ఆదేశించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి కుక్కునూరు మండలం వింజారం ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. వేలేరుపాడు మండలంలో మూడు స్టాక్ పాయింట్‌లు, కుక్కునూరు మండలంలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఉచిత ఇసుక సరఫరాకు మార్గం సుగమం చేసారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఇసుక రీచ్ నుండి డిపో వరకు ఇసుకను తేవడం జరుగుతుందన్నారు. మెట్రిక్ టన్నుకు లోడింగ్ చార్జీలు రూ.30, సీనరేజ్ చార్జీలు రూ.88 ఉంటాయని దీనికి అధనంగా జీఎస్‌టీతో కలిపి రమారమి రూ.152 వరకు ఉండవచ్చునన్నారు. ప్రతి మండలంలో తహశీల్దార్లను, స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఎవరు మొదట వస్తే వారికి ఇసుక ఇచ్చే పద్దతి అమలు చేస్తామన్నారు. రీచ్‌లకు వెళ్లే రహదారులను కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

# సమతాసైనిక్‌దళ్ కార్యాచరణ రూపకల్పన

**విజయవాడ, జూలై 7, ప్రభాతవార్త:** రాష్ట్ర సమతా సైనిక్‌దళ్ కార్యాచరణ రూపకల్పన చేశామని త్వరలో వెల్లడిస్తామని రాష్ట్ర సమతా సైనిక్‌దళ్ రాష్ట్రాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో చర్చించిన అంశాలను



కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న మహేశ్వరరావు

వివరించారు. గత జగన్ ప్రభుత్వం దళిత, బడుగు, బలహీన వర్గాలపై చూపిన నిరంకుశ వైఖరి విడనాడాలన్నారు. ఇప్పటికి వైసిపికి చెందిన నేతలు, ఎమ్మెల్యేలు అహంకార పూరిత మాటలు, విద్వేషపూరిత రెచ్చగొట్టే ప్రసంగాలకు దూరంగా వుండాలన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి మహిళలకు ఇచ్చే పెన్షన్‌ను పెంచిన చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు, క్రమశిక్షణసంఘ అధ్యక్షులు గొల్ల వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎటిఎం నుండి రూ.25 లక్షలు దోపిడి

### గ్యాస్ కట్టర్లతో ఎటిఎం మిషన్ డోర్లు కట్ చేసిన దుండగులు

### కారులో నగదు తీసుకుని పరార్

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ మణికంఠ చందోలు






దోపిడికి గురైన ఎటిఎం సెంటర్, ఎటిఎం కేంద్రంలో ముసుగులు వేసుకుని దోపిడికి పాల్పడుతున్న దుండగులు

**చిత్తూరు(గుడిపాల), జులై 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలోని గుడిపాల ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని ఎస్బీఐ ఎటిఎం దోపిడికి గురైంది. దోపిడి దొంగలు ఆదివారం తెల్లవారుజాము 3.30 గంటలకు ముసుగులతో ఎటిఎం కేంద్రంలోకి ప్రవేశించి గ్యాస్ కట్టర్‌తో ఎటిఎం మిషన్ డోర్లను కట్ చేసి రెండు ఎటిఎం మిషన్ల నుండి రూ.25.90 లక్షల నగదును దోచుకెళ్ళిపోయారు. ఈ దోపిడిలో ముగ్గురు దుండుగులు ముసుగులు వేసుకొని పాల్గొన్నట్లు సిసి కెమెరా ఫుటేజ్‌లో తేలింది. ఎటిఎం దోపిడి విషయం పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన అక్కడికి చిత్తూరు నగర డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవిశంకర్‌రెడ్డిలు ఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. అనంతరం ఎస్పీ మణికంఠ చందోలు అక్కడికి చేరుకుని సిసి కెమెరా ఫుటేజ్, బ్రేకింగ్ అలారం, సెన్సార్లను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా ఎటిఎం సెంటర్‌లో ముగ్గురు ముసుగు వ్యక్తులు వచ్చి దోపిడికి పాల్పడ్డారని, కారు సహాయంతో దోచుకున్న నగదుతో పరారైనట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎటిఎం కేంద్రంలో ఎటిఎం సెంటర్‌లోని సిసి కెమెరాలు, స్ప్రే పెయింట్లు వేసి అన్ని పవర్ కేబుల్స్‌ను దుండగులు కట్ చేయసి ఈ దోపిడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ దోపిడి ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు.

ఈ దోపిడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి సాంకేతికతతో కూడిన ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి తమిళనాడు, కర్నాటక ప్రాంతాల్లోని సిసి కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేసినట్లు తెలిపారు. సిసి కెమెరా ఫుటేజ్, బ్యాంకు అధికారుల సమన్వయంతో దోపిడి దొంగలను పట్టుకొంటామని ఆయన పేర్కొన్నారు. అనం తరం ఎస్పీ బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ సెక్యూరిటీ వ్యవస్థను మరింత పటిష్టం చేయా ల్సిన అవసరం వుందన్నారు. ఎటిఎం కేంద్రాల్లో అలారం, సెన్సార్లు సమర్థవంతంగా పని చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బ్యాంకు అధికారులు సైతం పక్కాగా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కేసును గుడిపాల ఎస్ఐ నరేంద్ర కుమార్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి,జూలై 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లా డింది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 25వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రకటించారు. అలాగే ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి. నెల రోజులుగా ఆలయంలో సంస్కరణలు, కొత్త ఇఓ పరిపాలనపై కొరడా ఝుళిపించటంతో వచ్చిన భక్తులు సత్వర సుదర్శనం చేసుకుంటున్నారు. గతంలో ఆలయం నిండా దళారులు రాజ్యమేలే వారు. ఆలయ రెగ్యూలర్ ఉద్యోగులు కూడా అభద్రతా భావంతో రోజూ ఉద్యోగం చేయటం దిన దిగ గండంగా భావించే వారు. ప్రస్తుతం ఆలయ ఆవరణలో దళారులకు చెక్ పెట్టారు. దళారి కనబడితే రెగ్యూలర్ ఉద్యోగుల కు ముప్పు ఉండటంతో వారు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తున్నారు. ఎవ్వరైనా సరే టిక్కెట్టు కొనుగోలు చేసి ప్రవేశించాల్సిందే అన్న నిబంధనలను ఆచరిస్తున్నారు.

**నిత్యం పరిశీలనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్‌జెసి మూర్తి నిత్యం పరిశీలనలతో సిబ్బందిలో భయం పుట్టిస్తున్నారు. ఆయన ఓ సామాన్యభక్తునిలా రాహుకేతుదోష నివారణ మండపం, క్యూలైన్లలో పర్యవేక్షిస్తున్నారు. అంతేకాక సెల్‌ఫోన్ కౌంటర్ల వద్ద ఇఓ పరిశీలనలు జరపటంతో కొంత వరకు పరిపాలన కుదుటపడుతుంది. ముఖ్యంగా ఆదివారంసాయంత్రం రాహుకేతుదోష నివారణ పూజలకోసం భక్తులు మధ్యాహ్నం 2 గంటల నుంచే రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు కోసం నిరీక్షిస్తూ కానబడ్డారు. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు రాహుకేతుదోష నివారణ



రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భక్తులు

పూజలు 4707 జరిగినట్లు తెలిపారు. ఇక దళారులను కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శనం ప్రవేశ టిక్కెట్లును 5172మంది కొనుగోలు చేసనట్లు వివరించారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 101జరగగా సాయంత్రం పరిమితంగా నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ అభిషేకాలకు33మందినిఅనుమతించినట్లు ప్రకటించారు.

**అంతర్గత బదలీలపై అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆరునెలల తరువాత ఆమలు జరిగిన అంతర్గత బదిలీలపై సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ మండపం రూ.500ల మండపంలో ఒకే కుటుంబానికి చెందిన వేదపండితులకు అవకాశం కల్పించారనే విమర్శలు, అసంతృప్తి సిబ్బందిలో చోటు చేసుకుంది. వేదపారాయణం చేసే వారిని రాహుకేతు దోష నివారణ మండపంలో ఒకే కుటుంబంలోని అందరికి అవకాశం కల్పించటం పట్ల తీవ్ర అసంతృప్తి చోటుచేసుకుంది. మరి ఈ నిర్ణయం అధికారులదా?పాలకులదా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారంఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత అను రాధపాడ్వాల్, టిడిపి ఎంఎల్‌ఏ గుమ్మనూరు జయరామ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 10వతేదీన 12వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై బుధవారం ఉదయం 12వ విడత అయోధ్య కాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు అయోధ్య అఖండపారాయణం 141 శ్లోకాలు నిరంతరాయంగా వేదపండితులు పారాయణం చేయనున్నారు. 45వ సర్గనుండి 49వసర్గ వరకు 141శ్లోకాలు, ఆద్యంతంభక్తిభావాన్ని చాటనుంది.

## వికసిత్ భారత్ సంకల్పం నెరవేరాలి

### భారతదేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

### కేంద్ర సమాచార సహాయమంత్రి డాక్టర్ మురుగన్

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్ సంకల్పం నెరవేరి, భారతదేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు కేంద్రసమాచార ప్రసారశాఖ సహాయమంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ తెలిపారు. దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో సంపదతో విలసిల్లాలని ఆకాంక్షించారు. మూడవ సారి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రావడం ఒక గొప్ప చారిత్రాత్మక ఘట్టమన్నారు. కేంద్రమంత్రి వర్గంలో తమిళనాడు నుండి తనకు ప్రాతినిధ్యం కల్పించిన మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తమిళప్రజలు, దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని, 2047 ప్రధాని వికసిత్ భారత్ సంకల్పం నెరవేరాలని కోరారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలిసి



తిరుమలకు వచ్చిన కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్ ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 16నుండి తిరుపతి గోవిందరాజస్వామి జ్యేష్టాభిషేకాలు



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఈనెల 16వతేదీ నుండి 18వరకు మూడురోజులు జ్యేష్టాభిషేకాలు జరగనున్నాయి. ఏడాదిలో మూడురోజులు ఉత్సవమూర్తులకు స్వర్ణకవచాలు తొలగించి శుద్ధిచేసి తిరిగి అయర్చుతారు. అబిదేయక అభిషేకాల్లో తొలిరోజు 16వతేదీ మంగళవారం కవచాదివాసం, 17 కవచప్రతిష్ట, 18న కవచ సమర్పణ నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలుసందర్భంగా మూడురోజులు ఉదయం ఆలయంలో మహా శాంతి హోమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయంస్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, తిరువీధి ఉత్సవం ఉంటాయి. ప్రతిఏడాది ఆషాడమాసం జ్యేష్టానక్షత్రం రోజుఆలయంలో జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు.

## స్వామిని చూడాలంటే పైసలు ఇవ్వాల్సిందే!

### సర్వదర్శనం తీసేసిన హథీరాంజీమఠం నిర్వాహకులు

**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ దేవాలయాల్లో భక్తులు ఆయా దేవతలను దర్శించుకుని తమ కోర్కెలు విన్నవించి కానుకలు హుండీలో సమర్పించడం ఆనవాయితీ. అయితే తిరుమల పుణ్యక్షేత్రంలోని పాపవినాశనం మార్గంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హథీరాంజీమఠం నిర్వాహకులు అందుకు భిన్నంగా ఇక్కడ సామాన్యభక్తుల నుండి దర్శనం పేరుతో డబ్బులు వసూలుచేస్తున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. తిరుమలలో ప్రసిద్ధ స్థానిక ఆలయాలు, తీర్థాలు ఉన్నాయి. వీటిని దర్శించడానికి తిరుమలకు వచ్చిన ఇతర రాష్ట్రాల యాత్రికులు ఆసక్తిచూపుతుంటారు. తిరుమలలో జాపాలి ఆంజనేయస్వామి ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయాలను హథీరాంజీమఠం నిర్వహిస్తుంది. మఠం తరపున కస్టోడియన్, మహంతులు వీటి నిర్వహణ చూడటంతో భక్తుల



నుండి దర్శనాల పేరుతో ప్రత్యేక, సాధారణ క్యూలైన్లపేరుతో డబ్బులు వసూలుచేసి భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడంలేదు. ఉచిత ప్రవేశం అనుమతిలేదని సిబ్బంది భక్తులకు నిరాకరిస్తున్నారని, ఆలయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.



## తిరుపతి గంగమ్మ ఆలయాన్ని మరింత ప్రాశస్త్యం చెందేలా చూడండి

### నెల్లూరులో మంత్రి ఆనంను కలసిన గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ మునికృష్ణ

**తిరుపతి,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాలకే తలమానికంగా ఉన్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని మరింత ప్రాశస్త్యం చెందేలా చూడాలని, ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా సహకారం అందించాలని రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ కోరారు. గంగమ్మతల్లి విశిష్టత గురించి మంత్రికి విన్నవించారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్‌గా చేసిన అభివృద్ధి గురించి వివరించారు. గంగమ్మ ఆలయాన్ని దర్శించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రిని తొలిసారి కలవడంతో దుశ్శాలువతో సన్మానించి, శ్రీవారి తీర్థప్రసాదాలు, గంగమ్మ ప్రసాదాలను అందజేశారు.

ధైర్యం అన్నదే అసలయిన సంపద.
ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.

-జేమ్స్ చెర్రీ

# సునాక్ ఓటమికి కారణాలెన్నో!

ప్రపంచదేశాలను ఎక్కువగా ఆకర్షించిన సామ్రాజ్యవాద దేశం ఎన్నికలు అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసాయి. ఒకప్పుడు దేశాలను ఏలుతూ ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన బ్రిటన్‌రాజ్యం ఆర్థిక సంక్షోభంతోపాటు బ్రెగ్జిట్‌తో అన్నింటా వైఫల్యాలు సవాళ్లనే ఎదుర్కొంది. ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టేందుకుగాను ఆర్థికవేత్త అయిన రిషిసునాక్ పదవీబాధ్యతలు చేపట్టినా రెండున్నరేళ్ల ఆయన పాలనను ప్రజలు తిరస్కరించారు. 14ఏళ్ల తర్వాత బ్రిటన్‌లో లేబర్‌పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చింది. అదికూడా సునామిలాంటి విజయంతో పాలన పగ్గాలు చేపట్టింది. మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, లేబర్‌పార్టీ చీఫ్ కీర్‌స్టార్మర్ ఇప్పుడు బ్రిటన్‌కు ప్రధాన మంత్రి అయ్యారు. అయితే అత్యంత సమర్థుడిగాను, ఆర్థిక సంస్కరణల పరంగా అనుభవం ఎంతో ఉన్న రిషిసునాక్ ఓటమివెనుక కారణాలేంటి? ఎందుకు ఇలా కన్సర్వేటివ్స్ పార్టీఘోరంగా ఓటమి చవిచూసింది. ప్రధానిగా రిషిసునాక్‌కు అనుభవం సరిపోలేదా? ఆయన్ను వెంటాడినలోపాలు, సవాళ్లు ఏమిటి? ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధి, నిరుద్యోగం, జాతీయ ఆరోగ్య సేవాసంస్థ పనితీరుతెన్నులే ఆయన్ను ఓటమికి చేరువచేశాయా అన్నది ఇప్పుడు నిపుణులు సంధిస్తున్న ప్రశ్నలు. ముఖ్యంగా కన్సర్వేటివ్స్ పార్టీ పాలన చేపట్టిన గడచిన పదేళ్లలో ఐదుగురు ప్రధానులుమారారు. బ్రెగ్జిట్, కొవిడ్ కట్టడి విధానం, బహుళ నాయకత్వ పోటీలు, పార్టీలో సిద్ధాంతపరమైన విభేదాలు ఈపార్టీకి ప్రజల్లో ఏహ్యాభావాన్ని పెంచింది. అంతేకాకుండా బ్రిటన్‌లో జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయింది. ఎన్‌హెచ్ఎస్ వెయిటింగ్ జాబితా కూడా చేంతాడులా పెరిగింది. అక్రమ వలసలు బ్రిటన్ తలుపులుతట్టాయి. ఇవన్నీ కలగలిపి టోరీల ఓటమికి ప్రధానకారణాలుగా నిలిచాయి. అంతేకాకుండా సునాక్ 11బిలియన్ పౌండ్లవడ్డీని అనవసరంగా చెల్లించారన్న విమర్శలున్నాయి. బ్రిటన్‌లో ప్రభుత్వరంగ నికర రుణం2.6లక్షలకోట్ల పౌండ్లుగాఉంది. జిడిపిలో 98 శాతానికి ఉన్నట్లు అంచనా. అంటే ప్రతిపౌరుని నెత్తిన 37,900పౌండ్ల భారం ఉన్నట్లు ఆర్థికనిపుణులు అంచనా వేసారు. అలాగే కొవిడ్ కట్టడి ప్రణాళికలు ప్రజల్లో మంచి పేరుతెచ్చినా తదనంతరం జరిగిన పార్టీగేట్ కుంభకోణాలు కన్సర్వేటివ్స్ పార్టీపట్ల ప్రజల్లో చులకన భావాన్ని పెంచాయి. వీటన్నింటినీ అధిగమించేందుకు ఎన్నికలకు ముందు గతఏడాది రిషిసునాక్ ఐదు వాగ్దానాలు చేసారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థికవ్యవస్థకు ఊతం ఇచ్చే ప్రణాళికలు, అప్పులు తగ్గించడం, నేషనల్ హెల్త్‌స్కీం కింద వేచి ఉండే వ్యవధిని తగ్గించడం, చిన్నచిన్న పడవల్లో అక్రమంగా వలసవస్తున్న వారిని నిరోధించడం అనే హామీలు ఇచ్చారు. జులైలో సాధారణ ఎన్నికలకు రిషిసునాక్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆనాటికి ద్రవ్యోల్బణం బ్రిటన్‌లో మూడేళ్ల కనిష్టం అంటే 2.3శాతానికి చేరింది. దీనివల్ల దేశం ఆర్థికమాంద్యం నుంచి బయట పడుతున్నదనే ప్రజలంతా భావించారు. అప్పులు పెరుగుతుంటే తగ్గుతున్నాయని రిషిసునాక్ చెప్పడంగణాంకసంస్థలు పెద్ద తప్పిదంగా భావించాయి. ఇదిలా ఉంటే సునాక్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి చూస్తే జాతీయ ఆరోగ్య పథకం కింద వెయిటింగ్ పీరియడ్ భారీగాపెరిగింది. ఆయన అధికారంలో ఉండగానే వైద్యులంతా సమ్మెలకు దిగారు. అలాగే చిన్నపడవల్లో అక్రమవలసలు వస్తున్నవారందరినీ రువాండాకు తరలించాలనే ప్రధాని నిర్ణయంకూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఇది అత్యంత వ్యయభరితమైనదని ఎన్నికలకుముందు ఇలా రువాండాకు తరలిస్తే కన్సర్వేటివ్స్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందని కూడా విమర్శలు వచ్చాయి. పన్నురహిత పింఛన్‌ను, 18 ఏళ్లు నిండిన వారంతా ఏడాదిపాటు నిర్బంధ జాతీయ సేవచేయాలన్న పథకాలపైనా ఎన్నికల్లో చేసిన ప్రచారాలు కన్సర్వేటివ్స్ పట్ల ముఖ్యంగా రిషిసునాక్‌పైనా విముఖతను పెంచాయి. వాస్తవానికి సునాక్ బాధ్యతలు చేపట్టే సమయానికి పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పార్టీని ఏకతాటిపైకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించి కొంతవరకూ విజయం సాధించగలిగారు. కానీ ఎన్నికలకు ముందుచేసిన సర్వేల్లో లేబర్ పార్టీ కంటే కన్సర్వేటివ్స్ పార్టీ వెనుకబడింది. ఆనాడే సర్వేలన్నీ లేబర్‌పార్టీ విజయం ఖాయమని తేల్చిచెప్పేసాయి. వీటికితోడు ఎన్నికల ముందే పలువురు మంత్రులతో పాటు అనేకమంది ఎంపిలు కూడా రాజీనామా చేసారు. ఇవన్నీ అధిగమించడం రిషిసునాక్‌కు పెనుసవాలుగానే మారినా కొంతలోకొంత అన్నింటినీ దాటుకుని ధైర్యంతో నిలబడగలిగారనే చెప్పాలి. తొలిభారత సంతతి బ్రిటన్ ప్రధానిగా ముద్రపడిన రిషిసునక్ స్వతహాగానే ఆర్థికవేత్త. గోల్డ్‌మ్యాన్ శాక్స్‌లో బిలియన్‌డాలర్ల ఫండ్‌ను సమర్థవంతంగా నిర్వహించి పేరుతెచ్చుకున్నారు. రిచ్‌మండ్స్ నుంచి పోటీచేసి గెలుస్తూవచ్చారు. ఓటమిని ధైర్యంగా అంగీకరించిన నేతగాకూడా ఇప్పుడు నిలిచారు. ఓటమి నుంచి నేర్చుకోవాల్సింది కూడా ఎంతోఉంది. భవిష్యత్తులో లేబర్‌పార్టీ నుంచి ఎదురయ్యేసవాళ్లను అధిగమించడంలోకన్సర్వేటివ్ నేతగా ఆయన పార్టీని కూడా ముందుకు నడిపించాల్సిన అవసరంఎంతో ఉంది. ప్రధాని పదవికి రాజీనామా చేసినా పార్టీలోనే కొనసాగుతానన్న సునాక్‌స్థానంలో ఇప్పుడుటోరీలు మరోనేతను ఎంపికచేయడంపై దృష్టిసారించారు. అయితే బ్రిటన్ చరిత్రలో ఎన్నడూలేనంత ఘోరంగా ఈసారి టోరీలు ఓటమి చవిచూసారు. 650మందిసభ్యులున్నపార్లమెంటు హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో కేవలం 121స్థానాలకు మాత్రమే పరిమితం కావడంచూస్తే గడచినకాలంలో టోరీల వైఫల్యాలెన్నోఉన్నాయనే భావన సర్వత్రావ్యక్తమైంది. అందువల్లనే సమర్థుడైన ఆర్థికమంత్రి అయినప్పటికీ సునాక్ పాలన తీరుపట్ల బ్రిటన్‌ప్రజలు విముఖతచూపించినట్లుఈ ఎన్నికలఫలితాలు స్పష్టంచేసాయని నిర్ద్వంద్వంగా చెప్పాలి.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## చట్టాలు అమలు అవుతున్నాయా?

**ముఖ్యమంత్రిగారు** చట్ట పరిధిలోనే సమస్యలను పరిష్కరించుకోవాలని తిరువూరు శాసనసభ్యునికి హితవు పలికారు. వాస్తవంలోకి వెళితే అక్కడ అధికారులు రాజకీయ అధికారంతో నేరసామ్రాజ్యం నిర్మించుకున్నఘరానా పెద్ద మనిషికి తొత్తులుగా వ్యవహరిస్తూ చట్టాల అమలును తుంగలో తొక్కారు. సదరు ఎమ్మెల్యే విజ్ఞప్తిని పెడచెవిన పెట్టడంవలనే న్యాయం కోసం రోడ్డెక్కే దుస్థితి నెలకొంది. ఆఎమ్మెల్యే స్పందన ప్రజల ఆక్రందనకు అద్దం పడుతుంది. అక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న అధికారులపై చర్యలు శూన్యం. తీసుకున్నా బదలీలతో సరిపెట్టడం పరిపాటి అయింది. ఇంకా చట్ట పరిధి ఎక్కడ? గత ప్రభుత్వ హయాంలో14వేలకుపై చిలుకున్యాయస్థానం ఉత్తర్వుల ను అధికారులు అమలు చేయని ఘటనలతో బాధితులు కోర్టు తలుపు తట్టవలసి వచ్చింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## విభజన సమస్యలు పరిష్కరించాలి

**ఆంధ్రప్రదేశ్** విభజన జరిగి పదేళ్లు పూర్తయ్యాయి. కానీ కొన్ని విభజన సమస్యలు మాత్రం ఇంకా అలాగేఉన్నాయి. మొన్నటి వరకు తెలుగు రాష్ట్రాలు రెండింటికీ హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండేది. కానీ భాగ్యనగరం ఇప్పటి నుంచి పూర్తిగా తెలంగాణకు మాత్రమే రాజధాని. రెండు తెలుగు రాష్ట్రాలఉమ్మడి ఆస్తులకుసంబంధించి సుప్రీంకోర్టు, హైకోర్టులో కేసులు నడుస్తూనే ఉన్నాయి. వేల కోట్ల ఆస్తులు ఉన్న సంస్థల విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య ఇంకా వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా 9,10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల విషయంలో విభజన సమస్యలు ఒక పట్టాన కొలిక్కి రావడం లేదు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలేవి?

**మన** ఉభయతెలుగు రాష్ట్రాలలో బడులు ప్రారంభమయ్యాయి. కొన్ని చోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలునడుస్తున్నాయి. గ్రౌండ్‌లుకూడా ఉండవు. ఫీజులు వేలకు వేలువసూలు చేస్తున్నారు. ఉపాధ్యాయులకు జీతాలు కూడా అంతంత మాత్రమే ఇస్తున్నారు. కొన్ని చోట్ల అధికారులకు ఈవిషయాలనుతెలిపినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కావునాప్రభుత్వందీనిపై దృష్టిపెట్టాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## పెరుగుతున్న నేరాలు

**దేశంలో** జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయన్న పలు నివేదికలుఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేద అనే వ్యత్యాసం లేకుండా అనేకమంది యువతులు పలు నేరాల్లో నిందితులుగా మారటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్ నేరాలు చేయడంలో వీరు ముందుంటున్నారు. భారతదేశంలోని కొందరు మైనర్లు యువకులు హత్యలు, సామూహిక అత్యాచారం, దోపిడీలు, స్నాచింగ్‌లు మొదలైన క్రూరమైన నేరాలకు పాల్పడుతున్నారని ప్రస్తుత రికార్డులు రుజువు చేస్తున్నాయి. చిన్నారులు చేస్తున్న ఇలాంటి నేరపూరిత చర్యలు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. పలు ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రులు, పెరుగుతున్న విద్యావ్యయంకారణంగా తమపిల్లల అదనపుఖర్చులను భరించలేకపోతున్నారు. ఇది పిల్లలు తప్పుడుమార్గాన్ని ఎంచుకోంటారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఒకే పరీక్షా విధానం ఉండాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో వెయ్యి ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ మేనేజ్మెంట్ పాఠశాలలో ప్రస్తుతం అమలవుతున్న సిబిఎస్ఈ ఈవిద్యాసంవత్సరంలో అమలుచేయబోయే పదవతరగతి సిబిఎస్ఈ పబ్లిక్ పరీక్షలు, పరీక్షా విధానంపై పరీక్షల అసెస్మెంట్, ఇంటర్నల్ అసెస్మెంట్, మూల్యాంకన విధానంపై ప్రభుత్వం సమీక్షచేయాలనిఉపాధ్యాయులు, విద్యార్థిసంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వెయ్యి బిసిఎస్ఇ పాఠశాలలో ఒకే పాఠశాలలో కొన్నితరగతులకు స్టేట్‌అకాడమిక్ క్యాలెండర్, మరికొన్ని తరగతులకు సిబిఎస్ఇ క్యాలెండర్ అమలు చేయాలంటే కష్టతరం. సిలబస్ అందరికీ ఒకటే అయినప్పటికీ రాష్ట్రంలో ఉన్నవిద్యార్థులకు ఒకే పరీక్ష విధానం, సిబిఎస్ఈ గుర్తింపు ఉన్న పాఠశాలకు మరొక పరీక్షా విధానం సరైన నిర్ణయంకాదు.

-బి.తిలక్, ఆదిత్యనగర్, శ్రీకాకుళంజిలా

## ఉచితాల కన్నా దీర్ఘకాలిక ప్రయోజనాలే మిన్న

**నాణ్యమైన** విద్య, మెరుగైన వైద్యం ప్రజలందరికీ అందించేందుకుపాలకులు కృషిచేయాలి. దీంతో అక్షరాస్యత పెరుగుతుంది. ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ చేకూరే అవకాశం ఉంది. ఇక గ్రామాల్లో, పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించడంతో పాటు మంచిరోడ్లు వేయాలి. ప్రజలకిచ్చే ఉచితాలు స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగిస్తే ఈపథకాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగిస్తాయి. కనుక పథకాలను అమలు చేయాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చట్టాల మార్పులు న్యాయపాలనకు తోడ్పడుతాయా?

***శిక్ష అంటే న్యాయానికి ఈ కొత్త చట్టాలు ప్రాధాన్యత ఇచ్చాయని కేంద్రహోంమంత్రి అమిత్ షా చెప్పినా చట్టాలు ఆ సూత్రాన్ని ప్రతిబింబించని దాఖలాలు ఎక్కువగానే ఉన్నాయి. బాధితుడికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కొన్ని మార్పులు ఈ చట్టాలలో తేవడం హర్షణీయం. కానీ సెక్షన్ 173(3) బి.యన్.యస్.యస్ ప్రకారం మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలుశిక్ష పడే కొన్నినేరాలలో ఎఫ్ఐఆర్ నమోదు చేయబోయే ముందు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయడం(డియస్‌పి అనుమతితో) అనేది కాగ్నిజబుల్ అఫెన్స్‌ను సరైన రీతిలో అర్థం చేసుకోకపోవటమే. ఈ సవరణ కోర్టులు తప్పక కొట్టేస్తాయి. ఏవిధంగా ఈ మార్పులను న్యాయవ్యవస్థలు అన్వయిస్తాయో కాలమే నిర్ణయిస్తుంది.***



రావులపాటి సీతారాంరావు

రాజ్యాంగంతో కూడిన ప్రజాస్వామ్యంలో చట్టసభలు చట్టాలను సవరించడం, మార్చడం, తీసివేయడం నిరంతర ప్రక్రియ అని అనుకోవచ్చు. ఈ మధ్యకాలంలో మనదేశంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం నేరాల చట్టాల మీద దృష్టి మరలించి నేరన్యాయచట్టాలను కొత్తగా రూపొందించింది. కొత్త చట్టాలు జులై 1వ తారీఖు నుంచి అమలులోకి వచ్చాయి. 1825లో మెకాలే భారతీయ శిక్షాస్మృతిని మొదటిసారి రూపొందించారు. 1872లో జేమ్స్ స్టీఫెన్ భారతీయ సాక్ష్యాధార చట్టాన్ని రాశారు. మనం కొత్తగా చేసుకున్న ఈనేరన్యాయ చట్టల హేతుబద్ధత ప్రస్తుతం ప్రతిచోటా చర్చాంశంగా మారింది. పాతపేర్లు ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ క్రిమినల్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్‌యాక్టు బదులుగా భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్) భారతీయ నాగరిక సురక్ష సంహిత (బి.యన్.యస్.యస్) భారతీయ సాక్ష్య అధినియం (బి.యస్.ఎ) పేర్లతో కొత్త చట్టాలు వచ్చాయి. పేర్లు మార్చినంత మాత్రాన చట్టాలు కూడా నిజమైన మార్పులతో సవరించబడ్డాయా అన్నది చర్చనీయాంశం. ప్రజల మాట అటుంచి లాయర్లు, పోలీసులు, న్యాయవ్యవస్థలోని వారు పాత పేర్లతోనే సవరిస్తే ఏంపోయింది అని అడుగుతున్నారు. ఇంగ్లీషు పేర్లు ఎన్నో ఏళ్లనుంచి వాడుకలో ఉండటం చేత హో ఈ సెక్షన్ ఈ నేరానికి సంబంధించినదా అని తేలిగ్గా గుర్తించడానికి అవకాశం ఉండేది. అది కొన్నాళ్లపాటు కోల్పోయాం. మాట వరుసకు ఐపిసి 302అంటే హత్యకు సంబంధించిన నేరం అని సామాన్యుడికి కూడా తెలుసు. ఈకొత్త చట్టంలో సెక్షన్ 302 బదులు ఈ 99వచ్చింది. గుర్తుంచుకోవడానికి సమయం పడుతుంది. చట్టాల భాషను, పేర్లను సులభతరం చేయాలన్న ఆధునిక సిద్ధాంతాన్ని పక్కనపెట్టి ఈ కొత్త చట్టాలను రూపొందించారని కొంత మంది విమర్శించవచ్చు. కానీ కొంత లాజిక్‌ను మనం పరిగణనలోకి తీసుకోవాలి. లీగల్ భాష కావాలని జటిలం చేశారా అని సామాన్యుడికి ఆ పుస్తకాలు తిరగేసినప్పుడు సందేహం కలుగుతుంది. అలాంటి సందేహాలను పక్కన పెట్టి అన్ని విధాలా అర్థమయ్యేరీతిలోచట్టాలు కొత్తగా రూపొందించుకొనే అవకాశాన్ని చేజార్చుకున్నామా అన్నఅనుమానం ప్రస్తుతం ఈమార్పులను చూసినప్పుడు ఎవరికైనా రాకమానదు. ఈ చట్టాలను మార్చే నేపథ్యంలో నేరచట్టాలతో సంబంధం నెరిపే పోలీసులకోసం చేసిన సంస్కరణలు కూడా పరిగణనలోకి తీసుకున్నట్లయితే బాగుండేది. కొన్ని సంస్కరణల సారాంశాన్ని శిక్షాస్మృతిలో చేర్చినట్లయితే పోలీసుల బాధ్యత వృత్తిరీత్యా మరింతగా పెరిగే అవకాశం ఉండేది. అందరూ ఎక్కువగా పరిగణనలోకి తీసుకొని చర్చిస్తున్నసెక్షన్, భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 124ఏ ను అయితే తొలగించారు కానీ



దాని స్థానంలో సెక్షన్ 152ను ప్రవేశపెట్టారు. ఈ సెక్షన్ గతంలోని రాజద్రోహం (124ఏ)కంటే ఎక్కువ ప్రమాదకరమైన నిబంధనలతో కూడివున్న సెక్షన్‌గా రూపొందించబడింది. రాజద్రోహం బదులుగా దేశద్రోహం పేరు పెట్టారు. అయితేనేం దొందూదొందే అన్న తీరులోనే మార్పుచేయడం జరిగింది. శిక్షను మూడేళ్ల నుంచి ఏడేళ్లకు పెంచారు. ఈ చట్టం కిందచర్యలు తీసుకోవడానికి యధావిధిగా దేశ సమైక్యత, సమగ్రత లాంటి వాటిని ఉటంకిస్తూ ఇంతకుమునుపు మాదిరే అరెస్టులు చేయొచ్చు. పోలీసులను అనవసరంగా బలోపేతం చేస్తుంది ఈ సెక్షన్. మన శిక్షాస్మృతిలో చాలా చట్టాలు కఠినతరమైనవి, ఎక్కువకాలం శిక్షలుపడేవి ఉన్నాయి. ఇలాంటి సెక్షన్లను కొత్త చట్టంలో చేర్చాల్సిన అవసరం లేనేలేదు. దేశ సమగ్రత, దేశ సమైక్యత చట్టం తప్పక కాపాడవల్సిందే కానీ పౌరహక్కులను గురించి కూడా కొత్త చట్టాలు రూపొందించబడినప్పుడు ఆలోచన చేసినట్లయితేన్యాయ చట్టం సమతూకంలో ఉండేది. అధికార దుర్వినియోగానికి పాల్పడేవిధంగా సెక్షన్ 187కింద పోలీసు కస్టడీ రిమాండ్ కాలాన్ని 15 రోజుల నుంచి 90 రోజులు పెంచే అవకాశం ఇవ్వటం అనేక విమర్శలకు తావిస్తున్నది. ఈ సందర్భంగా జస్టిస్ మాలిమత్, మాజీ హోం సెక్రటరీ పద్మనాభయ్య వరకు ఎందరో సూచించిన పోలీసు సంస్కరణలను కొత్త చట్టాలను రూపొందించినప్పుడు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. (సెక్షన్ 113 టెర్రరిస్టు చట్టం పోలీసులకు విచ్చలవిడి అధికారాలు కల్పిస్తున్నదని విమర్శకులూ, న్యాయనిపుణులు భావిస్తున్నారు. నేర స్థలాలు, సెర్చెస్ వీడియోలు తీయడం, దేశంలో ఎక్కడి నుంచైనా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం, నేరస్థలాల్లో ఫోరెన్సిక్ బృందాలతో సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్‌కు తోడ్పడడం, మంచి మార్పులు, చేర్పులుగా గుర్తించాలి. సామాజిక శిక్షలు (జైళ్లకు పంపటం, పెనాల్టీలు విధించడం బదులుగా) చిన్ననేరాలు చేసేవారిలో పరివర్తనకు తోడ్పడుతుంది. ఎఫ్ఐఆర్ నుంచి కేసు డైరీలు, చార్జిషీట్లు, న్యాయ నిర్ణయాలు అన్నికేసులలో డిజిటలైజ్ చేయడం ఒక విధంగా నేరాల రికార్డును రికార్డు చేయడమే. నేర పరిశోధనలో ఈ రికార్డులు ఉపయోగపడతాయి. ఈ కొత్త చట్టాలను ప్రవేశపెట్టబోయే ముందు దేశంలో విస్తృత చర్చకు అవకాశం కలిగించకపోవడం దురదృష్టకరం. కొవిడ్ నేపథ్యంలో పార్లమెంటులో ఈ బిల్లుల మీదసమగ్ర చర్చజరిగిన దాఖలాలులేవు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సూచనలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. పోలీసు కస్టడీకి సంబంధించిన మార్పు చాలావిమర్శలకు దారితీసింది. శిక్ష అంటే న్యాయానికి ఈ కొత్త చట్టాలు ప్రాధాన్యత ఇచ్చాయని కేంద్రహోంమంత్రి అమిత్ షా చెప్పినా చట్టాలు ఆ సూత్రాన్ని ప్రతిబింబించని దాఖలాలు ఎక్కువగానే ఉన్నాయి. బాధితుడికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా కొన్ని మార్పులు ఈ చట్టాలలో తేవడం హర్షణీయం. కానీ సెక్షన్ 173(3) బి.యన్.యస్.యస్ ప్రకారం మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలుశిక్ష పడే కొన్నినేరాలలో ఎఫ్ఐఆర్ నమోదు చేయబోయే ముందు ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయడం(డియస్‌పి అనుమతితో)అనేది కాగ్నిజబుల్ అఫెన్స్‌ను సరైనరీతిలో అర్థం చేసుకోకపోవటమే. ఈ సవరణ కోర్టులు తప్పక కొట్టేస్తాయి. ఏవిధంగా ఈ మార్పులను న్యాయ వ్యవస్థలు అన్వయిస్తాయో కాలమే నిర్ణయిస్తుంది. ●

# విద్యారంగ సవాళ్లను ఎదుర్కోవడమెలా?

**కె. విజయగౌరి**

ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా, జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థల లక్ష్యం. గడచిన అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సంస్కరణల ప్రభావం అనేక నష్టాలకు దారి తీసింది. సరిగ్గా దేశంలో కొవిడ్ కష్టకాలంలో ఉండగా అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తీవ్రమైన విద్యాసంస్కరణలను తీసుకొచ్చారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉన్న కరోనా సమయంలో చట్టాలు, జిఓలు తీసుకురావడానికి, అమలుకు సరైన సమయం ఎన్నుకున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతనవిద్యావిధానం 'ఎన్ఇపి'-2020 పేరుతో చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వంఎన్ఇపిలో భాగంగా విద్య పునఃవ్యవస్థీకరణ ప్రాజెక్టు పేరుతో సంస్కరణలు చేపట్టామని ప్రకటించింది. కొద్ది రోజులలో ఎన్ఇపికి అనుగుణంగా జిఓలను, ఉత్తర్వులను జారీ చేసి అమలు చేయడం మొదలు పెట్టింది. 10+2 విద్య నిర్మాణ స్థానంలో 5+3+3+4 విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. పునాది దశ మూడు సంవత్సరాల ప్రీస్కూల్, ప్రాథమిక పాఠశాలలు1,2 తరగతులుగా, ప్రిపరేటరీ దశ 3-5తరగతులుగా, మధ్యదశ 6-8 తరగతులుగా, సెకెండరీ దశ9-12 తరగతులుగా విడదీసింది. ఒకటి నుండి ఐదు తరగతులుగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు వేలసంఖ్యలో 1,2 తరగతులుగా మిగిలిపోయాయి. కి.మీ దూరంలోపల హైస్కూలుకు దగ్గరలో గల ప్రాథమికపాఠశాలల్లో 3,4,5తరగతులను విలీనం చేయడం ఫలితంగా, ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మీడియంను పరిమితం చేయడం ఫలితంగా 2020-21 విద్యాసంవత్సరంలో 46 లక్షలు పైచిలుకుగల విద్యార్థులు 36లక్షలకు తగ్గిపోయారు. హై స్కూలులో ఒకే మీడియం ఆధారంగా ఉపాధ్యాయుల పోస్టులను కుదించారు. పీరియడ్ల సంఖ్య పెరిగి పనిభారం పెరిగింది. రేషనలైజేషన్ ప్రక్రియ పెద్దఎత్తున జరిగింది. ఎంత విచిత్రమంటే హైస్కూలులో 3,4,5 తరగతులను విలీనం చేశారు గనుక ఆ విద్యార్థుల బోధనకు ప్రాథమికోన్నత పాఠశాలల్లో గల స్కూలు అసిస్టెంట్లను హై స్కూలుకు తరలించారు. అంటే ఆ పాఠశాలల్లో చదువుతున్న 6,7,8 తరగతుల విద్యార్థులకు స్కూల్ అసిసెంట్లు అవసరం లేదని భావించారు. సెకండరీ గ్రేడ్‌టీచర్లే వారికి బోధన చేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. క్రమేణా యుపి పాఠశాలల్లో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల బాటపట్టారు. ప్రైమరీ పాఠశాలలను హై స్కూల్స్‌లో విలీనం చేయడం వలన విద్యార్థులు అక్కడ ఇమడలేక ప్రైవేట్ స్కూల్స్‌కు కొంతమంది, డ్రాపౌట్స్‌గా కొంతమంది మిగిలారు. మరల మరుసటి యేడాది యుపి స్కూల్స్‌కు స్కూల్ అసిస్టెంట్లు ఉండాలని ఒకే మీడియం అమలు ప్రాతిపదికన హైస్కూల్స్ నుంచి అదనపు పోస్టులుగా తేల్చి యుపి స్కూల్స్‌కి పంపించారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో గందరగోళపరిస్థితులు దాపురించాయి. 2023-24 విద్యాసంవత్సరం నాటికి 39లక్షలు ఎన్రోల్మెంట్ ఉంటుందని ప్రకటించిన రెండునెలల నుండే ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు నాలుగు లక్షలమంది తగ్గిపోయారు. మొదటి సంస్కరణ 3,4,5 తరగతుల విద్యార్థులను బలవంతంగా హైస్కూల్స్‌లో విలీనం చేయడం, రెండవ సంస్కరణ 1,2తరగతులు మాత్రమే ప్రాథమిక పాఠశాలలో మిగిలి ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారడం. మూడవ సంస్కరణ ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లను హైస్కూల్స్‌కు తరలించడం. నాల్గవ సంస్కరణ యుపి స్కూల్స్ సబ్జెక్టు టీచర్లు లేకుండా వాటిని ఎస్‌జిటిలతోబోధన చేయించడాన్ని గమనించిన తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించారు. ఐదవ సంస్కరణ 3వ తరగతి నుండే ఇంగ్లీషు మీడియం తప్పనిసరి చేయడంతో విద్యార్థులు ఏ మీడియంలో చదువుకోవాలనే ఆప్షన్ లేకపోవడంతో డ్రాపౌట్స్‌గా మారారు. ఆరవ సంస్కరణ ఉపాధ్యాయుల కొరతను నియామకాల ద్వారా కాకుండా అవసరం అయిన చోటికి నిబంధనలకు విరుద్ధంగా రేషనలైజేషన్, అడ్జెస్ట్‌మెంట్లు చేయడంతో విద్యార్థుల బోధన, పర్యవేక్షణపై తీవ్రమైన ప్రభావం చూపడంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు ఆసక్తి కొరవడింది. ఏడవ సంస్కరణ రాష్ట్ర సిలబస్‌ను కాదని, విద్యాహక్కు చట్టాన్ని నిర్లక్ష్యంచేసి దశలవారీగా సిబిఎస్ఇ సిలబస్‌ను రాష్ట్రపాఠశాలల్లో ప్రవేశపెట్టడం, విద్యార్థులను మానసికంగా సిద్ధం చేయకపోవడంతో నష్టపోతున్నారు. ఎనిమిదవ సంస్కరణ ఇంగ్లీషులో ప్రావీణ్యత అనే పేరుతో డిజిటల్, ఆన్‌లైన్, ఐ.ఎ.ఎఫ్.పి, 8వ తరగతి నుండి టాబ్‌లు పంపిణీ చేయడం, 3వ తరగతి నుండి టోఫెల్ పరీక్షలు నిర్వహించడం వంటివి అసలు చదువు కంటే వారి ఆలోచనలను పక్కదోవ పట్టించాయి. ఈ కారణంగా హైస్కూల్స్‌లో విద్యార్థులు ఉపాధ్యాయుల కంట్రోల్ లేకుండాపోయారు. పైసంస్కరణలు అన్ని నూతన జాతీయ విద్యావిధానంలో భాగంఅంటూనే 172,117జిఓలు జారీచేసి ఎన్ఇపిలో విధానాల అమలుకు కేంద్రప్రభుత్వంతో ఒప్పందం పెట్టుకుని పాఠశాల విద్యారంగానికి తీవ్రమైన నష్టాలను కలుగచేసింది. ఈసంస్కరణల అమలుతో 1నుండి 10వ తరగతి వరకు లక్షల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో పెరగవలసిన నమోదు తగ్గిపోతున్నది. తాజాగా మే 29, 2024నాటి గణాంకాలు పరిశీలిస్తే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు 11వేలపైగా అయ్యాయి. 22వేలకుపైగా బడుల్లో 50 మంది కంటే తక్కువ మంది పిల్లలు ఉన్నారు. ●

# నానాటికి పెరుగుతున్న నీటి కొరత

**దుంగ జయరామ్**

మొన్న బెంగళూరు ఇప్పుడు ఢిల్లీ నగరాలు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇంతకుముందుకూడా దేశంలోని అనేక పెద్దనగరాలు నీటి కొరతను చవిచూశాయి. 2019 సంవత్సరంలో చెన్నైలో నీటికొరత లక్షల జనాభాను ప్రభావితం చేసింది. అనేక హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపారాలను మూసివేయడానికి కారణమైంది. ప్రపంచ జనాభాలో మనదేశ జనాభా సుమారుగా పద్దెనిమిది శాతం. కాని ప్రపంచ నీటి వనరులలో కేవలం నాలుగుశాతం మాత్రమే మనదేశంలో ఉన్నాయి. దేశంలో 82కోట్ల మందికిపైగా ప్రజలు తక్కువ నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ జనాభాలో దాదాపు 60శాతం గంగా నదీపరీవాహక ప్రాంతంలో నివసిస్తున్నారు. మిగిలిన 60 కోట్ల మంది నీటి కొరతతో అల్లాడుతున్నారు. జనాభాలో అధిక భాగం వారి రోజువారీ అవసరాలకు నీటిని పొందేందుకు నమ్మకమైన స్థిరమైన మార్గాలను కలిగిలేరు. గ్రామీణ, పట్టణ ప్రాంత నీటిసరఫరాలో వరుసగా 85శాతం, 45శాతం భూగర్భజలాల మీదనే ఆధారపడుతున్నాయి. దీనికితోడు తాగునీటి కాలుష్యం భూతంలా వెంటాడుతుంది. నీతి ఆయోగ్ కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ నివేదిక 2018 ప్రకారం 70శాతం నీరు కలుషితమని, 75 శాతం ఇళ్లకు వారి ఆవరణలో తాగునీరు అందుబాటులో లేదని, 84 శాతంగ్రామీణ కుటుంబాలకు మంచినీటి కుళాయిల సౌకర్యం లేదని తెలిపింది. అసురక్షితమైన తాగునీరు దేశంలో ప్రతీయేటా సుమారు రెండులక్షల మందిని పొట్టన పెట్టుకుంటుందని నివేదించింది. 2030 సంవత్సరం నాటికి దేశ జనాభాలో 40శాతం లేదా 60కోట్ల మంది ప్రజలు తాగు నీటి ఎద్దడిని ఎదుర్కోబోతారని హెచ్చరించింది. పట్టణీకరణ, పారిశ్రామిక వ్యర్థాలు, డిటర్జెంట్స్, వ్యవసాయ రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు, ప్రాచీన సామాజిక అలవాట్లు, ప్లాస్టిక్, చెత్త మొదలైన నీటి కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇవి అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. జనాభా పెరుగుదల, వేగవంతమైన పట్టణీకరణ నీటి వనరులపై విపరీతమైన ఒత్తిడిని కలిగిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమల కోసం అధిక భూగర్భజలాల వెలికితీత జలాశయాలను తిరిగి నింపగలిగే దాని కంటే వేగంగా క్షీణిస్తుంది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు బాష్పీభవన రేటును వేగవంతం చేస్తాయి. ఇది రిజర్వాయర్లు, నీటివనరుల నుండి నీరువేగంగా క్షీణతకు దారితీస్తుంది. దేశంలో సరైన నీటినిర్వహణ వ్యవస్థలు లేవు. పైపులు, కాలువలలో లీకేజీలు విలువైన నీటిని వృధా చేస్తున్నాయి. దేశంలో వాతావరణ మార్పు నీటి వనరులపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తున్నాయి. నీటి అవసరాలకోసం అస్థిరమైన రుతుపవనాలపై ఆధారపడటం ఈ సవాలును ఇంకొంచెం పెంచుతుంది. మొత్తం వర్షపాతంలో పదిశాతం నుండి ఇరవై శాతం వర్షపాతానికి ఈశాన్య రుతుపవనాలు బాధ్యత వహిస్తున్నాయి. అయితే నైరుతి రుతుపవనాలు సుమారు ఎనభై శాతం వర్షపాతాన్ని అందిస్తాయి. అందువల్ల వర్షాకాలంలో వాతావరణ మార్పుల ప్రభావం దేశంలో వర్షపాతం తగ్గడా



నికి, నీటి కొరతకు ముఖ్యమైన కారణాలలో ఒకటి. ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలో రుతుపవనాలు చాలా చెదురుమదురుగా మారాయి. భూగర్భజలాల నిరంతర దోపిడీ కారణంగా భారతదేశంలో భూగర్భజల స్థాయి 61 శాతం తగ్గాయి. దీర్ఘకాలిక నీటి నిర్వహణ ప్రణాళిక లేకపోవడం వల్ల దేశంలోని అనేకనదులు ఎండిపోతున్నాయి. లేదా కలుషితమయ్యాయి. మురుగునీటిని పునర్వినియోగానికి శుద్ధి చేయడంలో భారతదేశం కూడా కొరవడింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పర్యావరణ అటవీ వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ నివేదించిన ప్రకారం జనాభా పెరుగుదల, పట్టణీకరణ, చెరువులు అక్రమణాల కారణంగా నీటి వనరులు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా నగరాలు, పట్టణాల నుండి శుద్ధి చేయని లేదా పాక్షికంగా శుద్ధి చేయబడిన మురుగునీటిని విడుదల చేయడం, వాటి సంబంధిత పరీవాహక ప్రాంతాలలోని పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, నిర్వహణలో సమస్యలు, ఉత్పత్తి చేయబడిన మురుగునీటి నిర్వహణకు తగిన మౌలికసదుపాయాలు లేకపోవడం వలన నీటి వనరులు కలుషితమవుతున్నాయని పేర్కొంది. అసమర్థ వ్యవసాయ పద్ధతులు, అధిక భూగర్భజలాల వెలికితీత కీలకమైన నీటివనరులను క్షీణింపచేశాయి. వాతావరణమార్పులు, క్రమరహిత వర్షపాతం పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. దేశ ప్రజల పేలవమైన నీటి నిర్వహణ, సరైన మౌలిక సదుపాయాల కొరత కూడా సంక్షోభాన్ని తీవ్రతరం చేయడంలో ముఖ్యమైన పాత్రపోషిస్తున్నాయి. ఇవే పోకడలు కొనసాగితే భవిష్యత్తులో కూడా నగరాలు నీటికొరతను ఎదుర్కోవడానికి సిద్ధంగాఉండాలి. నీటి కొరతనుపరిష్కరించేందుకు బహుముఖ విధానం అవసరం. నీటినిల్వ సామర్థ్యాన్ని పంపిణీని మెరుగుపరచడానికి, నీటిసంబంధిత విపత్తుల ప్రభావాలను తగ్గించడానికి ఆనకట్టలు, రిజర్వాయర్లు, కాలువలు వంటి నీటిమౌలిక సదుపాయాలపై దేశం పెట్టుబడి పెట్టాలి. వర్షపునీటి సంరక్షణ, వాటర్‌షెడ్ నిర్వహణవంటి సమర్థవంతమైన నీటినిర్వహణ పద్ధతులను అమలు చేయడం ద్వారా నీటి వనరులను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. నీటి శుద్ధివ్యవస్థలో పెట్టుబడులు పెట్టడం, నీటిపారుదల పద్ధతులను మెరుగుపరచడం వలన నీటి వృధాతోపాటు కాలుష్యాన్ని తగ్గించవచ్చు. డీశాలినేషన్ అనేది నీటి కొరత సమస్యను పరిష్కరించడానికి, ముఖ్యంగా తీరప్రాంతాలలో ఒకసంభావ్య అధునాతన సాంకేతికత. డీశాలినేషన్‌లో సముద్రపు నీటిని శుద్ధి చేసి దానిలోని ఉప్పును తొలగించి, దానిని తాగడానికి సరిపోయేలా చేయడం. గత దశాబ్దాలలో ఇజ్రాయెల్ ఇప్పటికీ పారిశ్రామిక గృహవినియోగంకోసం సముద్రపు నీటిని మంచి నీటిగా డీశాలినేట్ చేయడానికి ఒక క్రమబద్ధమైన పద్ధతిని అభివృద్ధి చేసింది. చెన్నై వంటి నగరాల నీటి అవసరాలను తీర్చడానికి తీరప్రాంతాల సమీపంలో డీశాలినేషన్ ప్లాంట్లను ఏర్పాటుచేయవచ్చు. ప్రజలలో నీటి సంరక్షణపై అవగాహన పెంచాలి. బాధ్యతాయుతమైన నీటివినియోగాన్ని ప్రోత్సహించడం చాలాఅవసరం. పట్టణప్రాంతాలకు సరఫరా చేయబడిన నీటిలో యాభై వ్యర్థ జలాలుగా తిరిగి వస్తున్నందున దానిని పారిశ్రామిక కార్యకలాపాలు లేదా పంట నీటిపారుదలకోసం శుద్ధిచేసి తిరిగిఉపయోగించుకునే అవకాశంఉంది. ఇది నీటి డిమాండ్‌ను కాలుష్య స్థాయిని తగ్గిస్తుంది. అదనంగా దీర్ఘకాలిక పరిష్కారాల కోసం స్థిరమైన నీటి కేటాయింపు నిర్వహణను ప్రోత్సహించే విధానాలు అవసరం. ●

# భారీ వర్షాలతో చార్‌ధామ్ యాత్ర నిలిపివేత



**డెహ్రాడూన్,జులై 7:** దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలోప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతా వరణశాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవ కాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని గర్వాల్‌ప్రాంతంలో ఆది, సోమ వారాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురు స్తాయని ఐఎండి అంచనావేసింది. దీనితో చార్‌ధామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలి జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాక పోక లపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణప్రయాగ గౌచర మధ్యలోని బద్రీనాథ్ నేషనల్‌హైవేపై ముందురోజు ప్రమా దం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయం దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా మార్గమధ్యంలో కొండచరి యలు విరిగిపడ్డాయి. దీనితో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదేరోజు రాంనగర్‌లోని ఓవంతెన కూలి పోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్రముఖ్య మంత్రి పుష్కర్‌సింగ్ ధామి అందరు కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు.

# రిసార్టులో చిక్కుకున్న వారిని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్

**థాణె,జులై 7:** మహారాష్ట్రలోని థాణెలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయాన్నే గాలులలతో కూడిన వానభీభత్సం సృష్టించింది. ఈ వర్షం ధాటికి పలుచోట్ల లోకల్ రైళ్లు తాత్కాలికంగా రద్దుకాగా కొన్ని భవనాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. థాణెలోని షాపూం ప్రాంతంలో ఒక రిసార్టును వరదనీరు చుట్టుముట్టగా అందులో చిక్కుకున్న 49మం దికిపైగా పర్యాటకులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు ఎన్డీఆర్ఎఫ్ అధికారులు వెల్లడించారు. బోట్‌లు, లైఫ్‌జాకెట్లసాయంతో వారిని కాపాడినట్లు సిబ్బంది తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ముందస్తుసన్నద్ధతలో భాగంగా ముంబయి, థాణె, పాల్ఘర్ జిల్లాల్లో పలుచోట్ల 13 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించి ఉంచినట్లు పేర్కొన్నారు. భారీ వర్షం నేపథ్యంలో కసర, టిట్వాలా స్టేషన్లమధ్య పలు లోకల్ రైళ్ల సర్వీసుల్ని రద్దు చేసినట్లు సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం 6.30 గంటల సమయంలో కురిసిన భారీ వర్షానికి అట్గావ్, థాన్సిట్ స్టేషన్ల సమీపంలో రైల్వేట్రాక్‌పైకి మట్టి చేరడం వసింద్ స్టేషన్ సమీ పంలో చెట్టుకూలి పోవడంతో నిత్య రద్దీగా ఉండే కల్యాణ్ కసర మార్గంలో రైళ్లరాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్ప డింది. ఈక్రమంలో ఆమా ర్గంలో లోకల్ రైలు సర్వీసుల్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు సెం ట్రల్‌రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు. దీనితో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు వీలైనంతగా త్వరగా ట్రాక్‌లను క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.





## నేడు అసెంబ్లీలో హేమంత్ సోరెన్ బలపరీక్ష

**రాంచి, జులై 7:**జార్ఖండ్‌ముక్తిమోర్చా నేత హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా మరోసారి పాలన పగ్గాలుచేపట్టారు. ఈ క్రమంలో సోమవారం అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహిం చనున్నారు. మంత్రిమండలి తన నిర్ణయం కూడా ప్రకటించింది. సోమవారం శాసనసభలో సీఎం సోరెన్ విశ్వాసపరీక్ష కోరనున్నారు. అయితే సభలో అధికార కూటమికి పూర్తి మె జార్టీ ఉండటంతో ప్రభుత్వం పరీక్షలో సుల వుగానే గట్టెక్కుతుంది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేలసంఖ్య 81. అధికార కూటమి లోని జెఎంఎంకు 27, కాంగ్రెస్‌కు 17, ఆర్జేడికి ఒకటి చొప్పున ఎమ్మెల్యేలున్నారు. ఇక విపక్ష బిజెపికి 30మంది ఎమ్మెల్యేలున్నారు. విశ్వాస తీర్మానం నెగ్గాలంటే 42మంది సభ్యుల మద్దతు పలకాల్సి ఉంటుంది. అయితే లోక్‌సభ ఎన్నికల తర్వాత మ్యాజిక్ మార్కు 38కితగ్గింది. కాగా జెఎంఎంకు పూర్తిమెజార్టీ ఉండటంతో సులువుగానే సోరెన్ విశ్వాసపరీక్షలో నెగ్గనున్నారు. దీని తరువాత ఆయన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన హేమంత్‌సోరెన్ గతనెల 28న బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈనెల 3న జెఎంఎం నేతృత్వంలోని కూటమి ఎమ్మె ల్యేలు సమావేశం అయి హేమంత్‌ను శాసన సభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత శుక్రవారం జార్ఖండ్ 13వ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు.అప్పటివరకూ ముఖ్య మంత్రిగా పనిచేసిన చంపైసోరెన్‌ను పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా నియమించాలని నిర్ణయించారు.

# మంజకోట్ ఆర్మీక్యాంప్‌పై ఉగ్రమూకల దాడి

**రాజౌరి(జమ్ముకాశ్మీర్), జులై 7:** జమ్ముకాశ్మీర్‌లో రాజౌరి వద్ద మంజకోట్ ఆర్మీక్యాంపు సమీపంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఒక సైనికుడు గాయపడినట్లుగాప్రాథమిక నివేదికలు స్పష్టం చేసాయి. ఇప్పటికే కుల్గాం జిల్లాలో రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. వీటిలో ఐదుగురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. ఇద్దరు సైనికులు కూడా అమరులయ్యారు. సైనికబలగాలకు ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్లు ప్రారంభం అయి రెండు రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. కుల్గాం జిల్లాలోని మోడెరగాం, ఫ్రిజలఖ్‌ప్రాంతాల్లో ఉగ్రకదలికలు ఉన్నాయన్న పక్కాసమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్లు చేపట్టాయి. మోడెర్‌గాం గ్రామంలోని ఒక ఇంట్లో ఉగ్రవాదులు నక్కినట్లు తెలుసుకున్న సిఆర్‌పిఎఫ్, ఆర్మీ జవాన్లు కాల్పులుజరిపారు. అప్రమత్తం అయిన ఉగ్రవాదులు ఎదురుదాడి చేసారు. తీవ్ర



గాయాలపాలయిన ఓ జవాను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం భద్రతా దళాలు ఆ ఇంటిని ధ్వంసంచేసాయి. ఓ ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నాయి. ఇక కుల్గాంలోని ఫ్రిజల్‌ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్ మొదలైంది. సుదీర్ఘసమయం చోటుచేసుకున్న కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఒక జవాను మరణించారు. ఘటనా స్థలంలో మరో ఇద్దరు ఉగ్రవాదులున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉంటే జమ్ముకాశ్మీర్‌లో తాజా ఉగ్రదాడులెవనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా ఉగ్రవాది సైఫుల్లా సాజిద్‌జట్ హస్తం ఉందని భద్రతా సంస్థలు తెలిపాయి. పాక్‌లోని పంజాబ్ రాష్ట్రం కసూర్‌జిల్లా షాంగమాంగ గ్రామానికి చెందిన సైఫుల్లా కరడు కట్టిన తీవ్రవాది అని ఆయనపై పదిలక్షల రివార్డు కూడా ఉందని ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. ఇస్లామాబాద్‌లోని బేస్‌క్యాంప్‌నుంచి సైఫులా తన కార్యకలాపాలు సాగిస్తుండగా భారత సంతతికి చెందిన ఆయన భార్య ఆతనితో ఉంటూ సహకరిస్తోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి గతంలోసైఫుల్లా ఉగ్రకార్యకలాపాలు సాగించేవాడు. ప్రస్తుతం లష్కరేలో కొత్తవారిని చేర్చుకుని పాక్ సరిహద్దులనుంచి భారత్‌లోకి చొరబడే టెర్రిస్టులకు సాయం అందించడంచేస్తున్నాడు. లష్కరే ఆపరేషన్ కమాండర్‌గా కూడా వ్యవహరిస్తూ ఉగ్రనిధుల సమీకరణ, సాయంలో చురుకుగాఉన్నాడు. కొన్నేళ్లుగా కశ్మీర్ లోయలో పలుఉగ్రదాడుల్లో అతనిహస్తం ఉంది.



## విదేశీ పరిశోధక నౌకలపై శ్రీలంక నిషేధం ఎత్తివేత

**కొలంబో, జులై 7:** చైనా నిఘా నౌకలపై భారత్ ఓపక్క అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నా శ్రీలంక పక్కన పెడుతోంది. విదేశీ పరిశోధక నౌకలపై నిషేధం ఎత్తివేతకు నిర్ణయించింది జపాన్‌ను సందర్శించిన శ్రీలంక విదేశాంగమంత్రి ఆలీ సబ్రీ ఆదేశ మీడియాకు ఈ సందేశం ఇచ్చారు. వివిధ దేశాలకు వేరువేరు నిబంధనలను తమ ప్రభుత్వం అనుమతించదని తెలిపారు. ఈ నేపథ్యంలో చైనా నౌకలను మాత్రమే అడ్డుకోలేమని సబ్రీ అన్నారు. ఇతర దేశాలమధ్య వివాదాలతో తమ దేశానికి సంబంధం లేదన్నారు. మారటోరియం వచ్చే ఏడాదిజనవరివరకూ ఉంటుందని ఆ తర్వాత విదేశీ పరిశోధన నౌకలను శ్రీలంక నిషేధించేదిలేదని సబ్రీ చెప్పారు.కాగా 2023 నవంబరు వరకూ చైనాకు చెందిన రెండు నిఘా నౌకలు శ్రీలంక ఓడరేవుల్లో ఉన్నాయి. దీనిపై భారత్,అమెరికాలు ఆందోళన వ్యక్తంచేసాయి. శ్రీలంక నౌకాశ్రయాలవద్ద అలాంటి నైకలను అనుమతించవద్దని కోరాయి. దీనితో ఈఏడాది జనవరిలో విదేశీపరిశోధన నౌకల ప్రవేశాన్ని శ్రీలంక నిషేధించింది. అయితే ఒక చైనా నౌక మినహాయింపునిచ్చింది. మరోవైపు వచ్చే ఏడాది నుంచి విదేశీ రీసెర్చి షిప్స్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీలంక నిర్ణయించింది.

# వయోజనుల కోసం స్పెయిన్ ప్రత్యేకయాప్

## పిల్లలకు అశ్లీలకంటెంట్ దూరంచేసే లక్ష్యం

**మ్యాడ్రిడ్, జులై 7:** స్పెయిన్‌లో అశ్లీల చిత్రా వీక్షణ అధికమైనట్లు డేల్ ఉనా వుల్టా అనే స్వచ్ఛంద సంస్థ గుర్తించింది. ఈఅంశాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చింది. వీక్షించేవారిలో అత్యధికంగా మైనర్లే ఉన్నారని ఆందోళన వ్యక్తంచేసింది. ప్రధాని పెడ్రో శాంచెజ్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. 15 ఏళ్లకంటే తక్కువ వయసు వారిలో సగం మంది అశ్లీల చిత్రాలను వీక్షిస్తున్నట్లు తేలిందని తెలిపారు. దీన్ని అడ్డుకునేందుకు కొత్త ఆలోచనతో ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఒక యాప్‌ను కూడా తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్‌ను కార్టెరా డిజిటల్ బీటా అనేపేరుతో తెస్తున్నారు. స్థానికంగా ఈ యాప్‌ను పజాపోర్టే అని చెపుతున్నారు. అంతేకాకుండా స్పెయిన్‌దేశస్తులు దీన్ని పోర్న్‌పాస్‌పోర్టు అని పేర్కొంటున్నారు. ఇది ఒకమొబైల్ వ్యాలెట్‌గా పనిచేస్తుంది. దీన్ని ప్రభుత్వం జారీచేసే ఐదు గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకదానికిఅనుసంధానించాలి. వయసు ధృవీకరణ తర్వాత 18 ఏళ్లకంటే తక్కువ ఉన్నవారికి యాక్సెసల్ ఉండదు. నిర్ణీత వయసు దాటిన వారికి నెలకు 30 క్రెడిట్లు అందచేస్తారు. ఒక్కో క్రెడిట్‌కు ఒక క్యూఆర్‌కోడ్ జనరేట్ అవుతుంది. వాటిద్వారా లశ్లీల చిత్రాల వెబ్‌సైట్‌కు యాక్సెస్ లభిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడల్ట్ కంటెంట్ వెబ్‌సైట్లు కచ్చితంగా యూజర్లవయసును ధృవీకరించుకోవాలి. అందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను మాధ్యమంగా వినియోగించాలి. అయితే ఇది ఐచ్ఛికమే. కావాలంటే వెబ్‌సైట్లు ఇతర మార్గాలద్వారాకూడా వయసును నిర్ధారించుకోవచ్చు. మైనర్‌కాదని ధృవీకరించడం మాత్రం తప్పనిసరి. దీన్ని కచ్చితంగా అమలుచేసే బాధ్యతను ప్రభుత్వం నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌కు అప్పగించింది. సోషల్ మీడియా సైట్లకు కూడా వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ విధానంతోప్రభుత్వమే అశ్లీల చిత్రాల వీక్షణకు అనుమతిన్చినట్లు అవుతుందని దుయ్యబడుతున్నాయి. స్పెయిన్‌ప్రభుత్వం మాత్రంమైనర్లను రక్షించేందుకు ఇంతకంటే మెరుగైన మార్గం లేదని సమర్థించుకుంది. మరోవైపు తప్పుదోవ పట్టించే సమాచారం నుంచి పిల్లలను దూరంగా



ఉంచాలన్న ఐరోపా సమాఖ్య నిర్ణయానికి అనుగుణంగానే తాము ఈ కొత్తపద్ధతిని తెస్తున్నట్లు చెపుతోంది. భవిష్యత్తులో ఈవ్యవస్థను ఇతర సభ్యదేశాలు సైతం అమలుచేసే అవకాశం ఉందని తెలిపింది.



## ఓటర్ల పోలింగ్ హాలిడేవల్లే మాకు సీట్లు తగ్గాయ్..

### మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలు

**ముంబయి, జులై 7:** సార్వత్రిక ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి సీట్లు తగ్గడంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. కూటమి ఆధ్వర్యంలోజరిగిన ర్యాలీలో సీఎం ఏక్‌నాథ్‌షిండే మాట్లాడారు లోక్‌సభ పోలింగ్‌రోజు మహారాష్ట్రలో మా కూటమి అనుకూలంగా ఓటువేసే సాంప్రదాయ ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు రాకుండా హాలిడే తీసుకున్నారు. అందుకే మహారాష్ట్రలో మహాయుతి కూటమికి సీట్లు తగ్గాయి. దేశంలో కూడా ఇలాంటిపరిస్థితే ఉండటం వల్ల ఎన్డీయే కూటమి 400 సీట్ల మార్క్‌ను దాటలేక పోయింది. ఇలా జరగకపోతే ఎన్డీయేకు 400 సీట్లు సులువుగా దక్కేవని అన్నారు. ఈనష్టం మా కూటమిని భవిష్యత్తులో మరింత వ్యూహాత్మకంగా ఉండాలన్న అవసరాన్ని గుర్తుచేసిందని, పోలింగ్‌లో 60శాతంఓటర్లు పాల్గొని ఉంటే మేం కచ్చితంగా 40సీట్లు గెలిచేవాళ్లమని, లోక్‌సభ ఎన్నికల అనుభవాన్ని సమీక్షించుకుంటున్నామని అన్నారు. అదే ర్యాలీలోపాల్గొన్న డిప్యూటి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కూడా మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలను సమర్థించారు. అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూటమి వ్యాప్తిచేసిన అసత్యప్రచారాన్ని తమ కూటమినేతలు పట్టించుకోలేదని అన్నారు. దానివల్లకూడా తమకు సీట్లు తగ్గాయని అన్నారు. మొత్తం 48 సీట్లలో ప్రతిపక్ష ఎంవిఎకు 30 సీట్లు వచ్చాయి. ఇక మహాయుతిలోని బిజెపికి తొమ్మిది, షిండే శివసేనకు ఏడుసీట్లు మాత్రమే సాధించగా ఎన్సీపీ ఖాతాకూడా తెరవలేదు.

# పార్టీఆఫీసు ఆవరణలో ఖననంచేయడాన్ని తిరస్కరించిన హైకోర్టు

**చెన్నై,జులై 7:** బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి హత్యచేసిన సంగతి తెలిసిందే. ఓవైపు దర్యాప్తు వేగం అయిన సందర్భంగా ఆయన భార్య కె.పోర్కొడి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. తన భర్త ఆర్మ్‌స్ట్రాంగ్ భౌతిక కాయాన్ని పార్టీ కార్యాలయం ఆవరణలోనే ఖననంచేయాలని పిటిషన్ వేసారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. పార్టీ ఆఫీసు నివాసిత ప్రాంతంలో ఉన్నందున పిటిషనర్ అభ్యర్థనను ఆమోదించలేమని జస్టిస్ విభవాని సుబ్బరాయన్ అన్నారు. ప్రత్యామ్నాయంగా మరేదైనా లొకేషన్ అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. దీనిపై పిటిషనర్ స్పందిస్తూ తిరువళ్లూరుప్రాంతాన్ని సూచించారు. పొత్తూరు పంచాయితీలోని ఒకప్రైవేటు భూమిలో ఖననం చేయడానికి కోర్టు అనుమతించింది. ఒక స్మారకాన్ని కూడా నిర్మించాలనుకుంటున్నట్లు ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబం చెప్పడంతో తొలుత అంత్యక్రియలు ఎలాంటి అలజడులు లేకుండా పూర్తి చేయాలని ఆ తర్వాత స్మారకం విషయంలో రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించాలని జస్టిస్ సూచించారు. 47 ఏళ్ల ఆర్మ్‌స్ట్రాంగ్‌ను గత శుక్రవారం సాయంత్రం వేళ పెరంబూరులోని ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత పాశవికంగా నరికి చంపారు. ఈ హత్య తీవ్రసంచలనం సృష్టించడంతో రాష్ట్రప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టింది. ఎనిమిది మంది అనుమానితులను పోలీసులు ఇంతవరకూ అరెస్టు చేసారు. ఈ హత్య వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని పోలీస్ ఉన్నతాధికారులు చెపుతున్నారు. కాగా ఈ హత్యపై దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పార్టీ జాతీయ సమన్వయకర్త ఆకాశ్‌ఆనంద్‌తోకలిసి చెన్నైకు చేరుకున్న ఆమె నేరుగా ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్మ్‌స్ట్రాంగ్ భార్య పోర్కొడిని దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఆకుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అలాగే ఈ హత్యకేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగించాలని తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కోరారు. తమిళనాడులో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనడానికి ఆర్మ్‌స్ట్రాంగ్ హత్యే ఒక నిదర్శని అని స్టాలిన్ సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.




## తాగిడ్రైవ్‌చేసి దంపతులను ఢీకొన్న శివసేన నేత కుమారుడు

**ముంబై, జులై 7:** మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం శివసేననేత కుమారుడు మద్యం సేవించి బిఎం డబ్ల్యు కారుడ్రైవ్‌చేసాడు. స్కూటర్‌పై వెళుతున్న భార్యభర్తలను ఢీకొట్టాడు. ఈప్రమాదంలో మహిళ మృతిచెందగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. కేసునమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న శివసేన నేత కుమారుడికోసం వెతుకుతున్నారు. పాల్ఘడ్ జిల్లాకు చెందిన శివసేన డిప్యూటీ నేత రాజేష్‌షా కుమారుడయిన 24 ఏళ్ల మిహిర్‌షా రాత్రి జుహులోని ఒక బార్‌లో మద్యం సేవించాడు. ఆదివారం తెల్లవారు జామున ఇంటికి తిరిగి వెళుతుండగా లాంగ్‌డ్రైవింగ్‌కు వెళ్దామని డ్రైవర్‌తో అన్నాడు. కాగా వర్లీ ప్రాంతానికి చేరగా కారు తానుడ్రైవ్ చేస్తానని మిహిర్‌షా పట్టుబట్టాడు. బిఎం డబ్ల్యును వేగంగా నడిపిన ఆతడు స్కూటర్‌పై వళుతున్న చేపలు అమ్ముకునే భార్యాభర్తలను ఢీకొట్టాడు. వర్లీలోనిక ఓలివాడప్రాంతానికిచ ఎందిన కావేరి



కారుకిందనలిగి మరణించగా ఆమెభర్తప్రదిక్ తీవ్రంగా గాయపడ్డాడు. మరోవైపు ఈప్రమాదం తర్వాత శివసేన నేత కుమారుడు షా అక్కడినుంచి పారిపోయాడు. కారు నంబరు ప్లేట్లను తొలగించారు. కారువెనుక అద్దంపై ఉన్న శివసేన స్టిక్కర్‌ను చించివేసారు. అయితే ఈప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ఱు పరిశీలించారు. శివసేన కుమారుడు కారుడ్రైవర్‌పై కేసునమోదు చేసారు. ఫోన్ స్విచ్ఛాఫ్‌చేసి పరారీలో ఉన్న మిహిర్‌షా కోసం పోలీసులు వెతుకుతున్నారు.

## కెంటకీ బర్త్‌డేపార్టీలో కాల్పులు
### నలుగురు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**వాషింగ్టన్, జులై 7:** అమెరికాలోని కెంటకీలో ఒక ఇంట్లోజరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులుచని పోగా ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫ్లోరెన్స్ పోలీసుశాఖ వివరాల ప్రకారం నలుగురు వ్యక్తులు స్పాట్‌లోనే చనిపోయి పడి ఉన్నారని మరో ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, ప్రస్తుతం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. పోలీసులు తెల్లవారు జామున మూడు గంటలకు ఆప్రాంతానికి చేరుకున్న సమయానికి కూడా ఆ ఇంట్లో కాల్పుల శబ్దం వచ్చిందని పోలీస్ చీఫ్ జెఫ్ మాల్లేరి తెలిపారు. ఆసమయంలో అక్కడ ఒక బర్త్‌డే పూల్ పార్టీ జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు. పోలీసుల రాకను గుర్తించిన ఒక అనుమానితుడు అక్కడినుంచి తన వాహనంలో పరారయిపోయాడని ఆయన అన్నారు. అయితే నిందితుడు అక్కడినుంచి వేగంగా దూసుకుపోయి ఒక గుంతలో పడ్డాడని తెలిపారు. నిందితుడికి కూడా ఒక బుల్లెట్ గాయం ఉందని వివరించారు. ఆతడిని కూడా సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ చనిపోయాడని తెలిపారు. ఒక లైంగికనేరానికిగాను గతంలో శిక్షను కూడా అనుభవించినట్లు పోలీసులు తెలిపారు. పార్టీకి వచ్చిన ఇతరులంతా ఆతడి గురించిన వివరాలను పోలీసులకు తెలపడంతో మొ త్తం ఆరాతీస్తే పాతనేరస్తుడని తేలింది. నింది తుడు ఒక్కడే కాల్పులకు తెగబడ్డాడని, ఇకపై ఆప్రాంతంలో ఎలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఉండవని తెలిపారు.





## ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల జోరు
### రెండోరౌండ్‌లోనూ విపక్ష కూటమి హవా

**పారిస్, జులై 7:** ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల్లో కీలక దశకు చేరుకున్నాయి. పార్లమెంటులో దిగువసభ అయిన నేషనల్ అసెంబ్లీలోని 577 స్థానాలకుగాను 501 చోట్ల ముందురోజు రెండో రౌండ్‌లోభాగంగా పోలింగ్ జరిగింది. తొలి రౌండ్‌లో 76స్థానాలకు జరిగిన పోలింగ్‌లో విపక్ష నేషనల్ ర్యాలీ, దాని మిత్రపక్షాలు ఆధి క్యంచూపించాయి. పోలైన 68శాతం ఓట్లలో అతివాద నేషనల్‌ర్యాలీ కూటమి ఏకంగా 33.14 శాతం ఓట్లతో విజయం సాధించింది. మరో విపక్షకూటమి న్యూపాపులర్ ఫ్రంట్ 27.99 శాతం ఓట్లతో రెండోస్థానంలో నిలి చింది. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ సారథ్యంలోని మితవాద సెంట్రిస్ట్ ఎన్‌సింబల్ కూటమి కేవలం 20.04 శాతం ఓట్లతో మూడో స్థానానికి పరిమితం అయింది. జూన్‌లో జరిగిన యూరోపియన్ యూనియన్ ఎన్నికల్లోమెరీన్ లీ పెన్‌కు చెందిన నేషనల్ ర్యాలీపార్టీ విజయం సాధించిన క్రమంలో విపక్షాలు పుంజుకుంటున్న సంకేతాలు వెలువడ్డాయి. దాంతో మేక్రాన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. రెండోరౌండ్‌లో కూడా నేషనల్ ర్యాలీ కూటమి హవవాయే కనిపించింది. అదే జరిగితే 289కి పైగా స్థానాలతో ఆ కూటమి పూర్తిమెజార్టీ సాధించగలదు. రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఈ ఘనత సాధించిన తొలి అతివాద కూటమిగా నేషనల్ ర్యాలీ అవుతుంది.

## జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, జులై 7:** పూరిజగన్నాథ రథయాత్ర సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగిన రథయాత్రలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పాల్గొన్నారు. అంతకుముందు మమతా బనర్జీ రథంముందు జగన్నాథుడు, బలభద్ర, సుభద్రలకు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ మందిరం ఎదురుగా ఏర్పాటుచేసిన ఈ రథయాత్రలో రథంతాళ్లను లాగి మమతా బెనర్జీ లాంఛనంగా రథయాత్రను ప్రారంభించారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఇస్కాన్ మందిరం పరిసరాలన్నీ జైబోలో జగన్నాథ్‌కీ జై అంటూ నినాదాలు మారుమోగాయి., మమతా బెనర్జీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ జగన్నాథుడు అన్ని వర్గాలకు ఆరాధ్యుడని ఆయన్ను ఆరాధించిన భక్తులకు అంతా మంచే జరుగుతుందని పేర్కొన్నారు. తాను ప్రతి ఏటా క్రమం తప్పకుండా జగన్నాథ యాత్రకు హాజరవుతున్నానని అన్నారు. హుగ్లీ జిల్లాలోని మహేష్‌లో ప్రతి ఏటా జరిగే జగన్నాథ రథయాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగిందని అన్నారు. పూరి జగన్నాథ మందిరాన్ని పోలినట్లే కొత్తగా జగన్నాథ మందిరం నిర్మించారని, సముద్ర తీర దిఘా పట్టణంలో ఈ మందిరం కొద్దిరోజుల్లోనే పూర్తి కావస్తోందని అన్నారు. దుర్గాపూజ అనంతరం ఈమందిరాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాదినుంచి దిఘా మందిరం వద్దనుంచే జగన్నాథ రథయాత్ర జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఇస్కాన్ మందిరం నుంచి ప్రారంభం అయిన రథయాత్ర కోల్‌కత్తా నగరం మధ్యలో ఉన్న మైదానానికి చేరుతుంది. భక్తులదర్శనార్థం ఉంచుతారు. ఎనిమిదిరోజుల తర్వాత మళ్లీ ఇస్కాన్ మందిరానికి చేరుతుంది.




జెండా ఆవిష్కరణ అనంతరం కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

## వాడవాడలా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు

**విజయవాడ, జూలై 7, ప్రభాతవార్త:** ఎంఆర్‌పిఎస్ 30 ఏళ్ళ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో వాడవాడలా ఆదివారం వేడుకగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ మందా కృష్ణ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయవాడలో జెండా ఆవిష్కరణ చేసిన ఎంఆర్‌పిఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పేరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ళ సుదీర్ఘ కాలంలో ఎస్ రిజర్వేషన్ల వర్గీకరణప్రధాన లక్ష్యంగా పోరాటం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ మరోవైపు సమాజశ్రేయస్సుకోసం పలుపోరాటాలను జరిపిందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్‌బియ్యంపెంపు, వృద్ధులు, వితంతువుల, దివ్యాంగుల ఫించన్లు పెంపు ఎంఆర్‌పిఎస్ పోరాటం వల్లే జరిగాయన్నారు. ఒకప్పుడు కులం పేరుకూడా చెప్పుకోలేని స్థాయినుండి మేము గర్వంగా చెప్పుకునేలా మందాకృష్ణమాదిగ ఉద్యమాన్ని నడిపారని ప్రశంసించారు. జెండా ఆవిష్కరణ అనంతరం కేకు కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ నేతలు కె మల్లేశ్వరరావు, ఎం రాంబాబు, వి సురేష్, పి ప్రభుకుమార్, గోపి, శౌరి, డా వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.




## డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామనడం హర్షణీయం

### కోనసీమ ఆహారనిధి అధ్యక్షుడు సతీష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూలై 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్న క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లను కూడా ఏర్పాటు చేసి వాటికి ప్రాచుర్యం కల్పిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొనడం పట్ల కోనసీమ ఆహారనిధి వ్యవస్థాపక అధ్యక్షులు వీరంశెట్టి సతీష్ హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ఇరుసుమండలో ఆదివారం కోనసీమ ఆహారనిధి బృందం కృతజ్ఞతా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో డొక్కా సీతమ్మ ఐదవ తరం వారసుడు డొక్కా భీమశంకర కామేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 2018లో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో 'మీరు మేము కలుద్దాం.. అన్నార్తుల ఆకలి తీరుద్దాం ' అనే నినాదం తో కోనసీమ ఆహార నిధి ఏర్పాటు చేశామన్నారు. మే నెలలో జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేనాని పవన్ కళ్యాణ్ కోనసీమ, కాకినాడ పర్యటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు. ఈ ఏర్పాట్లు కార్యరూపం దాల్చుతుండటంతో సీతమ్మ ఐదవ తరం వారసుడు డొక్కా భీమ శంకర కామేశ్వరరావు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా లంకల గన్నవరంలో ఉన్న డొక్కా సీతమ్మ ఇంటిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆమెపై ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తీసి సినీ మాధ్యమాల్లో బహుళ ప్రచారం కల్పించాలని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌ను కోనసీమ ఆహారనిధి బృందం పత్రికా ముఖంగా కోరింది. తొలుత లంకల గన్నవరంలోని సీతమ్మ ఇంటిని ఆహార నిధి బృందం సందర్శించి అనంతరం పి.గన్నవరంలోని డొక్కా సీతమ్మ వారధి వద్ద ఉన్న సీతమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండలంలోని ఇరుసుమండలో పేదలకు అన్న వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆహారనిధి సభ్యులు గట్టెం వీరు, బండారు సురేష్, పొలిశెట్టి పవన్ మహేష్, రంకిరెడ్డి పండు, బ్రహ్మాజీ, శ్రీనివాస్, చీకట్ల కిరణ్, ఆర్‌కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభతో దుర్గమ్మ ఆలయం

### భక్తిశ్రద్ధలతో ఆషాడమాసం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 7, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు ఆషాడం సారెను సమర్పించడానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా దుర్గమ్మ ఆలయ మంతా ఆధ్యాత్మిక శోభలీనింది. విజయవాడ నుండి రామారావు బృందం, జి రమణి బృందం, కె దుర్గాభవాని


అన్నదానం కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఇఓ కెఎస్‌రామారావు

బృందం, వాగు సెంటర్‌నుండి బి రంగమ్మ బృందం, జమ్మిదొడ్డి నుండి ఘనాచారుల సంఘం, మరియు వందమంది వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి బృందాల్లో మొత్తం 1826 మంది భక్తులు పాల్గొని దుర్గమ్మకు సారెను వేదోక్తంగా తీసుకొచ్చారు. కనకదుర్గా నగర్ నుండి ఊరేగింపుగా వారంతా సారెను మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ దుర్గమ్మ ఆలయానికి తీసుకురాగా అక్కడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయమర్యాదలతో స్వాగతంపలికారు. అనంతరం వారు అమ్మవారి దర్శనం చేసుకుని తదుపరి మహామండపం 6వఅంతస్థుకు చేరుకుని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆశీర్వచనమందించారు. దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మహామండపం లోని 6వ అంతస్థులోని శ్రీ దుర్గమ్మ కు సారెను సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు వేదాశీర్వచనాలందించారు.

**శ్రీలలిత, విష్ణు సహస్రనామ స్తోత్ర వైభవం పంపిణీ:** దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు శ్రీ లలితా సహస్ర నామము, శ్రీ విష్ణుసహస్ర నామ వైభవాన్ని వివరిస్తూ పురాణపండ శ్రీనివాస్ రచించిన శ్రీ లలిత విష్ణు సహస్ర నామ స్తోత్ర వైభవం పుస్తక ప్రసాదాన్ని ఇఓ కెఎస్ రామారావు ఆదివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ దుర్గమ్మ భక్తులు ఈ పుస్తక ప్రసాదాన్ని నిత్యం పఠించి శ్రీ స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

**లోకరక్షణకు సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన నిర్వహించారు. పూజలనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**అన్నదానం పరిశీలించిన ఇఓ:** దుర్గమ్మ భక్తులకు రాత్రి వేళ అందజేస్తున్న అన్న ప్రసాదాన్ని ఇఓ పరిశీలించారు. భక్తులతో ముచ్చటించారు.

**దుర్గమ్మకు కూచిపూడి నృత్యార్చన:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా కళా వేదికపై విశాఖపట్నంకు చెందిన శ్రీ వరసిద్ధి వినాయక కూచిపూడి కళాశాలకు చెందిన నాట్యాచార్యులు జి కనకమహాలక్ష్మి నేతృత్వంలో మూషికవాహన, కాలభైరవాష్టకం, నారాయణ అచ్యుత, కొండలలో నెలకొన్న, అయిగిరినందిని, అష్టలక్ష్మి, బ్రహ్మాంజలి, మహాగణపతిం, శివాష్టకం, జతిశ్వరం, శ్రీమన్నారాయణ, జయము జయము, వినాయక కేత్వం, శివస్తుతి, అంబాష్టకం, మంగళహారతులుకు అపూర్వ నృత్యరీతులను పలికిస్తూ భక్తుల మన్ననలందుకున్నారు.

# జనసేన అధ్యక్షుడితో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా' భేటీ

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'కూటమి' శ్రేణుల మధ్య సమన్వయం

### అవసరమైన కార్యాచరణ రూపకల్పనకు ఇరు నేతల నిర్ణయం

**అమరావతి,జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. పవన్ ఆహ్వానం మేరకు శనివారం పొద్దుపోయాక పవన్ నివాసంలో ఆయన్నికలిశారు. సుమారు గంటన్నరసేపు ఆత్మీయ సమావేశం సాగింది. రాష్ట్రంలో జనసేన, తెలుగుదేశం పార్టీశ్రేణుల మధ్య సమన్వయం ద్వారా రాష్ట్రానికి అత్యంత ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలని ఇరు పార్టీ నేతలు నిర్ణయానికి వచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీ శ్రేణుల్లో ఎక్కడా పొరపొచ్చాలు లేకుండా నేతలు వ్యవహరించాలని నిర్ణ



యించారు. రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలన అంత మొందించాలని కూటమికి ఇచ్చిన ఆదరణను మరింత పెంపొందించుకుని నిలబెట్టుకునేలా క్షేత్రస్థాయిలోవ్యవహరించాల్సిన అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లక్ష్యం వల్లనే మోడీ ఆశీస్సులతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. జనసైనికులు క్షేత్రస్థాయిలో చూపించిన ఉత్సాహం, తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమష్టి కృషి, భారతీయ జనతాపార్టీ అభిమానుల ఆదరణ సమష్టిగా రాష్ట్ర ఓటర్ల తీర్పులో ప్రతిబింబించిందని పవన్ పేర్కొన్నారు. భారీ విజయాన్ని కట్టబెట్టిన ప్రజల తీర్పునకు అనుగుణంగా కనీసం దశాబ్దం పాటు ఈ మైత్రి కొనసాగేలా క్షేత్రస్థాయిలో చర్యలు ఉండాలని ఇరువురు నేతలు ఆకాంక్షించారు. దీనికి అనుగుణమైన కార్యాచరణను నిరంతరం తమ పర్యవేక్షణలో అనుసరించేలా చూడాలని నిర్ణయించారు.

ఎక్కడైనా అభిప్రాయ బేధాలు తలెత్తుతాయన్న సూచనలు కన్పించిన వెంటనే వాటిని సరిదిద్దే విధంగా మార్గదర్శకాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన ఇవ్వటం ద్వారా గత పాలనలో జరిగిన అరాచకాన్ని ప్రజలు మరింత అవగతం చేసుకునేలా వ్యవహరించాలని నేతలు నిర్ణయించారు.

## హద్దులు దాటితే చర్యలు

### 'జనసేన' కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ ప్రకటన

**అమరావతి, జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధి క్షీణదశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్థమై ఉన్న స్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా పగ్గాలు చేపట్టిన ఎన్డీయే, ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్నుదన్నుగా నిలబడాలని, జనసేన కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ హెడ్ వేములపాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడవద్దని పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ దిశానిర్దేశం చేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్న తరుణంలో పార్టీ నియమ, నిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీలోని ఎవరు మాట్లాడినా, అధికారుల పనితీరును బలహీనపరిచే విధంగా లేదా ఆధారాలు లేని ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా పార్టీ అధినేత ఆదేశించారని తెలిపారు. ప్రొటోకాల్ ఉల్లంఘించి అధికారిక సమావేశాల్లో పార్టీ నాయకులుగానీ, కార్యకర్తలు గానీ పాల్గొనటం నిబంధనలను ఉల్లంఘించటమే అవుతుందన్నారు. అలాంటివారిపై కూడా చర్యలు తప్పవన్నారు.

తొలుత షోకాజ్ నోటీసు జారీ అవుతుం దని, నోటీసుకు సంతృప్తికరమైన సమాధానం రాని పక్షంలో కఠినమైన చర్యలు తప్పవన్నారు. అందువల్ల పార్టీలోని ప్రతి ఒక్కరూ పార్టీ ప్రతిష్టను ముందుకు తీసుకెళ్లే విధంగా ముందుకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## సిమెంట్ పరిశ్రమలో ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి

**అమరావతి, జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జగ్గయ్యపేట మండలం బూదవాడలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆదివారం బాయిలర్ పేలి ఒకరు మృతిచెందటంపై మంత్రి కొల్లు రవీంద్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయాలతోచికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. గాయపడినవారిలో నలుగురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని, వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని,



కంపెనీ నుంచి కూడా పరిహారం ఇప్పిస్తామని మంత్రి రవీంద్ర తెలిపారు.

## రాజకీయ నేతలపై గౌరవం పెరిగింది: దివ్యాంగ విద్యార్థులు


భరద్వాజ్ నాయుడు, గడ రేష్మిత, కారుమూరి గోకుల్ సాయి, నాగళ్ల వెంకట స్నేహిత, పృథ్వీ సత్యదేవ్, రఘునాథ్‌రెడ్డి, తేజిత చౌదరి

**అమరావతి, జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారమిచ్చింది ప్రజలకుసేవ చేయటానికి గానీ లేనిపోని బంధనాలు సృష్టించి ఇబ్బందుల్లో నెట్టటానికి కాదని నిరూపించారు మంత్రి నారా లోకేష్ . అధికారయంత్రాంగాన్ని పరుగులు తీయించి, ఇక తమ భవిష్యత్ ముగిసిపోయిందనుకున్న 25 మంది ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. దివ్యాంగ విద్యార్థులకు ఎదురైన సున్నితమైన ఒక సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే వేగవంతంగా సమయస్ఫూర్తితో స్పందించి వారి జావితాల్లో వెలుగులు నింపారు. ఈసందర్భంగా సీట్లు సాధించిన పలువురు విద్యార్థులు వెంటనే స్పందించారు. వారి మాటల్లోనే.

**మెసేజ్ పెట్టిన అర్ధగంటలోనే స్పందించారు: పృథ్వీ సత్యదేవ్,విజయవాడ**
ఐఐటి, మద్రాసు అధికా రులు సీటు తిరస్కరించాక, ఏం చేయాలో పాలు పోలేదు. వెంటనే లోకేష్ అన్నకు వాట్సాప్ మెసేజ్ పెడితే అరగంటలో స్పందించారు. మా సమస్య పరిష్కారం అయ్యేవరకు పేషి అధికారులు నిరంతరం ఫాలో అప్ చేస్తూనే ఉన్నారు. ఇక సీటుపై ఆశలు వదులుకున్న సమయంలో లోకేష్ సార్ భగవంతుడిలా అండగా నిలిచారు. ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

**మాలో కొండంత ఆత్మవిశ్వాసం, ధైర్యం నింపారు: తేజిత చౌదరి, తిరుపతి**
లోకేష్ అన్న చేసిన సాయం మాలాంటి వారిలో కొం డంత ఆత్మవిశ్వాసం, ధైర్యా న్ని నింపింది. ఇందుకు ముందుగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుం టున్నాం. సార్ చేసిన సాయంతో నా లక్ష్యాన్ని సాధించేందుకు మార్గం దొరికింది. సమస్య చెప్పగానే వెంటనే స్పందించి, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకున్నారు. సార్ చేసిన సాయానికి ఎలా థ్యాంక్స్ చెప్పాలో నాకు అర్థం కావటం లేదు.

**మా భవిష్యత్‌కు బాటలు వేశారు: రఘునాథరెడ్డి, కడప:** కౌన్సె లింగ్ అధి కారులు కొర్రీ వేశాక ఇక మా భవిష్యత్ ముగి సిందని భావించాం. లోకేష్ అన్న దృష్టికి తీసు కెళ్లి నపుడు నేను న్నాను. అధైర్యప డొద్దు, సమస్య పరిష్కరిస్తానని భరోసా నిచ్చారు. నిరంతరం అధికారులతో మాట్లాడి జీవి విడుదల చేసి మా భవిష్యత్‌ను కాపాడారు. ప్రస్తుతం నాకు ఎన్ఐటి, కాలికట్‌లో సీటు వచ్చింది. ఈ ఆనందంలో నాకు నోట మాట రావటం లేదు.

**రాజకీయ నేతలపై గౌరవం పెరిగింది: స్నేహిత, నెల్లూరు:** మంత్రిగా లోకేష్ అన్న పనివిధానం చూశాక రాజకీయ నేతలపై నాకు గౌరవం పెరిగింది. మాటల్లో చెప్పలేని సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే.. లోకేష్ అన్న నా జీవితంలో వెలుగులు నింపారు. నాలాంటి ఎందరికో అండగా నిలిచారు. జీవో ఇచ్చారని చెప్పగానే, నా ఉన్నత చదువులకు ఇక ఢోకా లేదని నమ్మకం కలిగింది. కౌన్సె లింగ్‌లో నేను సెలక్ట్ అయిపోయాను. బిటెక్ తర్వాత ఎంటెక్ చేస్తాను. ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ వైపు వెళదామనుకుంటున్నాను. మంచి పేరున్న కంపెనీలో జాబ్ కొట్టటమే నా లక్ష్యం.

**లోకేష్ అన్న చొరవచూపకపోతే మా జీవితం ప్రశ్నార్థకం అయ్యేది: జ్యోతి, అనంతపురం**
సార్ సాయం చేయకపోతే మా భవిష్యతన ప్రశ్నార్ధ కమ య్యేది. లోకేష్ అన్న ఇంత తర్వాగా స్పందించి జీవో విడుదల చేస్తారని ఊహించలేకపోయం. నా చదువుద్వారా సమా జానికి ఎంతోకొంత సేవ చేయాలన్నదే లక్ష్యం.

**మా భవిష్యత్ కాపాడారు: పి.నిస్మిత, నెల్లూరు**
సీటు రాదని ఆశ వదిలేసిన సమయంలో మంత్రి లోకేష్‌సార్ జీఓ విడుదల చేసి మా భవిష్యత్‌ను కాపాడారు. ఉన్నతాధి. కారులతో మాట్లాడి వెంటనే మా సమస్య పరిష్కరించారు. బిటెక్ తర్వాత ఉన్నత చదువులకు వెళతా. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది నా లక్ష్యం.

**దేవుడివలా ఆదుకున్నారు: మోక్షశ్రీ, అనంతపురం**
ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఉన్నత చదువుకు అవకాశం రాదేమోనని డిసైడ్ అయిపోయాం. నారా లోకేష్ అన్నదేవుడిలా మమల్ని ఆదుకున్నారు. పై చదువులకు దారి చూపించారు. బాగా చదువుకుని నా కుటుంబానికి, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తాను.

**జీవితాంతం రుణపడి ఉంటాం: రాణి, కాకినాడ**
లోకేష్ అన్న చేసిన సాయానికి జీవితాంతం రుణపడి ఉంటాను. మొదట మేం హోప్స్ వదిలేశాం. అన్న చొరవ చూపటం వల్ల సమస్య పరిష్కారమైంది. నాకు ఐఐటి ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ సీటొచ్చింది. సివిల్ సర్వెంట్‌అవ్వాలను కుంటున్నా. సమాజానికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం.

**వేగంగా స్పందించి భవిష్యత్ కాపాడారు: రేష్మిత, ఎనికేపాడు:** ప్రభుత్వ పరంగా వేగంగా స్పందించి మా చదువులకు ఆటంకం లేకుండా భవిష్యత్‌ను కాపాడారు లోకేష్ అన్న. అన్న చేసిన సాయం జీవితంలోమర్చిపోలేం. నేను ఐఐటిలో చదువుకునేందుకు వెళుతున్నానని మా అమ్మ, నాన్నలు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఐఐటి శ్రీసిటీలో నాకు సీటొచ్చింది.

**నా కలన సాకారం చేనశారు: గోకుల్ సాయి, గుంటూరు:** ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకోవాలనే నా కలను నారా లోకేష్ అన్న సాకారం చేశారు. ఆయనకు నేను, నా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటాం. అన్న చొరవ తీసుకోకపోతే మాకు సీట్లు వచ్చేవి కాదు. మా భవిష్యత్‌కు లోకేష్ అన్న కొండంత అండగా నిలిచారు.

**వ్యక్తిగతం చొరవ తీసు కున్నారు:భరద్వాజ నాయుడు,తాళ్లవలస:** మార్కు లిస్టు లోపాలపై అధికారు లు అభ్యంతరం చెప్పాక తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాం. సీటు క్యాన్సిల్ అవుతుందేమో నని ఢీలా పడ్డాం. లోకేష్ అన్న వ్యక్తిగతంగా కేర్ తీసుని సమస్య పరిష్కరించారు. ఆయన చూపిన చొరవతో మాకు ధైర్యం వచ్చింది. సీటు వచ్చిందని సమాచరం వచ్చాక మా కుటుంబం మొత్తం ఆనందలో మునిగిపోయారు.

## టిట్కో ఇళ్లకు మహర్దశ

**సచివాలయం. జూలై 7, ప్రభాతవార్త.** రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.68 లక్షల టిట్కో ఇళ్లకు రానున్న రోజుల్లో మహర్దశ రానుందని టిట్కో ఇళ్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజేపి, జనసేన కూటమి ఘన విజయం సాధించి అధికారంలోకి రావటం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతోనే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ సొంతింటి కళ నెరవేరబోతుందని టిట్కో ఇళ్ల లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2014 నుండి 2019 వరకు టిడిటి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే సీఎం చంద్రబాబు పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చాలనే మంచి ఉద్దేశంతో దాదాపు 2.68 లక్షల టిట్కో ఇళ్ల నిర్మాణాలను జి+2, జి+3 పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ఈ టిట్కో ఇళ్ల నిర్మాణాలు 2019 లోపే దాదాపు 70 నుండి 80 శాతంకు పైగా పూర్తయినాయి. ఈ ఇళ్లకు అవసరమైన విద్యుత్, త్రాగు నీరు, రోడ్ల నిర్మాణాలు, వాటర్ పైపు, సైడ్ డ్రేన్ తదితర కనీస మౌలిక సదుపాయాల ఏర్పాట్లను కూడా చాలా వరకు అప్పటి టిడిపి ప్రభుత్వమే పూర్తి చేసింది. మరల 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఘన విజయం సాధించి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు నవరత్నాలు పేదలం దరికి ఇళ్లు (జగనన్న కాలనీలు) అనే పథకాల పైనే ప్రత్యేక శ్రద్ద తీసుకుంది. దీంతో టిట్కో ఇళ్ల నిర్మాణాలపై జగన్ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో నిర్లక్ష్యం వహించటం వలన దాదాపు 1.50 లక్షల టిట్కో ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయిన్నట్లు సమాచారం. నిర్మాణాలు పూర్తయిన దాదాపు 50 వేల టిట్కో ఇళ్లను గత వైసీపీ ప్రభుత్వం 2024 సార్వతిక ఎన్నికలకు ముందు హడావిడిగా లబ్దిదారులకు పంపిణి చేసింది. అయితే ఈ ఇళ్లకు కావలసిన కనీస మౌలిక సాదుపాయాలను మాత్రం గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో కల్పించలేదు. దీంతో ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసిన లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించుకున్న ఫలితం లేదని లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. మరల 2024 లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, బిజేపి, జనసేనపార్టీల కూటమి విజయం సాధించి సీఎంగా చంద్రబాబు అధికారంలోకి రావటంతో మరల టిట్కో ఇళ్ల నిర్మాణాలన్ని అతి త్వరలో పూర్తవటంతోపాటు సిఎం చంద్ర బాబు పంపిణి చేస్తారని లబ్దిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఐదు కొత్త వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు ఎన్ఎంపి నిరాకరణ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొత్త వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రవేశాలకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) నుంచి అనుమతులు ఇచ్చే విషయంలో పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కీలక సమాచారం. అంతేకాకుండా ఈ కళాశాలల్లో నూతన ప్రవేశాలను నిలిపివేయాలని ఆదేశించింది. పాడేరు, మర్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లె కళాశాలల్లో 2024-25 ఏడాదికి ప్రవేశాల నిర్వహణకు అనుమతులు (లెటర్ ఆఫ్ పర్మిషన్) ఇచ్చేందుకు ఇటీవల ఎన్ఎంపీ ప్రాథమిక స్థాయిలో నిరాకరించింది. గతేడాది ఆగస్టులో ప్రతి కళాశాలలోనూ ఎంబీబీఎస్‌లో 100 సీట్ల చొప్పున భర్తీకి ఎన్ఎంసీ అనుమతులు కోరుతూ గత ప్రభుత్వం దరఖాస్తు చేసింది. ఈ నేపథ్యంలో ఎన్ఎంసీ బృందాలు ఈ ఐదు కళాశాలల్లో తనిఖీలు చేశాయి. అన్నిచోట్లా బోధకుల కొరత ఉన్నట్లు గుర్తించాయి. ప్రస్తుతం పనిచేస్తున్న వారికి పదోన్నతులు ఇవ్వడం ద్వారానే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ జరుగుతుంది. తనిఖీల అనంతరం వర్చువల్ విధానంలో రాష్ట్ర అధికారుల నుంచి ఎన్ఎంసీ వివరణ కోరింది. గుర్తించిన లోపాలను ప్రవేశాల నాటికి సరిదిద్దుతామని అధికారులు హామీ ఇచ్చారు. అయినా ఎన్ఎంసీ సంతృప్తి చెందలేదు. తాజా పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్థాయిలో కేంద్రంతో సంప్రదింపులు జరిపితే ఎన్ఎంసీ నుంచి ప్రవేశాలకు అవసరమైన అనుమతులు లభించే అవకాశం ఉంది.

## ఆత్మహత్యాయత్నం చేసిన అశ్వారావుపేట ఎస్ఐ ఆస్పత్రిలో మృతి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఆత్మహత్య ఘటన విషాదాంతమైంది. సికింద రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగులమందు తాగడం వల్ల రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, డయాలసిస్ చేస్తున్నారని, లివర్ కూడా పూర్తిగా దెబ్బతిందని ఆయన బంధువులు తెలిపారు. సీఐ జితేందర్‌రెడ్డి సహా నలుగురు కానిస్టేబుళ్లు పనిలో సహకరించకపోవడమే కాకుండా కులం పేరుతో వేధించారని, ఆత్మహత్యాయత్నం అనంతరం ఎస్సై శ్రీను ఓ వీడియోలో తన గోడు వెళ్ల బోసు కున్నాడు. ఈ కేసులో ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. గత నెల 30న స్వయంగా కారు నడుపుకుంటూ వెళ్లిన ఎస్సై శ్రీనుఎంతకీ తిరిగి రాక పోవడంతో అశ్వారావుపేట పోలీసులు గాలింపు చేపట్టారు. ఈలోగా ఆయనే 108కి ఫోన్‌చేసి తాను మహబూ బాబాద్‌లో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని చెప్పాడు. ఆ ప్రాంతానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఆయనను హుటాహుటిన హైదరాబాద్ తరలించారు. సికిందరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు.

చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. ఆత్మహత్యకు ముం దు ఎస్సై శ్రీను తన మొబైల్ నుంచి బంధు వులకు, స్నేహితులకు ఓ మెసేజ్ పంపించాడు. అందులో ఉన్న తాధికారులు వేధింపులు, సహ చర సిబ్బంది చేసిన అవమానాలు తట్టుకోలేకే ఆత్మహత్య చేసుకుంటున్నా. ఆఖరి క్షణంలో భార్యాబిడ్డలు గుర్తుకురావడంతో బతకాలి అనిపించి ఇప్పుడే 108కి కాల్ చేసా. నా ఫోన్‌లో అన్ని ఆధారాలున్నాయి. నా రివాల్వర్‌ను పోలీస్ స్టేషన్‌లో సరెండర్ చేసా. పత్రికల్లో నాపై వార్తలు రాయించి అవినీతిపరుడిగా చిత్రీకరించారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాల ఉత్సవాలు



ఆదివారం గోల్కొండకోట శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు తెస్తున్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు

## మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

## గోల్కొండ జగదాంబిక అమ్మవారికి

## పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

### ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలి

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 7, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. రాష్ట్రంలో ఆశాఢ మాస బోనాల ఉత్సవాలు గోల్కొండకోట నుంచి ప్రారంభం అవుతుండడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. గోల్కొండకోట శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఆదివారం ప్రారంభం కావడంతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిం చారు. ముందుగా మహంకాళి దేవాలయ చైర్మన్ గాజుల అంజయ్య మిరాల మండి నుండి తీసుకొచ్చిన బంగారు బోనానికి మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత బోనంను జోగిని శ్యామలకు ఎత్తారు. లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన భారీ తొట్టెలకు మంత్రులతోపాటు రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, మాజీమంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చెన్నా రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షుడు హనుమంత్‌రావు, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గట్టెక్కెలా అమ్మవారు దీవించాలని, రాష్ట్రంలో వర్షాలు సంవృద్ధిగా కురవాలని వేడుకు న్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలకు రూ.10 కోట్లు మంజూరు చేశామన్నారు. బోనాల ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ, కమిషనర్ హనుమంతరావు, నగర పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి దేవాలయ చైర్మన్ కె.అరవింద్ మహేష్‌కుమార్, కార్వాన్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ జీవన్‌సింగ్ దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ పండుగలో అందరూ భాగస్వాములు కావాలని అమ్మవారి ఆశీస్సులతో మంచి వర్షాలు పడి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ప్రారంభమైన ఆషాఢ బోనాల సందర్భంగా మంత్రి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను అధికారులు బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అప్జల్‌హసన్ ఆత్మహత్యాయత్నం

**క్రైమ్ ఖమ్మం, జులై 7, ప్రభాతవార్త :** టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అప్జల్ హసన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆదివారం మోతాదుకు మించి నిద్రమాత్రలు తీసుకున్న విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తం అయ్యారు. ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అదిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల సంతకాల ఫోర్జరీ కేసులో ఖమ్మం నగర టూ టౌన్ పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి రిమాండ్‌కు తరలించడంతో బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈ సంఘటనలో సంతకాల ఫోర్జరీ అసలును పోలిన నకిలీ ధ్రువీకరణ పత్రాలు రూపొందించినట్లు అప్జల్ హసన్‌పై అభియోగం నేపథ్యంలో ఫిర్యాదులు చేశారు.



అప్జల్‌హసన్ (ఫైల్)

## వర్సిటీలకు పూర్తిస్థాయి విసిలను నియమించాలి

### ప్రభుత్వానికి ఎఐఎస్ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న విశ్వవిద్యాలయాల ఉపకులపతుల(వీసీ)ను వెంటనే నియమించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వీసీల నియామకంలో ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం మూలంగా యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు తగ్గుతాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ అన్నారు. ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులకి మే 21న ఇన్‌ఛార్జ్ వీసీలుగా అదనపు బాధ్యతలు ఇచ్చారని గుర్తు చేశారు. దాదాపు రెండు నెలల క్రితమే వీసీ పోస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని .. కేవలం 15 రోజులే ఇన్‌ఛార్జ్ వీసీలు ఉంటారని చెప్పి.. ఆ లోపుగా సెర్చ్ కమిటీల సమావేశాలను నిర్వహించి పూర్తిస్థాయి వీసీలను నియమిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు సెర్చ్ కమిటీల సమావేశం జరగలేదన్నారు. సెర్చ్ కమిటీల సమావేశాలను ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. ఇన్‌ఛార్జ్ వీసీలుగా బాధ్యతలు చూస్తున్న ఐఏఎస్ అధికారులకు ఇప్పటికే వివిధ శాఖల బాధ్యతలున్నాయని వారు గుర్తు చేశారు. ఎక్కువకాలం ఇన్‌ఛార్జ్ వీసీలను కొనసాగించ రాదన్నారు. విద్యార్థులు వారి సమస్యలను వీసీలకు చెప్పుకోలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ ఛార్జ్ వీసీల వల్ల యూనివర్సిటీల్లో ప్రమాణాలు పెరగవన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో వర్సిటీలకి పూర్తిస్థాయి వీసీలను నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మణికంఠరెడ్డి, పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## గవర్నర్ రాధాకృష్ణన్

## మేడ్చల్‌లో జగన్నాథస్వామి రథయాత్ర

**మేడ్చల్, జులై 7, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనతో మనిషికి మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీలో పూరి జగన్నాథ స్వామి రథయాత్ర కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధి అత్వెల్లిలో అదే విదంగా మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లిలోని చంద్రమౌళీశ్వరీ స్వామి ఆలయం నుండి పూరి జగన్నాథ్ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షుడు నందారెడ్డి సహకారంతో జగన్నాథ్ స్వామి రథయాత్రను నిర్వహించారు.

అదేవిధంగా డబిల్‌పూర్ లోని ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో మేడ్చల్‌లోని కేఎల్ఆర్ వెంచర్ నుండి రథయాత్రను ప్రారంభించి పట్టణంలోని పుర వీధుల మీదుగా పర్యటించి స్థానిక కళ్యాణ మండపం వద్ద ముగించారు. మండపంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నర్ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ దైవచింతనలో ప్రతి ఒక్కరు ఉండి ప్రశాంత జీవనం కొసాగించవచ్చని అ న్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథస్వామి రథ యాత్రను చేపట్టడం గొప్ప విషయమని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిం చేందుకు చేస్తున్న ఎంతో ఉందని చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో జగన్నాథుడి రథయాత్ర ముగింపు కార్యక్రమంలో చిన్నారులతో గవర్నర్ రాధాకృష్ణన్, ఎంపి ఈటల రాజేందర్

# ఫిరాయింపులపై మాట్లాడే నైతికహక్కు బిఆర్ఎస్‌కు లేదు

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్‌ల స్ఫూర్తిని కెసిఆర్ తుంగలో తొక్కారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. అన్ని వ్యవస్తలను భ్రష్టుపట్టించాడని, తెలంగాణ వస్తే చాలు మరే పదవి వద్దు అన్నాడని, జాతీయ పార్టీగా బిఆర్ఎస్‌ను విస్తరించి ప్రధాని కావాలని కలలు కన్నాడన్నారు. సారు కారు పదహార అన్నావు, పార్లమెంటు ఎన్నికల్లో ఉన్న సీట్లు పోయాయి, డిపాజిట్లు కూడా రాలేదన్నారు. పూర్తి మెజార్టీ ఉండి కూడా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను కెసిఆర్ ఆ నాడు తన పార్టీలో చేర్చుకున్నాడన్నారు. విలువలు ఉండి ఉంటే ఆనాడు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని విలీనం చేసే వాడు కాదు అన్నారు. ప్రజాస్వామ్యబద్దంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామని, బిఆర్ఎస్ నాయకులు పదేపదే మాట్లాడుతున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిజెపి పార్టీతో అంటకాగారు. బిజెపితో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారన్నారు. ప్రజాతీర్పును అపహాస్యం చేసిన బిఆర్ఎస్ పార్టీని, ఆ ఎమ్మెల్యేలు వీడుతున్నారు. సుస్థిర ప్రభుత్వం కోసమే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని కూలుస్తున్నామంటే చూస్తూ ఊరుకోవాలా అంటూ ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారన్నారు. వారిని విమర్శించే స్థాయి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డికి లేదు అన్నారు. నిరంజన్‌రెడ్డి లేఖ రాయాల్సింది రాహుల్‌గాంధీకి కాదు, బిజెపితో కుమ్మక్కు అయినప్పుడు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినప్పుడు కెసిఆర్‌కు లేఖ రాసి ఉండాల్సింది. కెసిఆర్, నిరంజన్‌రెడ్డి లాంటి వారు చేసిన నిర్వాహకాల వల్లే ప్రజలు వారిని తిరస్కరించారని, గతంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థిక పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎట్లా ఉందో ప్రజలకు తెలుసునన్నారు.

# సమాజాభ్యుదయం కోసమే ఇనాక్ రచనలు

## 'సాహితీ సప్తాహం' ముగింపు సభలో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ



ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను సత్కరిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, చిత్రంలో కళావిఎస్.జనార్ధనమూర్తి, విజయభాస్కర్, జంగంరావుగౌడ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 7, ప్రభాతవార్త:** సరస్వతి పుత్రుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సమాజ అభ్యుదయం, మార్పు కోసం ఆయన రచనలు చేశారన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా విఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన ఆచార్య ఇనాక్ 'అనువాద సాహిత్యం'పై ప్రఖ్యాత నాటకరచయిత, ఎపి సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు డాక్టర్ డి.విజయ భాస్కర్ కీలక ప్రసంగం చేశారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని కలిపి ఐక్య పరిచే విధంగా ఉండాలే కానీ కులం మతం ప్రాంతం పేరిట విడగొట్ట రాదని అన్నా రు. రాజకీయ నాయకులు వస్తుంటారు పోతుంటారు కాని సాహితీమూర్తులు మాత్రం చరిత్ర ఉన్నంతకాలం శాశ్వతంగా జీవించి ఉంటారన్నారు. అటువంటి కోవకు చెందిన వ్యక్తి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. అతిక్లిష్టమైన పరిస్థితి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన మహానుభావుడు ఆచార్య ఇనాక్ అని, ఆయన పరుల శ్రేయస్సు కోసం సాహిత్య సేద్యంచేశారన్నారు. సామాన్య దళిత కుటుంబంలో 86ఏళ్ళ క్రితం జన్మించి అప్పటి పరిస్థితులను ఎదురీది మనుషులపై ప్రేమను తన సాహత్యంలో చూపిన ఆయన ఒక విశాలమైన సాహితీమూర్తి అని అన్నారు. సమాజాన్ని సమైక్యంగా నిలిపేది సాహిత్యం అని, అటువంటి సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప ఆచార్య ఇనాక్ అని అన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహిత్యం విడగొట్టే సమాజానికి విరుగుడు అని అన్నారు. ఆయనకు జాతీయ స్థాయిలో ఇంకా ఉన్నతంగా గుర్తింపు పొందడంతో పాటు సరైన గౌరవం లభించే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. అటువంటి గొప్ప వ్యక్తి రచనలపై సాహితీ సప్తాహాన్ని నిర్వహించిన కళావిఎస్.జనార్ధనమూర్తి అభినందనీయులని అన్నారు. ఆచార్య ఇనాక్‌మాట్లాడుతూ నా కన్నీళ్ళు నా సాహిత్య భాష కష్టాలు ఆకలి బాధలు పడుతున్న జీవులే తన రచనకు ప్రేరణ అని అన్నారు. ప్రముఖ నాటక రచయిత విజయభాస్కర్ మాట్లాడుతూ భారతీయ సమగ్ర సాహిత్య స్వరూపం ఇనాక్ రచనలు అని అన్నారు. కార్యక్రమంలో గానసభ ఉపాధ్యక్షుడు జంగంరావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. సంయుక్త శిష్యబృందం నిర్వహించిన బృందగాన గోష్టి ఆకట్టుకుంది.

# జియోబ్యాగ్స్ అడ్డుకట్టతో కాళేశ్వరం నీటి తరలింపునకు సన్నాహాలు

## అన్నారం, సుందిళ్ల మరమ్మతులు

## పూర్తి ఎత్తిపోతలకు రెడీ

## ఎన్‌డిఎస్ఎ సలహా మేరకు ఖరీఫ్‌కు నీళ్లు

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** తెలంగాణలో వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి ప్రాణహిత నీళ్ళను ఎత్తిపోయాల్సిన అత్యవసర పరిస్థితి ప్రకృతి సృష్టించడంతో నీటిపారుదలశాఖఅధికారులు లక్ష్మీబ్యారేజిసమీపంలో జియోబ్యాగ్స్‌తో అడ్డుకట్టవేసి కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ స్కీమ్‌ను ఉపయోగించుకొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికారసంస్థ ఆదేశాలమేరకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో కీలమకైన మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ మూడు బ్యారేజిల గేట్ల ఎత్తిపెట్టారు. దీని కారణంగా శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, ఎల్ఎండితోపాటు కాళేశ్వరం అనుబంధంగా ఉన్న రిజర్వాయర్లలో నీళ్ల అడుగంటి తాగునీటి అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ పంటలకు తాగునీటి అవసరాలకు ప్రాణహిత నీరు మాత్రమే దిక్కు అవుతున్నది. అన్నారం,సుందిళ్ళ మరమ్మతులు దాదాపు అయిపోవడంతో అందులోంచి నీటిని ఎత్తిపోయడానికి ఎన్‌డిఎస్ఎ అధికారులు తనిఖీ చేసి అనుమతించాలని తెలంగాణ నీటిపారుదలశాఖ అధికారులు కోరుతున్నట్లు తెలిసింది. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బారేజ్‌కు రోజుకు 20వేల కూసెకుల వరద సగటున వస్తున్నది. మేడిగడ్డ వద్ద జియోబ్యాగ్స్ పంపుహౌజ్ కంటే తక్కువ ఎత్తులో అడుకట్ట వేస్తేరెండు పంపులు నిర్వహించడానికి వీలవు తుందని ఇంజనీరు అధికారులు భావిస్తున్నారు. ఆదివారం మేడిగడ్డ బ్యారేజి రివర్ బండ్ నుంచి ప్రవాహం 1.30 మీ ఎత్తులో పోతున్నది. బ్యారేజి వద్ద వరద ప్రవాహంను నీటిపారుదల శాఖ అధికారులు కూడా పర్యవేక్షిస్తున్నారు. సాగు,తాగునీటి కోసం డిమాండ్ పెరగడంతో రాష్ట్ర నీటిపారుదల సాంకేతిక ఉన్నతాధి కారులు ఇఎన్‌సి గుమ్మడి అనిల్‌కుమార్, సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అధికారి మోహన్ కుమార్, నాణ్యత నియంత్రణ చీఫ్ ఇంజనీర్ వెంకటకృష్ణ, సిఇసుధాకర్‌రెడ్డి, ఎస్ఇ కరుణకార్, ఇఇ యాదగిరి, తిరుపతిరావులు శనివారం మేడిగడ్డ అన్నారం బ్యారేజిలను పరిశీలించి తాత్కాలికంగా నీటిని ఎత్తిపోసేందుకు పరిస్థితులను కూడా అధ్యయనం చేశారు.కన్నెపల్లి పంపు హౌజ్ నుంచి నీటిని తరలించడానికి 11మోటార్లు ను సిద్ధం చేయగాఇఎన్‌సి గుమ్మడిఅనిల్ కుమార్ తో వెళ్ళిన బృందం వాటి పనితీరును పరిశీలించారు. అన్నారం బ్యారేజిలో పెద్దవాగు, మానేరు ఉపనదితోపాటు ఇతర చిన్నచిన్న వాగులు వంకలతో జలాశాయంలోకి నీటి ప్రవాహం వస్తున్నది. అన్నారం బ్యారేజి మొత్తం 66 గేట్లు మూసి ఉంచారు. మేడిగడ్డ ప్రస్తుతంవస్తున్న 21వేల క్యూసెక్కులనీటిని రెండు మోటార్లతో ఎత్తిపోసేందుకు ఎన్‌డిఎస్‌ఎ అనుమతిఇస్తే మిగితా బ్యారేజిల నుంచి కూడా నీటిని తరలించడానికి వీలుకలుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన నేషనల్ సైక్లిస్ట్ ఆశామాల్వీయ



**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నేషనల్ సైక్లిస్ట్ ఆశా మాల్వీయ కలిసారు. ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. కార్గిల్ దివస్ సిల్వర్ జుబ్లి సందర్భంగా కన్యాకుమారి నుంచి కార్గిల్ వరకు సైకిల్ యాత్రను ఆశ నిర్వహిస్తున్నారు. జూన్ 24న కన్యాకుమారి నుంచి సైకిల్ యాత్ర మొదలు పెట్టారు. కాగా ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆశాను అభినందించారు.

## పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.. దాడులను నిరసిస్తూ ధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 7, ప్రభాతవార్త:** పాలస్తీనాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిపార్కు ధర్నాచౌక్‌లో పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు మద్దతుగా నిలబడదాం-ప్రపంచ శాంతికై పోరాడుదాం అంటూ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ మాజీ ఎంఎల్‌ఏ యాదవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంతో కలసి ముఖ్యఅతిథిగా హాజరై సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశం తరహాలో ఇతర దేశాల్లోనూ పాలస్తీనా, ఇజ్రాయెల్ అంశాలపై స్పందించాలని కోరారు. కోదండరాం మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయెల్ ఏకపక్షంగా చేస్తున్న దాడుల ఫలితంగా విద్యార్థులు, యువకులు, నాగరికత, దేశ భవిష్యత్తు అన్నీ నేలమట్టం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గాజాస్ట్రిప్ట్‌లో వేలాది మంది పౌరులను చట్టవిరుద్ధంగా చంపడం, వేలాది మందిని స్థానభ్రంశం చేయటం, గృహాలను, వ్యాపారాలను ధ్వంసం చేయటం వంటి ఇజ్రాయెల్ చేస్తున్న అరాచకాలను ప్రపంచ దేశాలన్నీ ఖండించాలని అన్నారు. ధర్నాలో మైనార్టీ ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, పశ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు జరిగినప్పుడు దమ్ము చూపాలి

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, జులై 7, ప్రభాతవార్త:** రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికలు జరిగినప్పుడు దమ్ము చూపాలని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. దమ్ము ఉంటే మళ్లీ ఎన్నికలు పెట్టండి మొత్తం మేమే గెలుస్తాం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అనడం ఆయన అవివేకం అన్నారు. ఎన్నికలు ఎప్పుడు పడితే అప్పుడు పెట్టరని, ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరిగియాని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దమ్ము ఏందో చూపించామన్నారు. అప్పుడు మీ దమ్మేం ఎందో జనం చూశారన్నారు. 119 సీట్లలో ఎనిమిది సీట్లు వచ్చాయన్నారు. మీకు ఎంత దమ్ము ఉందో అప్పుడు అర్థమైందని, ఇంకా సిగ్గు లేకుండా దమ్ముగురించి మాట్లాడుతున్నారన్నారు. మీకు అంత దమ్ముంటే వచ్చే ఎన్నికల వరకు దాచిపెట్టుకుని ఎన్నికల్లో దమ్ము చూపించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ రెండు చీకటి ఒప్పందం చేసుకున్న కూడా ఎనిమిది సీట్లు గెలవలేకపోయారన్నారు. ఇంకా దమ్ముగురించి ఎందుకు మాట్లాడుతు న్నాం న్నారు. అంత దమ్ముంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధుల గురించి కొట్లాడి తెచ్చి రాష్ట్రానికి మేలు చేయాలన్నారు.

## ధర్మపురి శ్రీనివాస్‌కు నివాళులర్పించిన ప్రముఖులు



డి.శ్రీనివాస్‌కు నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 7, ప్రభాతవార్త:** దివంగత మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ మంత్రి, మాజీ ఎంపి ధర్మపురి శ్రీనివాస్‌కు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు నివాళు లర్పించారు. డి.శ్రీనివాస్ జూన్ 29వ తేదీన ఆనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం డి.శ్రీనివాస్ సంస్మరణ సభను కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సంస్మరణ సభకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై డి.శ్రీనివాస్‌కు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర బొగ్గగనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డిలు సంతాప సభకు హాజరై డి.శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం డి.శ్రీనివాస్ సతీమణి విజయలక్ష్మి, కుమారుడు, పార్లమెంటు సభ్యుడు దర్మపురి అరవింద్‌ను సంతాపం తెలిపారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ ఫుడ్, సివిల్‌సప్లై మంత్రి నాదేండ్ల మనోహర్, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ జాతీయ కమీషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాం, మాజీ మంత్రి సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావులు హాజరై డి.శ్రీనివాస్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి.శ్రీనివాస్‌తో వారికి ఉన్న పరిచయాలను, డి.శ్రీనివాస్‌తో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. మంత్రిగా, ఎంపిగా డి.శ్రీనివాస్ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. సంస్మరణ సభలో డి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులతోపాటు రాజకీయ, ఇతర రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.




దీక్షను ప్రారంభించి, ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ దీక్ష

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 7, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణే మాదిగ జాతికి ముఖ్యమని, వర్గీకరణ ఇవ్వకుండా మాదిగ జాతి మన్ననలు పొందలేరని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ స్పష్టం చేశారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వర్గీకరణ సాధనకై వంగపల్లి దీక్ష చేపట్టారు. వంగపల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని పది సంవత్సరాలు దాటిపోయినా వర్గీకరణ చేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనైనా వర్గీకరణ బిల్లు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షను ప్రారంభించిన తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ డిమాండ్‌కు బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. దీక్షా కార్యక్రమంలో బహుజనవర్గ నాయకులు ఏపూరి సోమన్న, తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నరేందర్ మాదగ, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొట్టపెంజర రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## 'టుక్ టుక్' చిత్రం నుంచి తొలి లిరికల్ సాంగ్ విడుదల

హర్షరోహన్, కార్తీకేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా నటిస్తున్న ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్ టుక్‌టుక్ చిత్రవాహిని, ఆర్.వై.జి బ్యానర్‌ల పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్. సి.కృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సి. సుప్రీత్ కృష్ణ దర్శకుడు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రచార చిత్రాలు అందర్ని ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి లిరికల్ సాంగ్‌గా వరల్డ్ టూర్ నజభజ జజర కథలెన్నో వినరా.. మనకథ విననిదిరా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు. సంతు ఓంకార్ సంగీతాన్ని అందించిన ఆలపించిన ఈ పాటకు దర్శకుడు సుప్రీత్ సాహిత్యం అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'టుక్ టుక్' ఇదొక ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అనుభూతిని అందించేలా చిత్రం వుంటుంది. సినిమాలో వుండే ఓ సరికొత్త ఫాంటసీ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే విధంగా వుంటుంది. ఆ ఫాంటసీ ఎలిమెంట్స్‌తో పాటు చిత్రంలోని ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేసే విధంగా వుంటుంది. కొత్తదనం ఆశించే ప్రేక్షకులకు పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం ఇది. ముఖ్యంగా యూత్‌కు నచ్చే అన్ని అంశాలు ఈ చిత్రంలో వున్నాయి అన్నారు.'టుక్ టుక్' ఒక ఉత్తేజకరమైన సినిమాటిక్ రైడ్‌గా ఎక్స్‌పీరియన్స్‌గా అన్నివర్గాల ఆడియన్స్‌ను మెప్పిస్తుందనే నమ్మకం వుంది అన్నారు.

## 'డార్లింగ్' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ -ప్రొడ్యూసర్ చైతన్య రెడ్డి



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె. నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులైన 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది ఈ నేపథ్యంలో నిర్మాత చైతన్య రెడ్డి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**ముందుగా మీకు కంగ్రాట్స్. హను-మాన్‌తో పెద్ద సక్సెస్ అందుకున్నారు. నిర్మాతగా మీ జర్నీ ఎలా వుంది?**

హనుమాన్ పీపుల్స్ సక్సెస్ మేము ఫలితం ఆశించకుండా మా ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు గొప్ప విజయాన్ని ఇచ్చారు. ఈ రోజుకి కూడా చాలా మంది 'సన్డేస్ వస్తే మా పిల్లలు హనుమాన్ తప్పకుండా చూస్తారు" అని చెబుతుంటారు.

**హనుమాన్ తర్వాత డార్లింగ్ లాంటి స్క్రిప్ట్ చేయడం ఎలా అనిపించింది?**

ఇది హనుమాన్ రిలీజ్‌కి ముందే షూట్ కూడా స్టార్ట్ అయిపోయింది. ఈ సబ్జెక్ట్‌కి డైరెక్టర్, ప్రొడ్యూసర్ ముందు కనెక్ట్ అయ్యారు. వాళ్ళది లవ్ మ్యారేజ్, మాది లవ్ మ్యారేజ్. మ్యారేజ్ అయిన పద్నాలుగేళ్ళ తర్వాత లైఫ్ చాలా రొటీన్ అయిపోతుంది. సినిమాకి వెళ్ళడం కూడా ఒక పనిగా చూస్తాం. మొదట్లో ఎలా ఉన్నాం.. పిల్లలు వచ్చాక జీవితంలో బిజీ అయిపోయిన తర్వాత ఎలా ఉంటున్నాం.. ఈ పాయింట్ డైరెక్టర్ అశ్విన్ చెప్పానప్పుడు చాలా కనెక్ట్ అయ్యాం. కంటెంట్ విన్న వెంటనే ఓకే అన్నాం. ఈ జనరేషన్‌కి అర్థమయ్యేలాగా హ్యూమర్, ఫన్ ఎలిమెంట్స్‌తో ఫ్యామిలీ, యూత్ ఆడియన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఈ సినిమా తీర్చిదిద్దాం. 'డార్లింగ్' అందరికీ కనెక్ట్ అయ్యే ఎంటర్‌టైనర్.

**ఈ కథకు ప్రియదర్శి, నభా నటేష్ తీసుకోవడానికి కారణం?**

హీరోకి చాలా ఇన్నోసెంట్, సింపుల్ బ్యాక్‌గ్రౌండ్ వుండాలి. హీరోయిన్ హైఫై, సోషల్ లైఫ్ యాక్టివ్‌గా వుండాలి. హీరో హీరోయిన్‌కి ఈక్వెల్ ఇంటార్టెన్స్ వుండే క్యారెక్టర్స్. ఈ పాత్రలకు ప్రియదర్శి, నభా ఫర్ఫెక్ట్ యాప్ట్ అని భావించాం.

**ఈ సినిమాను కేవలం తెలుగుకే పరిమితం చేయడానికి కారణం**

మొదట తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. ప్రేక్షకులకు నచ్చి ఆదరిస్తే... ఇంకా పెద్ద క్యాస్ట్‌తో రీమేక్ చేయాలనే ఆలోచన వుంది.

**జై హనుమాన్ ఎంతవరకు వచ్చింది? సంక్రాంతికి వచ్చే పాజిబుల్ అవుతుందా?**

జైహనుమాన్ ప్రీ ప్రొడక్షన్ స్టార్ట్ అయింది. సంక్రాంతికి పాజిబుల్ అయ్యేలా లేదు. హనుమాన్‌కి ఈ రేంజ్ రీచ్‌ని ఊహించలేదు. ఒక మార్వెల్ లాంటి స్టోరీ తీసుకొస్తున్నప్పుడు ఆ రీచ్ వుండాలి కాబట్టి కొంచెం టైం తీసుకుని చేద్దామనే మా ఆలోచన.

**హనుమాన్ పాత్రలో ఏ హీరో కనిపించే అవకాశం వుంది? మీ పర్సనల్ ప్రిఫరెన్స్ ఎవరు?**

ఇంకా లేదండి. అది హనుమంతుడే డిసైడ్ చేస్తారు. ఆ పాత్రలో ఎవరు కనిపిస్తారనేది హనుమంతులవారికే వదిలేశాం.

**నెక్స్ట్ లైనప్‌లో ఉన్న సినిమాలు?**

చాలా సినిమాలు ఉన్నాయి. సాయి ధరమ్‌తేజ్ సినిమా అనౌన్స్ చేశాం. ఇంకో పది సినిమాలు ప్రీ పొడక్షన్‌లో వున్నాయి.

## 'మిస్టర్ బచ్చన్' ఫస్ట్ సింగిల్ సితార్ నేడు రిలీజ్

మాస్ మహరాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కిక్కాస్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ బచ్చన్' కోసం మరోసారి కలిశారు. మాస్ మహారాజా, మాస్ మేకర్ మాస్ రీయూనియన్ మునుపెన్నడూ లేని ఎక్స్‌పీరియన్స్‌ని అందించనుంది. రీసెంట్‌గా రిలీజైన షోరీల్ వీడియోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఇపుడు 'మిస్టర్ బచ్చన్' మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్ చేస్తున్నారు. ఫస్ట్ సింగిల్ సితార్ సాంగ్ జులై 8న రిలీజ్ కానుంది. స్టార్ కంపోజర్ మిక్కీ జె. మేయర్ ఈ సినిమా కోసం అదిరిపోయే ఆల్బం కంపోజ్ చేశారు. రవితేజ, హరీష్ శకర్ కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలు మూజికల్‌గా హిట్స్‌గా అలరించాయి. 'మిరపకాయ్' ఆడియో బెగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. 'మిస్టర్ బచ్చన్' కూడా చాట్ బస్టర్ హిట్ కాబోతోంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత



## అందాల 'ఓ భామ'కి పుట్టిన రోజు శుభాకాంక్షలు

జో సినిమాతో పరిచయమై యువత హృదయాలు దోచుకున్న మాళవిక మనోజ్ ఇప్పుడు సుహస్ సరసన ప్రేమకథా చిత్రం అయిన 'ఓ భామ అయ్యో రామ'లో నటిస్తుంది. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే మొదలైంది. విఆర్ట్స్ అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తళ్లపు రెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరిస్తు న్నారు. రామ్ గోదాల దర్శకుడుగా చేస్తున్నారు. ఈ రోజు ఈ సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్న మాళవిక మనోజ్ పుట్టిన రోజు కావడంతో తనకి విషెస్ చెప్తూ, చిత్ర యూనిట్ ఒక పోస్టర్ రిలీజ్ చేసింది. ఒక కొలనులో పింక్ కలర్ పడవ మీద తామర పువ్వుల మధ్యలో హీరోయిన్ మాళవిక మనోజ్ క్యూట్‌గా నుంచున్న ఫోస్‌ను రిలీజ్ చేశారు. మరో సారి ఈ అందాల భామ యువత హృదయాలను దోచుకోవడానికి 'ఓభామ అయ్యో రామ'తో ప్రేక్షకుల ముందుకు రానుంది.



## 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' నుంచి సాంగ్ రిలీజ్

వెన్నెల కిషోర్, అనన్య నాగర్ల లీడ్ రోల్స్‌లో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణ రెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్ సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ 'ప్రేమించానే పిల్లా' సాంగ్‌ని రిలీజ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్ క్యాచి బీట్స్‌తో లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా రాహుల్ సిప్లిగంజ్ హై ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఎట్రాక్షన్‌ని తీసుకొచ్చాయి. ఈ సింగ్ ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. మల్లికార్జున్ ఎస్ డివోపి, అవినాష్ గుర్లింక ఎడిటర్‌గా పనిచేస్తు న్నారు. రామజోగయ్యశాస్త్రి, కాసర్ల శ్యామ్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు.



## విజయ్ ఆంటోనీ 'తుఫాన్' ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను నిర్మిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను ఈ నెల 26న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రానున్నారు. ఇటీవల విడుదల చేసిన 'తుఫాన్' ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో ఈ రోజు ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట, పాటల రచయిత భాష్యశ్రీ మాట్లాడుతూ తుఫాన్ ఒక మంచిసినిమా, మీరంతా విజయ్ ఆంటోనీ బిచ్చగాడు సినిమాను ఎంతగా ఎంజాయ్ చేశారో 'తుఫాన్' సినిమాను కూడా అలాగే ఆస్వాదిస్తారు అన్నారు. నిర్మాత ధనుంజయన్ మాట్లాడుతూ 'తుఫాన్' సినిమా టీజర్, ట్రైలర్ మీరంతా చూశారు. ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్‌ను ఇలా మీ అందరి మధ్యలో గ్రాండ్ నిర్వహించాలని కోరుకున్నాం. ఈ సినిమా యాక్షన్, ఎమోషన్ వంటి అన్ని అంశాలతో ఆకట్టుకుంటుంది. ఈ నెల 267న 'తుఫాన్' సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అన్నారు.

డైరెక్టర్ విజయ్ మిల్టన్ మాట్లాడుతూ 'తుఫాన్' సినిమా ట్రైలర్ ఇంట్రడక్షన్ ఈవెంట్ ఇంత గ్రాండ్‌గా చేసుకోవడం సంతోషంగా ఉంది. నాకు ఈ మూవీ చేసే అవకాశం ఇచ్చిన ప్రొడ్యానర్స్‌కు, విజయ్ ఆంటోనీగారికి థ్యాంక్స్. మేఘా ఆకాష్ ఈ మూవీలో చాలా బాగా నటించింది. ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అన్నారు.

హీరోయిన్ మేఘా ఆకాష్ మాట్లాడుతూ మా 'తుఫాన్' మూవీ టీమ్ మీద మీరంతా చూపిస్తున్న లవ్ అండ్ సపోర్ట్‌కు థ్యాంక్స్. ఈ సినిమా నా కెరీర్‌లో ఒక స్పెషల్ మూవీ. ఈ సినిమాలో లవ్, రొమాన్స్, యాక్షన్, ఎమోషన్ మంచి సాంగ్స్ అన్నీ ఉన్నాయి. ఈ సినిమాలో విజయ్‌గారితో కలిసి నటించడం హ్యాపీగా ఉందన్నారు.హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ మీరంగా చూపిస్తున్న లవ్ అండ్ ఎఫెక్షన్‌కు చాలా థ్యాంక్స్. హైదరాబాద్‌లో త్వరలో ఒక లైవ్ కాన్సర్ట్ చేస్తాను. 'తుఫాన్' సినిమాను ఈ నెల 26న థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం. 'తుఫాన్' వంటి మంచి సినిమాను నాకు ఇచ్చిన దర్శకడు విజయ్ మిల్టన్ గారికి థ్యాంక్స్. ఈ సినిను మీరంతా ఎంజాయ్ చేస్తారు అన్నారు.



## బింబిసార-2 ప్రీక్వెల్ అనౌన్స్‌మెంట్

డైనమిక్ హీరో, నిర్మాత నందమూరి కల్యాణ్‌రామ్ ఇపుడు కేరీర్‌లో అద్భుతమైన ఫేజ్‌లో ఉన్నారు. అత్యంత వైవిధ్యమైన స్క్రిప్టులు సెలక్ట్ చేసుకుంటూ, తనదైన శైలిలో విలక్షణంగా దూసుకుపోతున్నారు. కల్యాణ్ రామ్ కెరీర్‌లో అత్యంత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సినిమా బింబిసార. బింబిసార పార్ట్-2 ఉంటుందని మేకర్స్, యూనిట్ ఎప్పుడో ప్రకటించింది. బింబిసార ప్రీక్వెల్‌ని అఫిషియల్‌గా అనౌన్స్ చేశారు మేకర్స్. కల్యాణ్‌రామ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. 'బింబిసార కన్నా యుగాల ముందు త్రిగర్తలను ఏలిన లెజెండ్‌ని చూడడానికి సిద్ధంగా ఉండండి' అంటూ ప్రీక్వెల్‌ని అనౌన్స్ చేశారు మేకర్స్.

బింబిసార సినిమాలో కల్యాణ్‌రామ్ బింబిసారగా కనిపించారు. ప్రీక్వెల్‌లో అంతకు మించిన అద్భుతమైన కథను ప్రేక్షకులతో పంచుకోనున్నారు. దానిని తగ్గట్టే ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయి. స్క్రిప్ట్ విషయంలో ప్రతి స్టేజ్‌లోనూ ఆ ఎగ్జయిట్‌మెంట్‌ను ఆస్వాదిస్తోంది యూనిట్. బింబిసార-2కి ప్రాణం పోయిడానికి అన్ని విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్క్రీన్ మీద ఇప్పటిదాకా ఎవరూ చూడనటువంటి స్థాయిలో త్రిగర్తలను ప్రదర్శించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 'రొమాంటిక్' సినిమాను తెరకెక్కించిన అనిల్ పాదూరి బింబిసార-2కి దర్శకత్వం వహించనున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించనుంది. అత్యంత భారీ స్థాయిలో, అత్యంత ఉన్నతమైన సాంకేతిక పనితనంతో కనువిందు చేసే దృశ్యకావ్యంగా తీర్చిదిద్దడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.



# గడువు ముగిసిందా?



ఒకటి కొంటే మరొకటి ఫ్రీ అనో, ముందే కొనిపెట్టేసుకుంటే నయం అని బ్యూటీ ఉత్పత్తులు స్టాక్ పెట్టుకుంటూ ఉంటాం కదా! కొన్ని సార్లు ఎక్కడో పెట్టి మర్చిపోతాం. తీరా చూసుకునే సరికి ఎక్స్‌పైరీ అవుతుంటాయి. ఇలాంటి అనుభవం మీకు అయిందా? అంతంత డబ్బు పోసి కొంటాం. పడేయాలంటే మనసు బాధపడుతుంది కదా! పోనీ ఇలా వాడేద్దాం.

- ◆ స్కిన్ కేర్ రొటీన్ మొదలయ్యేదే క్లెన్సర్‌తో కదా! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదా! అదే గడువు తీరితే వాడాలంటే భయమేస్తుంది కదా! దాన్ని ఇతర వస్తువుల శుభ్రతకి వాడొచ్చని తెలుసా? మేకప్ బ్రష్‌లు, ట్యాప్‌లను దీంతో క్లీన్ చేస్తే సరి. జిడ్డు వదలడమే కాదు, తెలిగ్గా శుభ్రమవుతాయి.
- ◆ మాయిశ్చరైజర్‌ని అయితే పాదాలు, మోకాళ్లు మోచేతులకు వాడొచ్చు. ముఖంతో పోలిస్తే అక్కడి చర్మం కాస్త మందంగా ఉంటుంది. కాబట్టి, తట్టుకుంటుంది. అయినా రిస్క్ తీసుకోలేమంటారా? అయితే హ్యాండు బ్యాగుల శుభ్రతకు వాడేయండి. మెత్తని వస్త్రంపై కొద్దిమొత్తంలో మాయిశ్చరైజర్ తీసుకొని, దాంతోపైన తుడిస్తే సరి. మెరుపు కోల్పోవు. అయితే లెదర్ బ్యాగులు.. ముదురు రంగులవి శుభ్రం చేసేప్పుడు జాగ్రత్త. కాస్త రంగు మారే అవకాశముంది.
- ◆ టోనర్లు సాధారణంగా కాస్త పెద్ద బాటిల్‌లోనే వస్తుంటాయి. ఆన్‌లైన్ షాపింగులోనేమో తేదీ చెక్ చేసుకునే వీలుండదు. పొరపాటున వచ్చాకా చెక్ చేసుకోలేదో.. అది పూర్తయ్యేలోపు గడువు ముగిసే దాఖలాలెన్నో. అదికాకపోయినా కొన్నిసార్లు చర్మతీరుకు సరిపడకపోవచ్చు. దాంతో పక్కన పెట్టేస్తాం. అదీ వృథానేగా! వాటితో అద్దం ఫర్నీచర్, షూ, చెక్క వస్తువులు తుడిచి చూడండి. మెరవడం ఖాయం.
- ◆ ఫ్లేవర్ నచ్చిందని ఒకటి, ఎప్పుడూ అందుబాటులో ఉండాలని బ్యాగులోకొకటి..ఇలా ఎక్కువ కొనేవాటిల్లోలిప్‌బామ్ ఒకటి. ఇది సరిపడకపోయినా, ఎక్స్‌పైరీ అయినా బాధపడనక్కర్లేదు. గోళ్ల పక్కన చర్మం తరచూ పొడిబారడం, కాళ్ల పగుళ్ల లాంటి సమస్యలున్నాయా? వాటికి వాడిస్తే సరి. సమస్యా తీరుతుంది. డబ్బు వృథా అయిదన్న బాధా ఉండదు. ◻

# అతని విజయంలో ఆమె..



క్రికెట్ చూసేటప్పుడు కొంతమందికి కొన్ని సెంటిమెంట్లు ఉంటాయి. ఈ కుర్చీలో కూర్చొని చూస్తే ఇండియా గెలుస్తుం దని.. నడిస్తే ప్రత్యర్థి జట్టు వికెట్ పడుతుందని.. ఇలా ఒక్కొక్కరికీ ఒక్కో నమ్మకం ఉంటుంది. అలాగే తానూ ఓ సెంటిమెంట్‌ను నమ్ముతానంటోంది హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ సతీమణి రితికా సజ్దే. గ్యాలరీలో కూర్చొని తన భర్తను అనుక్షణం ఛీర్ చేసే ఆమె. ప్రతి మ్యాచ్‌లోనూ ఫింగర్స్ క్రాస్‌డ్ (చూపుడు వేలు, మధ్య వేలిని క్రిస్‌క్రాస్‌గా పెట్టడం)' పొజిషన్ పెడతానంటూ ఇటీవలే ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది. 'మ్యాచ్ ఆద్యంతం క్రాస్‌డ్ ఫింగర్స్‌తోనే కూర్చుంటుందని, ఇదే తనకు కలిసొస్తుంద'ని రోహిత్ కూడా తన భార్యను ఆకాశానికెత్తేశాడు. ఇలా ఈ ఒక్క విషయంలోనే కాదు.. అర్ధాంగిగా రోహిత్ జీవితంలో సగ భాగమైన రితిక.. తన పర్సనల్ మేనేజర్‌గా కెరీర్‌లోనూ సగ భాగమైంది.

**యువీ కలిపాడు!......** రోహిత్‌శర్మ.. మైదానంలో హిట్‌మ్యాన్‌గానే మనకు తెలుసు! సైలెంట్‌గా సిక్సులు, ఫోర్లు బాదే కూల్ కెప్టెన్‌గానే మనం ఇతడిని చూశాం కానీ తెర వెనుక తన భర్త ఓ రొమాంటిక్ ప్రేమికుడు అంటోంది రితిక. పెళ్లికి ముందు నుంచే ఓ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ సంస్థను నడుపుతోన్న ఆమె.. యువరాజ్ సింగ్, విరాట్ కోహ్లీ.. వంటి క్రికెటర్లకు మేనేజర్‌గానూ వ్యవహరించింది. ఇలా యువీకి మేనేజర్‌గా వ్యవహరిస్తోన్న సమయంలోనే రోహిత్‌ను కలుసుకున్నట్లు ఓ సందర్భంలో పంచుకుందీ మిసెస్ రోహిత్. యువికి మేనేజర్‌గా వ్యవహరించే సమయంలో ఇద్దరం కలిసి పలు మీటింగ్‌లకు హాజరయ్యే వాళ్లం. తను నన్ను ఓసోదరిలా భావించేవాడు. అలా ఓ ఈవెంట్లో పాల్గొన్న మాకు రోహిత్ కలిశాడు. అప్పుడే నేను, రోహిత్ ఒకరినొకరం చూసుకున్నాం. ఆపై తనకు మేనేజర్‌గా మారాను. క్రమంగా మా మధ్య అనుబంధం బలపడింది. ఒకరి మనసులో ఒకరం ఉన్నామని తెలుసుకున్నాక.. ఒకరినొకరం విడిచి ఉండలేకపోయాం. ముంబయిలోని ఓ స్పోర్ట్స్ క్లబ్‌లో రోహిత్ నాకు రొమాంటిక్‌గా ప్రపోజ్ చేసిన ఆ క్షణం నేను మర్చిపోలేను. ఇక మా ప్రేమకు పెద్దల ఆశీర్వాదం కూడా తోడవడంతో 2015లో మా పెళ్లి జరిగింది. అంటూ తన క్యూట్ ప్రేమకథను పంచుకుంది రితిక. ఈ అందాల జంటకు ప్రస్తుతం సమైరా అనే ఐదేళ్ల పాప ఉంది.

**భార్యగా.. మేనేజర్‌గా...** క్రికెట్ అంటే ఎప్పుడూ ఏదో ఒక మ్యాచ్ ఉండనే ఉంటుంది. మ్యాచ్‌ల కోసం దేశవిదేశాలకూ తిరగాల్సి వస్తుంది. ఇలాంటప్పుడు ఇంటిని మిస్సవుతుంటారు చాలామంది క్రికెటర్లు. కానీ తాము ఇందుకు మినహాయింపు అంటున్నారు రోహిత్-రితిక. ఎందుకంటే భార్యగా రోహిత్ జీవితంలో సగ భాగమైన ఆమె.. అతడికి పర్సనల్ స్పోర్ట్స్ మేనేజర్‌గా వ్యవహరిస్తూ కెరీర్‌లోనూ అర్ధాంగిగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు సంబంధించిన క్రికెట్ వ్యవహారాలు కెరీర్‌లోనూ అర్ధాంగిగా మారింది. ఈ క్రమంలోనే రోహిత్‌కు సంబంధించిన క్రికెట్ వ్యవహారాలు, ప్రకటనలు, ఇతర విషయాలన్నీ రితికే దగ్గరుండి చూసుకుంటోంది. అందుకే తమ మధ్య ఉండే ప్రేమే కాదు. కెరీర్ కూడా తమ అనుబంధాన్ని మరింత దృఢం చేస్తుందంటున్నారీ లవ్లీ కపుల్.

**తనే నా లక్కీ ఛార్మ్...** ఇక ఎక్కడ మ్యాచ్ జరిగినా తన భర్తతో కలిసి అక్కడ వాలిపోతూ.. గ్యాలరీలో కూర్చొని తన భర్తను ఛీర్ చేస్తుంటుందీ మిసెస్ రోహిత్. అంతేకాదు.. తన భర్త ప్రతి మ్యాచ్‌లోనూ రాణించాలని, జట్టు గెలవాలనికోరుకుంటూ.. ఓ సెంటిమెంట్‌ను కూడా ఫాలో అయిపోతుందట రితిక. ఇటీవలే 'కపిల్ శర్మ షో'లో పాల్గొన్న రోహిత్ తన భార్య సెంటిమెంట్ గురించి మరోసారి చెప్పుకొచ్చాడు. సిక్సులు కొడుతూ తమ గర్ల్‌ఫ్రెండ్స్‌ని ఇంప్రెస్ చేయొద్దని ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లు అప్పుడప్పుడూ అడుగుతుంటారు. అవును.. ఇలాంటి సరదా విషయాలు కూడా అప్పుడప్పుడూ మా డ్రస్సింగ్ రూమ్‌లో చర్చకొస్తాయి. ఆ సమయంలో వాళ్లతో నేను ఒక్కటే చెప్పా. నేను కొట్టే ప్రతి షాట్ వెనుక నా భార్య రితిక ప్రోత్సాహం, స్ఫూర్తి ఉన్నాయి. నేను రాణించాలని, భారత్ గెలవాలనే తాను



ఎప్పుడూ కోరుకుంటుంది. అందుకే మ్యాచ్ ఆద్యంతం ఫింగర్స్ క్రాస్ పెట్టి కూర్చుంటుంది. తనే నా అదృష్ట దేవత. అంటూ తన భార్యను ఆకాశానికెత్తేశాడీ హిట్‌మ్యాన్. ఇటీవలే టి 20 ప్రపంచకప్ గెలిచిన సమయంలోనూ తన భర్తను ఛీర్ చేసిన ఈ క్రికెట్ లవర్.. ఆ మ్యాచ్‌లోనూ రితిక చేతివేళ్లు క్రిస్ క్రాస్‌గా పెట్టి కూర్చుందని, అందువల్లే టీమిండియా విజయం సాధించిందంటూ ఫ్యాన్స్ అంతా ఆమెకు ధన్యావాదాలు చెబుతున్నారు.


**రో.. నిన్ను చూసి గర్వపడుతున్నా...** ప్రతి మగాడి విజయం వెనుక ఒక మహిళ ఉన్నట్లే.. మన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తోన్న ఆయన ఇష్టసఖి రితిక తన భర్త కెప్టెన్సీలో టి20 ప్రపంచకప్ రావడంతో ఉప్పొంగిపోతోంది. ఆ క్షణం భావోద్వేగంతో నిండిపోయిన రోహిత్ ఫొటోల్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆమె. గర్వంగా ఉందంటూ మురిసిపోయింది. 'రో... ఈ కప్ నీకు ఎంత విలువైందో నాకు తెలుసు! ఈ ఫార్మాట్, కప్, జట్టు, వీటన్నింటి కోసం నువ్వెంత పరితపించావో నేను చూశాను. ముఖ్యంగా గత కొన్ని నెలలుగా నువ్వు పడ్డ శ్రమకు ప్రతిఫలమిది! ఆఖరికి నువ్వు కన్న కల ఇలా సాక్షాత్కారమవుతుంటే అది చూసి నా మనసు ఉప్పొంగింది నీ జర్నీ స్ఫూర్తిదాయకం! నువ్వు సాధించిన విజయాలు చూసి ఓ భార్యగా గర్వపడుతున్నా. అదే సమయంలో టి 20 ఫార్మాట్ నుంచి రిటైర్ అవడం అంతే బాధగా ఉంది. అవ్యూ సో మచ్ డియర్! అంటూ ఎమోషనల్ అయింది రితిక. ప్రపంచకప్ మ్యాచ్ ముగిశాక స్టేడియంలో తన భార్య రితిక, కూతురు సమైరాతో కలిసి సరదాగా గడిపాడు రోహిత్. ఆ ఫొటోలు, వీడియోలు కూడా ఈ జంట అన్యోన్య దాంపత్యానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచాయని చెప్పచ్చు. ◻

# గ్లాసుని మడత పెట్టేద్దాం..



**బయటకు వెళ్లినప్పుడు టీ,** మంచి నీళ్లు తాగడానికి ప్లాస్టిక్ గ్లాసులు వాడుతుంటాం. అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ ప్రమాదం అని తెలిసినా ప్రత్యామ్నాయం లేక వాటిపైనే ఆధారపడుతుంటాం. అయితే ఇక నుంచీ అలా రాజీ పడాల్సిన అవసరం లేదేమో! ఎందుకంటే మార్కెట్లోకి కొత్తగా వచ్చిన 'స్టెయిన్‌లెస్ స్టీల్ ఫోల్డింగ్ కొలాప్సబుల్ కప్పులు' మన అవసరానికి అనుగుణంగా మారుతుంటాయి. చూడ్డానికి చిన్న కాయిన్‌లా జేబులో ఇమిడిపోయే ఈ పరికరాన్ని టీ తాగాలనుకున్నప్పుడు స్టీల్ కప్పులా మార్చుకోవచ్చు. పనైన తర్వాత.. మడతపెట్టి జెబులో ఉంచుకోవచ్చు. వ్యర్థాల సమస్య ఉండదు. ఆరోగ్యానికి మంచిది. ◻

# కురులకు గుడ్డు



**నిగనిగ లాడే నల్లటి వాలు** కురులు అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ఈ రోజుల్లో ఆహారపు అలవాట్లతో పాటు మారుతోన్న జీవనశైలి ప్రభావం కురులపై కూడా పడుతోంది. వీటికి తోడు స్టైలింగ్ కోసం ఉపయోగించే ఉత్పత్తులు కేశాలనునిర్జీవంగా మార్చే స్తున్నాయి. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే సులభంగా చేసుకునే హెయిర్ ప్యాక్‌నుప్రయత్నించి చూడండి.

**కావాల్సినవి :** కోడిగుడ్డ సొన-1, తేనె-ఒక చెంచా, ఆలివ్ ఆయిల్- ఒక చెంచా, ఆముదం నూనె- ఒక చెంచా, ఆర్గన్ ఆయిల్- ఒక చెంచా,

తయారీ : ముందు కోడిగుడ్డు సొన ఒక పాత్రలో వేసుకుని బాగా గిలకరించాలి. తర్వాత తేనె, ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, ఆర్గన్ ఆయిల్ కూడా వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి పట్టించి అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత మంచి షాంపూ, కండిషనర్‌తో జుట్టుని శుభ్రపరుచు కుంటే సరి. నిగనిగలాడే కురులు


# అనాస సొగసులు

అనాసపండు పైన గరగరలాడితేనేం.. లోపలి గుజ్జు అద్భుతం కదూ! ఆ రుచీ పరిమళాల గురించి చెప్పడానికి మాటలు చాలవు. అంత గరుకైన అనాసను ఎంత సొగసుగా చిత్రిక పట్టారో, ఎన్ని చిత్రాలు చేశారో చూడండి!



















## చెలి చిట్కా

- ★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు
- ★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు. ◻

## దైవం



ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్యపోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోసిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదలచాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్టవంతున్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడాయన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులిచ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్న మాట అన్నాడు. ◻

ఆధ్యాత్మికం

# కిచెన్‌లో సహజసిద్ధమైన క్లీనర్లు..


**కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు..ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే?**

ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెడంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించవచ్చుంట ఎన్నారు. ఇంతకీ, ఏంటవి? రండి తెలుసుకుందాం.. కిచెన్ సింక్, ప్లాట్‌పామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని అమ్లగుణాలు సహకరిస్తాయి.

వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపు కోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది. ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయి నప్పుడు. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయోజనం ఉంటుంది. బేకాంగ్ సోడా, నీళ్లు కలిపి పేస్ట్‌లా తయారుచేసు కోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు..దుర్వాసనలూ మాయమవుతాయి. కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంటప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది. అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది. పాత్రలు మాడి పోయినా,. వాటిపై జిడ్డు మరకలైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగేఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి. గాలి తగలడంవల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మార తాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవుతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి. బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన్ క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్..వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు. ◻

# గంటల తరబడి కూర్చోవద్దు..

ఈ రోజుల్లో ఉద్యోగం చేసే మహిళల సంఖ్య ఎక్కువగానే ఉంది. వాళ్లలో చాలామంది క్షణం తీరికలేని పనిలో నిమగ్నమవుతున్నారు. అలా ఆఫీసులో గంటల తరబడి కూర్చోవడం వల్ల ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చేపుతుంది అంటున్నారు నిపుణులు. ఆఫీసుకి వెళ్లిన వెంటనే కూర్చుంటారు. ఆపై పని కారణంగా లేవలేని పరిస్థితి అలా గంటల కొద్దీ కూర్చోవడం వల్ల శరీరంలో కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. మెడ, వెన్నునొప్పి సమస్యలు మొదలవు తాయి. కాబట్టి, ఎంత బిజీగా ఉన్నా, పని మధ్యలో కొంత విరామం తీసుకోవడానికి ప్రయత్నించాలి. పని ముగిసిన తర్వాత కొదిపాటి వ్యాయామం చేస్తూ ఉంటే కండరాలు చురుకుగా పని చేస్తాయి.



నిరంతరం ఒకే చోట కూర్చొని పనిచేయడం వల్ల కెలోరీలు ఖర్చుకావు. దాంతో ఊబకాయం, బరువు పెరగడం జరుగుతుంది. పని మధ్యలో నీళ్లు తాగుతూ, విరామం సమయంలో నడవడం చేస్తుండాలి. ఇల్లు లేదా ఆఫీసులో ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మోకాళ్లు, నడుము నొప్పి వచ్చే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. ◻



## గ్రాండ్‌స్లామ్ టెన్నిస్‌లో యులివ సంచలన విజయం

**ఢిల్లీ:** గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్ మహిళల విభాగంలో అనామిక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లో జరుగుతున్న గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్‌లో మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్ ఇగా స్వియాటెక్‌పై కజకిస్థాన్‌కు చెందిన అనామక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా అనూహ్య విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతోమ్యాచ్‌లన్నీ ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. మహిళల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్‌లో ఫ్రెంచ్ ఛాంపియన్, పోలెండ్‌కు చెందిన స్వియాటెక్ 6-3, 1-6చ 2-6తో కజికిస్థాన్‌కు చెందిన యులివ పుతిన్‌త్సెవా చేతిలో కంగుతింది. మిగిలిన మ్యాచ్‌ల్లో లాత్‌వయాకు చెందిన జెలీనా ఒస్లాపెకో 6-1, 6-3తో అమెరికాకు చెందిన బెర్నార్డ పెరపై సునాయాస విజయం సాధించింది. గత వింబుల్డన్ సెమీఫైనల్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినా 6-1,7-6 (7/4)తో ట్యూనియాకు చెందిన పదో సీడ్ జాబెర్ పై గెలుపొందగా, చెక్ రిపబ్లిక్‌కు చెందని బార్బర క్రెజ్‌సికొవా 6-0, 4-3తో స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజస్ మనెరోపై ఆధిక్యంలో ఉన్న దశలో మనెరో మ్యాచ్ నుండి తప్పుకుంది. మనెరో ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ వొంద్రుసొవాపై సంచలన విజయం సాధించింది. బ్రిటన్‌కు చెందిన ఎమ్మా రాడుకాను 6-2, 6-3తో తొమ్మిదోసీడ్ గ్రీస్‌కుచెందిన మరియా సకారి కంగుతినిపించింది. కాగా జర్మనీ స్టార్ అలెగ్జాండర్‌జ్వెరెవ్ ప్రికార్వర్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్ పోరులో నాలుగో సీడ్ జ్వెరెవ్ 6-4,6-4,7-6 (17/15)తోబ్రిటన్‌కు చెందిన కామెరాన్ నోరీపై గెలుపొందాడు. తొలి 2 సెట్లను అలవోకగానే గెలుచుకున్న జర్మనీ స్టార్‌కు మూడో సెట్లో నోరీ నుండి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. దీంతో సెట్ ఫలితం తేల్చేందుకు టైబ్రేక్ అనివార్యమైంది.

# వచ్చేనెల మహిళల ఆసియా కప్

### 19 నుండి 28 వరకూ మ్యాచ్‌లు

### ఈ టోర్నీలో భారత్‌తోపాటు, మరో 8 జట్లు

### 15 మందితో భారత్ మహిళా టీమ్ రెడీ

### తొలి రోజు పాక్‌తో టీమిండియా హై ఓల్టేజ్ గేమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2024కు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీ జూలై 19వ తేదీ నుండి ప్రారంభమై అదే నెల 28వ తేదీతో ముగియనుంది. ఈ ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. గత సీజన్‌లాగేనే ఈ సారి కూడా టీ 20 ఫార్మాట్‌లోనే టోర్నమెంట్ జరగనుంది. ఇందులో 8 దేశాలకు చెందిన మహిళల జట్లు పాల్గొంటున్నాయి. వీటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ), నేపాల్ తదితర దేశాలు ఉన్నాయి. ఈ జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. గ్రూప్ దశలో మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూలై 26వ తేదీన సెమీ ఫైనల్-1, సెమీ ఫైనల్-2 మ్యాచ్‌లు జరగుతాయి. రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీలక్ష నెగ్గిన జట్లు జూలై 28వ తేదీన జరిగే ఫైనల్స్‌కు దూసుకెళ్తాయి. ఈ టోర్నీ ప్రారంభమైన తొలి రోజునే భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.



ఈ ప్రతిష్టాత్మకమైన మ్యాచ్‌కు శ్రీలంకలోని దంబుల్లా మైదానం వేదిక కానుంది. జూలై 19వ తేదీ రాత్రి 7 గంటల నుండి మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇక గతంలో టీమిండియా 6 సార్లు పాకిస్థాన్‌తో తలపడగా, అన్నింట్లోనూ విజయం సాధించింది. ఓవరల్‌గా భారత్, పాకిస్థాన్ జట్లు 14 టీ 20 మ్యాచ్‌ల్లో పోటీ పడగా, ఇందులో టీమిండియా 11 సార్లు, పాకిస్థాన్ 3 మ్యాచ్‌లో గెలుపొందాయి. కాగా ఈ మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో గ్రూప్ దశలో టీమిండియా మహిళా జట్టు మూడు జట్లతో పోటీ పడనుంది. జూలై 19వ తేదీన పాకిస్థాన్‌తోను, 21వ తేదీన యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్ మహిళా జట్లతోనూ టీమిండియా తలపడనుంది.

**టీమిండియా మహిళా జటు**

మహిళల ఆసియా కప్-2024లో పాల్గొనే దేశాలు తమ తమ జట్లను ఇప్పటికే ప్రకటించాయి. ఈ నేపథ్యంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తాజగా టీమిండియా జట్టులో పాల్గొనే మహిళలను శనివారం రాత్రి ప్రకటించింది. టిమిండియా స్క్వాడ్‌లో 15 మంది ప్లేయర్లను ఎంపిక చేసింది. మరో 4 గురు ఆటగాళ్లను ట్రావెలింగ్ రిజర్వ్‌గా అందుబాటులో ఉంచింది. ఈ మహిళా జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ఈ భారత్ జట్టులో హర్మన్ ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమియా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా ఛెత్రి (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, యాదవ్, శ్రేయంక పాటిల్, సజన సజీవన్‌లను ఎంపిక చేసింది. ఇక ట్రావెలింగ్ రిజర్వ్‌లో శ్వేతా సెహ్రావత్, సైకా ఇషే, తనూజా కన్వర్, మేఘనా సింగ్ ఉన్నారు.



## జింబాబ్వే ఓటమితో భారత్ ఖాతాలో 7 రికార్డులు

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 గెలిచి విశ్వవిజేతగా నిలిచిన తర్వాత జింబాబ్వే పర్యటిస్తోన్న టీమిండియాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని యువ జట్టుకు తొలి మ్యాచ్‌లో ఘోర పరాభవం జరిగింది. ఇదే సమయంలో టీమిండియా ఖాతాలో 7 భారీ రికార్డులు కూడా నమోదయ్యాయి. టీ 20 ప్రపంచ కప్ టైటిల్ గెలిచిన తర్వాత తొలి టీ 20 సిరీస్ మ్యాచ్‌లో ఓడిన రెండో ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది, అంతకు ముందు 2022లో టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను గెలుచుకున్న ఇంగ్లండ్ మార్చి 23లో తొలి మ్యాచ్‌లో బంగాదేశ్‌పై కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక రెండో రికార్డు హరారేలో జరిగిన పురుషుల టీ 20 ఇంటర్నేషనల్ టీమ్ ఇండియా స్వల్ప లక్ష్యాన్ని ఛేదిండంలో విఫలమైంది. మూడో రికార్డు ఈ ఓటమికి ముందు, భారత్ అంతర్జాతీయ మ్యాచ్‌లలో వరుసగా 12 విజయాలను నమోదు చేసింది. నాల్గవ రికార్డు అన్ని ఫార్మాట్లలో కలిపి భారత్ జట్టు సుదీర్ఘ విజయాల పరంపరకు జింబాబ్వే మ్యాచ్‌తో అడ్డుపడింది. ఇంతకు ముందు 2017లో కూడా టీమిండియా ఈ పని చేసింది. చివరిసారిగా హైదాబాద్ టెస్టులో ఇంగ్లండ్‌తో భారత్ ఓటమి చవి చూసింది. ఐదో రికార్డు పురుషుల క్రికెట్‌లో ఛేజింగ్‌లో జింబాబ్వేపై 102 పరుగులు చేయడం టీమిండియా రెండో అత్యల్ప స్కోరు ఇదే. 2016 టీ 20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై 127 పరుగులు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 76 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఆరో రికార్డు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రాజా టీ 20 ఇంటర్నేషనల్‌లో 15 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులతో సూర్యకుమార్ యాదవ్‌తో సమానంగా నిలిచాడు. ఏడో రికార్డు గా తొలి టీ 20లో 7 గురు బ్యాట్సమన్లు జిరోకి అవుటయ్యారు వీరిలో జింబాబ్వేకు చెందిన 4గురు, భారత్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. రెండు జట్ల మధ్య జరిగిన పురుషుల టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇది రెండో అత్యధిక సంఖ్యగా నిలిచింది. అంతకు ముందు 2010లో వెస్టిండీస్, జింబాబ్వే మధ్య పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో 8 మంది బ్యాట్స్‌మెన్లు డకౌట్ అయ్యారు.

## భారత్ రెజ్లర్ పొగాట్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** భారత్ రెజ్లర్ వినేశ్ పోగాట్ పారిస్ ఒలింపిక్స్‌కు ముందు కీలక విజయాన్ని సొంతం చేసుకుంది. మాడ్రిడ్‌లో జరిగిన స్పెయిన్‌గ్రాండ్‌ప్రిలో వినేశ్ స్వర్ణపతకాన్ని గెలుచుకుంది. మహిళల 50కేజీల కేటగిరీ ఫైనల్లో పొగాట్ 10-5 స్కోరుతో మారియా తియుమెరికొవాపై విజయం సాధించింది. రష్యాకు చెందిన మారియా తటస్థ అథ్లెట్‌గా బరిలోకి దిగింది. ఫైనల్‌కుముందు వినేశ్ సంపూర్ణ ఆధిపత్యంతో వరుసగా 3 బౌటలలో గెలుపొందింది. క్యూబాకు చెందిన యుజ్‌నీలిస్ గజ్‌మన్‌పై 12-4తో,ఆ తర్వాత కెనడాకు చెందని మాడిసన్ పార్క్స్‌పై విన్‌బైఫల్‌తో,సెమీఫైనల్లో కెనడాపై కేటీ దచక్‌పై9-4తో పొగాట్ గెలిచింది.



**ఢిల్లీ:** టీ 20 సిరీస్‌లో భాగంగా రెండో రోజు జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం సాధించింది. 100 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో భారత్ జట్టు 1-1తో సిరీస్ సమం చేసింది. భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 234 పరుగుల భారీ స్కోర్ చేయగా, అనంతరం 235 పరుగుల లక్ష్యఛేదనలో జింబాబ్వే 18.4ఓవర్లలో 134పరుగులకే ఆలౌట్ అయింది.

# జింబాబ్వేపై ప్రతీకారం తీర్చుకున్న భారత్

### 100 పరుగుల తేడాతో ఘన విజయం

### భారత్ కుర్రాళ్ల దెబ్బకు విలవిల్లాడిన ఆతిథ్య దేశం

టీ 20సిరీస్‌లో భాగంగా తొలిమ్యాచ్‌లో జింబాబ్వే చేతిలో ఘోర పరాభం ఎదుర్కొన్న టీమిండియా దాని నుండి తేరుకుని రెండో రోజు వీరవిహారం చేసింది. సిరీస్ సమం చేయాలంటే గెలవకతప్పని ఈ మ్యాచ్‌లో భారత్‌కుర్రాళ్ల విరవిహారం దెబ్బకు జింబాబ్వే విలవిల్లాడింది. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఆదివారం టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న శుభ్‌మన్ గిల్ స్వల్ప పరుగులకే ఔటయ్యాడు. శుభ్‌మన్ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగా, ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రం జోరు తగ్గించ లేదు. తొలి మ్యాచ్‌లో సున్నాకే ఔటైన అభిషేక్ ఈ సారి 100 పరుగులతో జింబాబ్వే బౌర్లను ఊచకోత కోశాడు. మెరుపు బ్యాటింగ్‌తో సెంచరీ బాదేసి భారీ స్కోరుకు బాటలు వేశాడు. జింబాబ్వే బౌలర్ మసకజ్జ వేసిన 14వ హ్యాట్రిక్ సిక్సర్లు బాదిన అభిషేక్ టీ 20ల్లో తొలిసెంచరీ సాధించడం విశేషం. కేవలం 47 బంతుల్లో అతడు వంద కొట్టగా ఆ తర్వాత తమ వంతు అన్నట్టు రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్‌లు విధ్వంసం సృష్టించారు. రుతురాజ్ 77 పరుగులతో అర్థ సెంచరీ చేసి నాటౌట్‌గాను, రింకూ 48పరుగులతో నాటౌట్‌తో ఆకాశమే హద్దుగాచెలరేగారు. అభిషేక్ ఔటయ్యాక వీళ్లిద్దరూ బౌండరీల మోతతో విరుచుకుపడి జింబాబ్వే బౌలర్లను హడలెత్తించి జట్టు స్కోర్‌ను 200 దాటించారు. వీళ్ల మ ఊడో వికెట్‌కు 87 పరుగులు జోడించడంతో టీమిండియా స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. ఈ ముగ్గురి వీరబాదుడుతో భారత్ ప్రత్యర్థికి నిర్ణీత ఓవర్లలో 234 పరుగులు చేసింది. తదుపరి 235 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వే జట్టుకు మంచి ఆరంభం దక్కినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇనోసెంట్ కియా 4 పరుగుల స్వల్ప స్కోరుకే వెనుదిరిగా, బెనెట్ 9 బంతుల్లో 26 పరుగులు, ఒక ఫోర్, 3 సిక్స్‌లతో మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. అభిషేక్ శర్మ వేసిన రెండో ఓవర్లో 19 పరుగులు రాబట్టాడు. అయితే బెనెట్ ఔటయ్యాక జింబాబ్వే జట్టు పతనం మొదలైంది. డియోన్ మేయర్స్ ఒక్క పరుగు కూడా చేయకపోగా, క్లైవ్ మదాండే కూడా అదే బాటలో నడిచి అసలు ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. ఇక సికందర్ రాజా 4 పరుగులు, జోనాథన్ కాంప్‌బెల్ 10 పరుగులు, వెల్లింగ్టన్ మసకద్జా 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేవారు. ఈ విధ:గా స్వల్ప స్కోరుకే బ్యాటర్లు చేతులెత్తేయగా, ఓపెనర్ వెస్లె మధెవెరె 43 పరుగులు, లుకె జాంగ్వే 33 పరుగులతో పోరాడినా ఓటమి తప్పించుకోలేకపోయారు. ఆవేశ్ ఖాన్ 3/15, ముఖేష్ కుమార్ 3/37లతో పాటు, రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీసుకుని జింబాబ్వేను మట్టికరిపించారు.

# బడ్జెట్లో బ్యాంకింగ్, బీమా రంగాలు ఆశిస్తున్నవి ఇవే..

**న్యూఢిల్లీ, జులై 7:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తన ఏడో బడ్జెట్‌ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ఈ నెలాఖరులో పార్లమెంట్ వేదికగా ఆమె బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్నారు. కాగా ఈ బడ్జెట్‌పై అన్ని రంగాల్లోనూ ఆసక్తిఉంది. ముఖ్యంగా బ్యాంకింగ్, బీమా సెక్టార్లు తమ సమస్యలపై మంత్రి స్పందిస్తారని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్న నమ్మకంతో ఉన్నారు. బ్యాంకింగ్‌కు సంబంధించి 2021-22 బడ్జెట్లో రూ.1.75 లక్షల కోట్లను సంపాదించాలనే లక్ష్యంతో డిజిన్వెస్ట్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి ఐడిబిఐ బ్యాంకు డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్విటీ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్‌అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సూచించిన 25శాతం పబ్లిక్ సేర్ హోల్డింగ్ నిబంధనలకు అనుగుణంగా ఆమె పిఎస్బీలలో మరింత ఈక్విటీ డైల్యూషన్‌ను ఈ బడ్జెట్లో ప్రకటిస్తారేమో అని ఆర్థిక పరిశీలకులు ఆసక్తిగా ఉన్నారు. 2021-22లో ఐడిబిఐ బ్యాంకుతో పాటు మరో రెండు పిఎస్‌బిలు, ఒక సాధారణ బీమాసంస్థను ప్రభుత్వం ప్రైవేటీకరించనుందని సీతారామన్ చెప్పారు. నిపుణులు ఈ విషయంలో ఎలాంటి తక్షణ ప్రకటనను ఆశించడం లేదు. భారతదేశంలో 12 ప్రభుత్వ-యాజమాన్య బ్యాంకులున్నాయి. ఇవి బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం ఆస్తులలో దాదాపు 60శాతాన్ని సమష్టిగా నిర్వహిస్తాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐదు రోజుల బ్యాంకింగ్ పాలనపై ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేస్తుందని బ్యాంకింగ్ రంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది,. డిపాజిట్లు, గృహ రుణాలపై పన్ను మినహాయింపు, అలాగే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ కంపెనీల కోసం ప్రత్యేక రీఫైనాన్సింగ్ ఎంటిటీని ఏర్పాటు చేయడంతో సహా బడ్జెట్ కోసం బ్యాంకర్లు అనేక ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారు. అలాగే ఖాతాదారుల సంపాదించే వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపును కూడా కొంతమంది నిపుణులు కోరుతున్నారు. వడ్డీ ఆదాయాలపై పన్నుకు సంబంధించి కొంత ఉపశమనం కల్పించగలిగితే, అది డిపాజిటర్లను ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం, బ్యాంకులు తమ అన్ని శాఖలలోని డిపాజిట్ల నుంచి వచ్చే వడ్డీ ఆదాయం సంవత్సరానికి రూ.40వేలు దాటితే దానిపై పన్ను మినహాయించవలసి ఉంటుంది. పొదుపు ఖాతాల కోసం, సంవత్సరానికి రూ.10వేలవరకు వడ్డీ ఆదాయాలుపన్ను నుంచి మినహాయింపు పొందుతాయి. బీమా సెక్టార్‌కు సంబంధించి, బీమా చట్టాన్ని సంస్కరించడానికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనకు ప్రాధాన్యం ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు.





# ఐపిఒకు ఇన్‌మొబి కంపెనీ రెడీ..

**ముంబై, జులై 7:** దశాబ్ద కాలం క్రితం భారతదేశపు మొట్టమొదటి యునికార్న్ స్టార్టప్ కంపెనీ హోదాను పొందిన టెక్ కంపెనీ ఇన్‌మొబి మరోసారి ఐపిఒ కోసం సిద్ధమవుతోంది. 3 సంవత్సరాల విరామం తర్వాత కంపెనీ మళ్లీ ఐపిఒ కార్యకలాపాలు మునుపటి కంటే వేగంగా ఉన్నాయి. ఐమొబి సుమారు మూడు సంవత్సరాల క్రితం అమెరికాన్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమైంది. అందుకోసం అమెరికా స్టాక్ మార్కెట్లో ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ సన్నాహాలు పూర్తి చేసింది. అయితే ఆ తర్వాత ఆ ప్లాన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇన్‌మొబి ఈ సారి భారతీయ మార్కెట్లో జాబితా చేయడానికి సిద్ధమవుతోంది. ఈ కంపెనీకి యునికార్న్ హోదా పొందిన తొలి భారతీయ స్టార్టప్ కంపెనీగా ఇది పేరు పొందింది. ఇన్‌మొబి 2011 సంవత్సరంలోనే ఈ ఘనతను సాధించింది. యునికార్న్‌లు తమ వ్యాపారం వృద్ధి చెందుతున్నప్పుడు ఒక బిలియన్ డాలర్ల విలువను సాధించే కొత్త కంపెనీలు. ప్రస్తుతం భారత దేశంలో డజన్ల కొద్దీ స్టార్టప్ కంపెనీలు యూనికార్న్ హోదాను సాధించాయి. అయితే ఒక దశాబ్దం క్రితం భారతీయ మార్కెట్లో ఇన్‌మొబి మాత్రమే యునికార్న్ స్టార్టప్ కంపెనీ. మొబైల్ యాడ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఈకంపెనీ వ్యాపారం భారతదేశం వెలుపల అనేక దేశాలలో విస్తరించి ఉంది. కంపెనీ యొక్క ప్రధాన మార్కెట్లలో చైనా, అమెరికా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా మొదలైనవి ఉన్నాయి. ఇన్ మొబి ప్రటనలను సృష్టించడం, వెబ్‌సైట్ ట్రాఫిక్‌తో డబ్బు ఆర్జించడం, ప్రకటన ప్రచారాల పనితీరును ట్రాక్ చేయడానికి నిజ సమయ నివేదికలను అందించడం వంటి ప్రకటనదారుల సేవలను అందిస్తుంది. భారత మార్కెట్లో ఇన్ మొబి ప్రతిపాదిత ఐపిఒ గురించి సవివరమైన సమాచారం ముసాయిదా దాఖలు చేసిన తర్వాత వెల్లడవుతుంది.





## వాణిజ్యం

# కస్టమర్లకు ఎల్ఐసి హెచ్చరిక..

**ముంబై, జులై 7:** భారతదేశంలో నమ్మకమైన బీమా సంస్థల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ముందు వరుసలో ఉంటుంది. చాలా యేళ్లుగా ఎల్ఐసి భారతీయుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఎల్ఐసి పాలసీ ఉంటే జీవితానికి ఆర్థిక భద్రత ఉన్నట్లేనని సాధారణ ప్రజలు అనుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఈ నమ్మకాన్ని ఒమ్ముచేసేలా ఇటీవల కొన్నివార్తలు నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. కొన్ని వ్యాపారాలు ఎల్ఐసికి సరెండర్ చేయడానికి బదులుగా ప్రస్తుత ఎల్ఐసి పాలసీదారుల నుంచి పాలసీలను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నాయని వార్తలకు ప్రతిస్పందనగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన వైఖరిని స్పష్టంచేసింది. జీవితబీమా బెహెమోత్ పాలసీదారులందరూ తమకుటుంబ రిస్క్ కవరేజీని, ఆర్థిక స్థిరత్వాన్ని రాజీ పడేటటువంటి వారి పాలసీ గురించి ఏవైనా నిర్ణయాలు తీసుకునే ముందు చాలా జాగ్రత్త వహించాలని కోరింది. ఈ నేపథ్యంలో తాజా హెచ్చరికను ఎక్స్‌లో షేర్‌చేసింది. పాలసీదారులందరి ప్రయోజనాల దృష్ట్యా ఎల్ఐసి ఇటీవల విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఎల్ఐసి ఎలాంటి సంస్థతో లేదా ఆయాసంస్థలు అందించే ఉత్పత్తులు, సేవలతో, ఏవైనా ప్రకటనలతో అనుబంధించలేదని స్పష్టంచేసింది. ముఖ్యంగా ఎల్ఐసి మాజీ ఉద్యోగులు, సిబ్బంది అలాంటి వ్యక్తులకు, సంస్థలకు దూరంగా ఉండాలని కోరింది. ఆయాసంస్థలు తర్వాత ఏవైనా మోసాలు చేసే దానికి ఎల్ఐసి బాధ్యత వహించదని పేర్కొంది. ముఖ్యంగా ఎల్ఐసి పాలసీలకు సంబంధించి విక్రయం, బదిలీ, అసైన్‌మెంట్ బీమాచట్టం, 1938కి అనుగుణంగా దానిలోని సెక్షన్ 38తో సహా చేపట్టాలనే విషయాన్ని పాలసీదారులు గుర్తుంచుకోవాలని కోరింది. ముఖ్యంగా ప్రస్తుతంఉన్న వర్తించే చట్టాల ప్రకారం ఎల్ఐసి ఏదైనా విక్రయం, పాలసీల కేటాయింపు చేస్తుందని మెసేజ్‌లు, మెయిల్స్ వస్తే ఆదా లింక్స్‌ను క్లిక్ చేయవద్దని కోరింది. ముఖ్యంగా పాలసీల విక్రయం, అసైన్‌మెంట్ అనేది విశ్వసనీయమైన ప్లాట్ ఫారమ్ కాదని గుర్తించాలని కోరింది. పాలసీదారునికి సంబంధించిన ప్రయోజనాలను ట్రేడింగ్ కోసం ఎల్ఐసి ఎప్పుడు వాడదని గుర్తించాలని పేర్కొంది. పాలసీదారులు ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దాని అధికారులతో సంప్రదించాలని ఎల్ఐసి తన పాలసీ దారులను కోరింది. పాలసీదారులందరూ తమపాలసీపై వారి ఆర్థిక భద్రత, వారి కుటుంబానికి రిస్క్ కవర్‌కు హానీ కలిగించే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు పూర్తి జాగ్రత్త వహించాలని సూచించింది. ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దయచేసి మా బ్రాంచ్‌లలోని ఎల్ఐసి అధికారులను సంప్రదించాలని కోరింది. ముఖ్యంగా ఎల్ఐసి వెబ్‌సైట్ ప్రకారం మీకు ఎల్ఐసి పాలసీ ఉంటే పాలసీ బాండ్‌ను సురక్షితంగా ఉంచుకోవాలని కోరింది.

# ఆన్‌లైన్ బిజినెస్‌లో గృహిణులు భేష్

**ముంబై, జులై 7:** భారతదేశంలోని గృహిణులుచేతితో తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఆభరణాలు, దుస్తులు, గృహాలంకరణ వంటివస్తువులను ప్రదర్శించేందుకు, విక్రయించేందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు బాగా ఉపయోగపడుతున్నాయి. టార్గెట్ కస్టమర్‌లను రీచ్ అయ్యేందుకు గృహిణులకు సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గాన్ని అందిస్తోంది. పేజీలు లేదా గ్రూపులను సృష్టించడం ద్వారా, వారు ఆన్‌లైన్‌లోనే తమ ఉత్పత్తులను ఉంచుతున్నారు. ఈ విధానం వారు కొనుగోలుదారులతో నేరుగా సంభాషించడానికి, ప్రశ్నలకు సమాధానమివ్వడానికి, అనుకూల ఆర్డర్‌లను తీసుకోవడానికి కూడా దోహదపడుతుంది. చాలా మంది గృహిణులు సోషల్ మీడియాను విరివిగా వినియోగించి సక్సెస్‌ని పొందారు. ప్రయోజనాలు ఉన్నప్పటికీ, సవాళ్లుఉన్నాయి. పోటీ ఎక్కువగా ఉంది. ప్రత్యేకంగా నిలదొక్కుకోవడానికి మార్కెటింగ్, కస్టమర్‌ఎంగేజ్‌మెంట్‌లో స్థిరమైన ప్రయత్నం అవసరం. అదనంగాఆర్డర్లు, డెలివరీలను నిర్వహించడం చాలా సమయం తీసుకుంటుంది. అయినప్పటికీ, చాలా మంది గృహిణులు ఇంటి నుంచి పనిచేసే సౌలభ్యం ఉన్నందున ఈ ఇబ్బందుల ను అధిగమిస్తున్నారు. సోషల్ మీడియాను వ్యాపారం కోసం ఉపయోగించుకునే ధోరణి పెరిగే అవకాశం ఉంది. ఎక్కువమంది గృహిణులు సాంకేతిక పరిజ్ఞానం ఉన్నందున, ఆన్‌లైన్ వ్యాపారాల సంఖ్యపెరుగుతుందని భావిస్తున్నారు. ఈ మార్పు ఆర్థిక సాతంత్ర్యం అందించడమే కాకుండా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.



# గూగుల్ మ్యాప్స్ నుంచి ఓలా నిష్క్రమణ

**న్యూఢిల్లీ, జులై 7:** ప్రముఖ ఆన్‌లైన్ క్యాబ్ సర్వీస్ సంస్థ ఓలా గూగుల్ మ్యాప్స్ నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ఓలా క్యాబ్స్ ఫ్లాట్‌పామ్‌లో గూగుల్ మ్యాప్స్‌ను వినియోగించబోమని తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలేను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పింది. గూగుల్ మ్యాప్స్‌తో ఒప్పందం రద్దుచేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతాయని సంస్థ సహ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఓలా క్యాబ్ సర్వీస్‌ల్లో గూగుల్ మ్యాప్స్‌ను రద్దు చేస్తున్నాం. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలు అందుబాటులోకి తీసు కొచ్చాం. గూగుల్‌తో ఒప్పందం రద్దు చేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది. కొత్త సర్వీసులు అందుబాటులోకి రావా లంటే వినియోగదారులు తమ ఓలా యాప్‌ను అప్‌డేట్ చేసుకోవాలి. ఓలా లొకేషన్ ఇంటెలిజెన్స్‌లో స్ట్రీట్ వ్యూ, ఇండోర్ చిత్రాలు, డ్రోన్ మ్యాప్‌లు, 3డి మ్యాప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి' అని చెప్పారు. ఓలా క్లౌడ్ సర్వీస్‌ల ను గతంలో మైక్రోసాఫ్ట్ అజూర్ నిర్వహించేంది. కానీ ఇటీవల ఆ సంస్థతో కార్యకలాపాలు నిలిపేస్తున్నట్లు ఓలా ప్రకటించింది. అజూర్ స్థానంలో 'క్రుత్రిమ్ ఏఐ క్లౌడ్' సేవలు వినియోగించుకుంటున్నామని కంపెనీ తెలిపింది. ఈ క్రుత్రిమ్ ఏఐ మ్యాపింగ్ సొల్యూషన్స్‌ను కూడా అందిస్తుందని పేర్కొంది. త్వరలో ఈ క్లౌడ్‌లో మరిన్ని ప్రొడక్ట్ అప్‌డేట్‌లు వస్తాయని చెప్పింది. అక్టోబర్ 2021లో ఓలా పుణెకు చెందిన జియోసాక్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ 'జియోస్పేషియల్' సేవలను అందిస్తోంది. గూగుల్ మ్యాప్స్ స్థానంలో ఓలా క్యాబ్స్ జియోసాక్ సేవలు వినియోగించుకుంటుంది. దాంతో కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.